
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

3-3-78
75 పైసలు





తప్పక చూడండి!
ఎ. లక్ష్మీకుమార్ సమర్పించు
మారుతీ కంబైన్స్
అల్లరి బుల్లోడు
కలర్
నిర్మాత:
ఎ.గోపాలకృష్ణ B.A.,
దర్శకత్వం: జి.సి.శేఖర్
శ్రీ సత్యా ఫిలింస్ రిలీజ్
soujanya
Bharani

శ్రీ సారథీ స్టూడియోస్
వారి

అన్నదమ్ముల సవాల్

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాతలు
జి.డి.ప్రసాదరావు
పి.శశిభూషణ్

దర్శకత్వం
కె.యస్.ఆర్.దాస్

మాటలు: మహారథి



నవయుగ

VEEKAY

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]
శుక్రవారం : 3-3-'78
పింగళనామ సం. మాఘ బ. నవమి
సంపుటము 71 : సంచిక 24
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41–60
ఆరు మాసాల చందా రు. 20-80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
హిందీనటి కామిల్లావిర్క్
(ఫొటో : కాంతీలాల్ ఖత్రీ)

కథలు : సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

మా అభిమాన నటి వాణిశ్రీ ముఖచిత్రం 17.2.78న వెలువడిన మా పత్రిక మమ్మెంతో ఆకర్షించినది. మా అభిమాననటిని ముఖచిత్రంగా వేసినందుకు కృతజ్ఞతలు.

వి. శారద, కె. బాలత్రిపురసుందరి, టి. హెచ్. పుష్పవతి. (మద్రాసు)

కార్టూన్లు

నూతననటి తాళ్ళూరి రామేశ్వరి, చంద్రమోహన్ ముఖచిత్రంగా వెలువడిన శుక్రవారం (10.2.78) ఆంధ్రసచిత్రవారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. కడుపుబ్బ నవ్వించే కార్టూన్లు ప్రచురించినందులకు మీకు మా కృతజ్ఞతలు. బాపూగారి కార్టూన్లు కేక్సులా నవ్వులనివ్వంతేలా, పత్రికకే హైలైట్‌గా ఉన్నాయి.

— కె. వి. హేమంత, (ఖమ్మం)

* * *

తాళ్ళూరి రామేశ్వరి, చంద్రమోహన్‌ల ముఖచిత్రంతో (10.2.78) వెలువడిన పత్రిక మమ్మల్ని ఎంత ఉత్సాహపరచింది. బాపూగారి కార్టూన్లు చాల బాగున్నాయి. ప్రతివారం సినిమా విశేషాలు ఎప్పుడు ఒకేసారిగానే ఉంటున్నాయి. కార్టూన్లు ఇంకా ఎక్కువ ప్రచురించవలెనని కోరుకుంటున్నాను.

—కె. యస్. కాశ్యప్, (విశాఖపట్నం)

* * *

17.2.78వ తేది ఆంధ్రపత్రికలో లోకం పోకడ కార్టూన్స్ కడుపుబ్బ నవ్వించాయి. డా॥ బి. రమణయ్య గారి ధర్మసంధంలోని అప్పుడైనా ఎదిరమే లేనిది

అక్షరాలా రూపాయికి పదహారణాల సత్యం. హైదరాబాద్ నోట్‌బుక్‌లోని విశేషాలు గమనార్హం. ఇకపోతే రాగమాలిక సీరియల్ గురించి వేరే చెప్పనవసరం లేదు

నందిగామ మణిమోహన్‌కృష్ణ (హైదరాబాద్)

కథలు

27—1—78 నా అభిమాన శ్రీ మురళీ మోహన్, జయసుధల ముఖ చిత్రంతో వెలువడిన పత్రిక చాల బాగుంది. రాగమాలిక సీరియల్ నన్ను ఎంతో ఆకట్టుకుంది. ఈ వారం కథల్లో కాలానికి దూరంగా ఇదేమి లోకం చాల బాగున్నాయి. బి. ఎ. రమణగార్కి, శ్రీ మల్లాది వెంకట కృష్ణమూర్తిగార్కి నా ధన్యవాదాలు జి. వి. జి. గారి సినిమా న్యూస్ బాగుంది.

పందరవు చిన్నారావ్ (కాకినాడ.)

* * *

వాణిశ్రీ ముఖచిత్రంతో వెలువడిన 17.2.78 ఆంధ్రపత్రిక చూడ ముచ్చటగా వున్నది రాగమాలిక సీరియల్ చాలా బాగున్నది పూర్తికాని డైరీ రషీదాబేగంగారి కథ చదువుతున్నంత సేపు ఏమవుతుందో అన్న కుతూహలంను కలుగజేసింది

శ్రీమతి కోట నాగరాజకుమారి, సీతారామయ్య, (బేస్తవారపేట)

* * *

10 2.78, 17 2.78 పత్రికలోని రషీదాబేగంగారు రచించిన సీరియల్ కథ పూర్తికాని డైరీ చాల బాగుంది. 10.2.78 పత్రిక చదివి మిగిలిన సీరియల్ చదువుటకు ఎదురుచూడవలసి వచ్చింది. ఎన్నికల కార్టూన్లు ఎక్కువ, కనుపించుటము లేదు.

సర్దార్ మహమ్మద్ ఖిన్ (కర్నూలు)

సీరియల్


మీరు ఈవారం అందించిన రాగమాలిక కోసం ఎలా ఎదురు చూసానంటే పత్రిక ఇంటికి రాగానే పాట్యపుస్తకాలను సహితం దూరంచేశాను. ఈ కథను అందిస్తున్న మీకు రచయిత్రి శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్ గారికి మా కుటుంబం తరపున ధ్యాంక్స్ చెప్పుకుంటున్నాము. ఇదే సీరియల్ కొసం మారోవారం ఎదురు చూసే....

ఉమ, వై. సురేష్‌కుమార్ (మజూర్‌నగర్).

* * *

వాణిశ్రీ ముఖచిత్రంతో వెలువడిన 7.2.78వ తేదీ పత్రికలో డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ రచించిన అడవి—సముద్రం కథ నన్నెంత ఆకర్షించింది. చెట్టున పూచిన అందమైన పువ్వును తుంపి ఆనందించడం మనుష్యుల సహజ గుణం. కాని చెట్టున వుంచితేనే దాని అందం ఇనుమడిస్తుందన్న చంద్రశేఖర్ కథాహృదయాన్ని అంత చక్కగా చిత్రీకరించిన శివప్రసాద్‌గారు అభినందనీయులు.

షీలా (కాకినాడ)



వారఫలం

—మహేష్

**3-3-1978 శుక్రవారం మొదలు
9-3-1978 గురువారం వరకు**

మేషం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

వృషభం: — మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

మిధునం:— రావలసిన డబ్బు అందుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

కర్కాటకం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి

సింహం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కన్య:— మీ కార్యక్రమాలు హడావుడిగా వుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు— దైవ కార్యాలు నెరవేరతాయి. అలంకార వస్తువులు కొంటారు.

తుల:— వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. మీ మంచి తనమే మీకు యిబ్బంది కలిగించగలదు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో పోటీ వారి పోటీ తగ్గుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి పోటీ వారిలో గౌరవం లభించగలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కుంభం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారం మధ్యలో ఫలితం లేని శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం:— అన్ని వ్యవహారాల్లో గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారములో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

కొత్త జీవితం

వేదగిరి రాంబాబు * మైనంపాటి భాస్కర్



ఎంతోమంది, బంధువుల, స్నేహితుల సమక్షంలో బ్రహ్మాండంగా జరిగి పోయింది ముహూర్తం. ఇంక వేడుకలు మొదలయ్యాయి.

పానకపుబిందెలో ఒక బంగారపు ఉంగరము, వెండిమట్టెవేసి మమ్మల్ని తీయమన్నారు.

ఎదురెదురుగా కూర్చున్నాం నేను మృణాళిని.

రెండురోజుల పెళ్ళితంతులో డస్సిపోయి, నిద్రలేమికి కళ్ళు ఎఱ్ఱబడి అదో విధమైన అందంతో వుంది మృణాళిని. తలంటు పోసుకొని మూనెరాయని జుట్టు వదులొదులుగా మొహమ్మీద పడుతోంది తలమీద అక్కడక్కడా తలంబ్రాలు, అక్షింతలు ఇంకా

(గత సంచిక తరువాయి)

కొద్దిగా మిగిలేవున్నాయ్. కట్టుకున్న మధుపర్కాలమీద పసుపు, కుంకుమ తేలిగ్గా అతుక్కొనున్నాయ్.

'ఇప్పుడీమె వాసొత్తు!' అలా తృప్తిగా ఆమెను చూస్తూ అనుకోవడం అదెన్నోసారో!

మా చుట్టూ బోలెడు మంది చేరి తమాషా చూస్తున్నారు.

"అమ్మాయ్! నీ గోళ్ళు పొడుగ్గా వున్నాయ్. బిందెలో చెయ్యి పెట్టగానే అబ్బాయిని గిల్లకూడదు" నవ్వుతూ అందొక పెద్ద ముత్తైదు.

మృణాళిని సిగ్గుపడిపోయింది.

"బావగారూ! మా అక్క చేతులు బాగా సున్నితంగా వుంటాయి జాగ్రత్త. మీ బలమంతా ఆ చేతులమీదుపయోగిస్తే అవి కందిపోతాయ్" చిరునవ్వుతో అంది మృణాళిని చెల్లెలు మయూరి — వెంటనే వాళ్ళక్క తరఫున వకాల్తా పుచ్చుకుని

ఇంతలో "కాస్త జరగండి ··· కాస్త జరగండి"... అంటూ అందర్నీ తోసుకుంటూ ముందుకొచ్చారు సూర్యనారాయణ గారు. ఆయన మృణాళిని పినతండ్రి. ఆయన చేతిలో కెమేరా, ఫ్లాష్ వున్నాయ్. పెళ్ళిలో మిగతా పెత్తనం మాటటుంచి, తనదగ్గర కెమేరా వుండటంతో ఫొటోలు తీసే హడావిడంతా ఆయన తీసుకున్నారు. పెళ్ళితంతు మొదలైనప్పట్నించీ ఛడామడా నిముషానికొక స్నాప్ చొప్పున లాగేస్తున్నారు!

"మీ రిద్దరూ నేను రెడీ అనే దాకా బిందెలో చేతులు పెట్టకండి" వార్నింగిచ్చి పట్టుగా అన్నారాయన.

ఇంతలో "నువ్వు పక్కకి తప్పుకో...'! తోసుకుంటూ వచ్చారు సుందరరామయ్య గారు. ఈయనా మృణాళినికేదో దగ్గర బంధువేనట. ఈయన ఫొటోలు తీసే డ్యూటీ మీదే వున్నాడు! అయితే ఒకటే తేడా! సూర్యనారాయణగారు బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు తీస్తే, ఈయన కలర్ ఫొటోలు తీస్తున్నాడు— ముఖ్యమైన ఘట్టాల్లో మాత్రమే! అందుకని ఈయన విలువ మరీ ఎక్కువ. పైగా టీచరు. అందుకని కోప్పడి మరీ ఫొటోలు తీయ సాగాడు.

"ఇంత రసవత్తర ఘట్టంలో సాదా ఫొటో ఏంటండీ? కలర్ ఫొటో తీద్దాం. మీరు జరగండటు..." అంటూ సూర్యనారాయణగార్ని పక్కకి తోసి తను సర్దుకున్నారా స్థలంలో సుందరరామయ్యగారు.

సూర్యనారాయణగారు బిక్కమొహంవేసి "బ్రహ్మాండమైన యాంగిల్సన్నీ మీరే తీసేస్తున్నారు. మరి నేనేమైపోవాలి? మనిద్దరికీ పోటీవద్దు. మీరూ తీయండి, నేనూ తీస్తాను" అన్నారు నలుపు తెలుపులో అయితేనేమి ఫొటోలు తీయడంలో నా సమర్థత నిరుపించు కుంటానన్న ధోరణిలో.

"ఎందుకండీ ఫిలుం దండుగ... పోనీ ఒకపని చెయ్యండి బంగారపుటుంగరం తీసి గెల్చినవాళ్ల మొహం రంగుల్లో నేను తీస్తాను వెండి మట్టె తీసి వోడినవాళ్ల మొహం నలుపు తెలుపులో మీరు తీయండి" అన్నారు సుందరరామయ్యగారు వెటకారంగా. తెల్లటి సూర్యనారాయణగారి మొహం నల్లగా మాడి పోయింది.

అందరూ గొల్లున నవ్వారు.

"వాళ్లిద్దరి పోట్లాట తెగదరా! మీ రిద్దరూ కానివ్వండి, బంగారపుటుంగరం తీసినవాళ్లు గెల్చినట్లు రెడీ...వన్... టు...త్రీ..." అన్నారెవరో.

చటుక్కున ఇద్దరం ఒకేసారి బిందెలో చెయ్యి పెట్టాలని చూశాం. ఆ విసురులో మృణాళిని చేతికున్న బంగారు గాజులు నా చేతికి ఒరుసుకున్నాయ్.

'సారీ!' అన్నట్టు చూసిందామె నావంక బాధగా.

ఉజ్బెక్ భాషలో "భారతీయ కథా సంకలనం"

"భారతీయ కథా సంకలనం" ఉజ్బెక్ భాషలో 60 వేల ప్రతులలో సచిత్రంగా ప్రచురించబడింది.

వివిధ భారతీయ భాషలకు చెందిన 30 మందికి పైగా రచయితలు రాసిన కథానికలు యీ సంకలనంలో వున్నాయి. దీనిలో ఉజ్బెకిస్తాన్‌కు తమ రచనల ద్వారా చిరపరిచితులయిన ప్రేమ్‌చంద్, యశపాల్, కె. వి. అబ్బాస్, అమృతప్రీత్ కథలు కూడా వున్నాయి. ఎక్కువభాగం కథలు అంతకు ముందు ఉజ్బెక్ భాషలో అనువదించబడని రచయితలు రాసినవి.

తాష్కెంట్ విశ్వవిద్యాలయం ప్రాచ్యభాషా విభాగంలో పట్టభద్రుడు అయిన అమీర్ ఫెయిజుల్లాయేవ్, అన్సారుద్దీన్ ఇబ్రగిమోవ్ యీ కథా సంకలనాన్ని కూర్చారు. భారతీయ జీవితం గురించీ, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల గురించి పాఠకునికి సమగ్రమైన చిత్రాన్ని అందించే కథలను వారు యేర్చి కూర్చారు.

ఈ కథలన్నీ ఉజ్బెక్ భాషలోకి అనువదించడం యిదే తొలి పర్యాయం.

కొత్త జీవితం

చెయ్యి బిందెలో పెట్టీ పెట్టగానే ఉంగరం దొరికింది నాకు. మృణాళిని ఇంకా తడుముతూనే వుంది.

'పాపం!' జాలేసింది.

'ఆడపిల్ల చిన్నబుచ్చు కుంటుందేమో!' సానుభూతి కల్గింది.

'తన చేతికే అందించేద్దాం పోనీ! అనే ఔదార్యం కూడా కల్గింది.

కానీ ఆఅమ్మాయి నాలా ఇంత పరోపకార బుద్ధితో ఆలోచిస్తున్నట్లు లేదు. తన పొడుగాటివేళ్ళతో చటుక్కున తేలుపిల్లలా గిల్లింది.

'అమ్మో!' అనబోయి ఆపుకున్నాను.

మృణాళిని మొహంలోకి చూశాను.

ఏమీ ఎరగనట్లు తలవంచుకు నే కూర్చుంది. తనచెయ్యిమాత్రం నా గుప్పెడు సడలించాలని ప్రయత్నిస్తోంది.

'వోహో... అదా! ఉంగరం, ఇచ్చేయమంటావా! నువ్వడక్కపోయినా నేనే ఇచ్చేవాడ్ని డియర్...' అనుకుంటూ నా చేతిలో వున్న ఉంగరం ఆమెకిచ్చాను.

ఆమె దాన్నందుకొని తన చేతిలోవున్న మట్టె నాచేతిలోపెట్టి గుప్పెడు మూసింది.

చేతులు బయటికి తీశాం.

కెమేరాలు క్లిక్‌మన్నాయ్. ఫ్లాష్‌లుజిగేలుమన్నాయ్ అందరూ ఆత్రంగా చూడసాగారు!

నాచేతిలో బంగారపుటుంగరం, ఆమె చేతిలో వెండిమట్టె! మెట్టె కొద్దిగా నగిషీ పని చేయబడి ఉంగరం ఆకారంతో వుండటంతో పొరబడ్డాను. నేను మొదట తీసుకున్నది మెట్టె అన్నమాట! ఉంగరమనుకున్నాను మూర్ఖుణ్ణి ...

అంటే—తనకుంగరం దొరికినా నాకిచ్చేసిందన్నమాట! అప్పుడే నేనంటే ఎంతభిమానం!

ఆ తర్వాత బూజంబంతి.

అందరిసమక్షంలో, ఆడబడుచులాంటిలు పట్టిస్తుంటే మొదటిసారిగా ఒకళ్ళఎంగిలి మరొకళ్ళం తిన్నాం. అదోచక్కటి అనుభూతి!

ఇలా ఎన్నో చక్కటి అనుభూతులమధ్య ఎటువంటి గొడవలూలేకుండా ఎంతో ముచ్చటగా జరిగిపోయింది పెళ్ళి. పెళ్ళికొచ్చిన వాళ్ళలో అధికభాగం క్రిఅకారు కావడం వల్లే అంత చక్కగా జరిగింది.

అప్పగింతలు ప్రారంభమయ్యాయి.

అంతవరకూ ఎంతో సర్దాగా గడిచిపోతుంది పెళ్ళి. అక్కడికొచ్చేసరికి అందరి మనసులూ బరువెక్కిపోతాయ్!

నిజమెమరి! అంతవరకూ ఎన్నో కష్టాలకోర్చి పెంచి పెద్దచేసిన పిల్ల పరులసొత్తైపోతోంది. వాళ్ళతో నే వెళ్ళిపోతుంది ...

— ఈ ఆలోచన్లు ఏ కన్నతల్లిదండ్రుల్నైతోబుట్టువుల్ని కదిలించదు? గమ్మత్తేమిటంటే అప్పగింతలుజరిగేటప్పుడుమేళగాళ్ళు పాట వాయిస్తుంటే ఆడపిల్ల తరపువాళ్ళకేకాకుండా అక్కడున్న వాళ్ళందరికూడా ఎంతో బాధేస్తుంది! కళ్ళవెంట నీళ్ళొస్తాయి!

"బాబూ! ఇవేళ్టినించీ మా మృణాళిని

బాగోగులు నువ్వే చూసుకోవాలి ...జాగ్రత్త బాబూ ...'' అలా అంటుంటె నిరంజనం గారి కళ్ళు చెమ్మగిల్లాయి.

"భలేవారండి! ఇంతకు ముందామె మీ కుమార్తె మాత్రమే ఇప్పుడు నా భార్య కూడా! ఆమె బాగోగులు చూట్టం నావిది'' అన్నా నెమ్మదిగా.

తృప్తిగా కళ్ళు తుడుచుకున్నారాయన.

టాక్సీలో అక్కడ్నించీ మా ఇంటి కొచ్చాం.

దిగంగానే మళ్ళీ హడావిడి —

ఒకళ్ళపేరు మరొకళ్ళు చెప్పాలన్నారు.

"నేను. మృణాళిని వచ్చాం'' అన్నాను వెంటనే తడుముకోకుండా.

మృణాళిని మాత్రం సిగ్గుపడిపోయింది.

నాపేరామె చెప్పి తీరాల్సిందేనని పట్టు బట్టారంతా!

చివరికి తప్పించుకోలేక పక్కనున్న నాక్కూడా వినీ వినబడనంత నెమ్మదిగా చెప్పి తప్పించుకొంది!

— ఇలాంటి ఎన్నో మధురస్మృతుల్ని మనసులో ముద్రించి పెళ్ళింతో చక్కగా జరిగిపోయింది. సత్యనారాయణ వ్రతంకూడా అయిపోయింది. మా ఇంట్లో మూడు నిద్రలూ ఇట్టే గడిచిపోయాయ్.

ఆ మూడు రోజులూ పగలల్లా సర్దాగా కబుర్లు చెప్పుకోవడం — సాయంత్రమయ్యే సరికి ఏ సినిమాకో, షికారుకో చెక్కేయడం! మూడురోజులూ గడిచేసరికి మా ఇద్దరి మధ్య బెరుకు పూర్తిగా పోయింది. ఆమెకి మాఇల్లు మనుషులుకూడా కొద్దిగా అలవాటుబడ్డారు.

మృణాళినీ వాళ్ళింట్లో మూడు నిద్రలకీ బయల్దేరాం.

మేము వెళ్ళేసరికీ బాగా దగ్గరచుట్టాలు అయిదారుగురు తప్ప అంతా వెళ్ళిపోయారు. ఇంట్లో ఇంకా పెళ్ళి హడావిడి పూర్తిగా తగ్గలేదు. పగటి పూట మృణాళిని కనబడటమే గగనమైపోయింది.

సాయంత్రం అయిదయుంటుంది. నిద్ర లేచినా బద్ధకమింకా పూర్తిగా పోలేదు. మంచమ్మీద కూర్చున్నాను. సిగరెట్టు తాగాలనిపిస్తోంది. కానీ అక్కడ తాగితె బాగుండదేమో? అలా బయటికెళ్తే బాగుంటుందనుకుంటున్నాను.

ఇంతలో కాఫీ తీసుకుని గదిలోకొచ్చింది మృణాళిని

చేయిక్కున్న చెయ్యి పట్టుకుని పక్కన కూర్చోబెట్టుకున్నాను.

"ఎవరైనా చూస్తే బావుండదు'' సిగ్గుపడిపోయింది.

''చూడకపోతే బావుంటుంది. అంతేగా?... సరే! తలుపులు దగ్గరికి వేసివస్తాను.

''ఆపనిమాత్రం చెయ్యకండి — మీరు కూర్చున్నంతసేపు మీ కెదురుగానే కూర్చుంటాను''

''అలారావాలి దారికి. ఊరికేకూర్చుంటే కుదర్దు మేడమ్ కబుర్లు చెప్పాలి. మమ్మల్నానందింపజేయాలి. బోరుకొట్టి చచ్చిపోతున్నాం''

''అంతగా బోర్‌కొడ్తే ఏదైనా సినిమాకెళ్తే పోలా?''

''అవును పోలా ... మరి నువ్వుకూడా రావాలి''

''రావాలేంటి వచ్చి తీరతాను. ఇప్పుడు మీరొక్కళ్ళే ఎక్కడికీ వెళ్ళడానిక్కుదర్దు మాష్టారూ! ఇక మీరెక్కడికివెళ్ళినా పక్కన నేనుండి తీరాల్సిందే!''

''నో...నేనొక్కడ్నే వెళ్తాను. ఆరోజు అర్జంటుగా కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలంటే రాలేదుగా నువ్వు'

''అవి పాతరోజులు సార్! రోజులు మారాయ్ నేనిప్పుడూ మీ అర్ధభాగాన్ని. అప్పుడు నేను మీతో ఎక్కడికైనా వస్తే తప్పు, ఇప్పుడు రాకుంటే తప్పు.'' చిన్నగా నవ్వింది.

మృణాళిని నవ్వితే మరింత అందంగా వుంటుంది. అంతఅందం అందుబాటులో ఎదురుగా వుంటే నిగ్రహించుకోవడం కష్టంగా వుంది. దగ్గరకు లాక్కున్నాను.

"ష్ ... లేటైపోయింది సినిమాకి. తొందరగా మొహం కడుక్కొని, చీరమార్చుకొనివస్తాను'' సున్నితంగా చేతుల్లోంచి తప్పించుకొని లోపలికి పారిపోయింది.

పదినిముషాల్లో అప్సరలా తయారై తిరిగి రూమ్‌లోకి అడుగుపెట్టింది.

"మాష్టారూ! టైమెంతైందో తెల్సా? ముందు త్వరగా మొహం కడుక్కురండి'' కొంటెగా నవ్వింది.

"నిన్నలాగ్గే చూస్తూ కూర్చోవాలనిపిస్తోంది ...''

"తర్వాత తీరిగ్గా చూస్తూ కూర్చుందురుగాని! ముందు మనం సినిమాచూడాలి. లేవండి'' చేతులు పుచ్చుకుని లాగింది.

లేచి ఆమెవెనకే నడిచాను — మరో పది నిముషాల్లో బయటికిబయల్దేరింది.

బయటికి రాగానే సిగిరెట్టు వెల్గించి, తృప్తిగా ఒకదమ్ములాగాను. మనసు ప్రశాంతంగావుంది పెద్ద రిలీఫ్!

''ఏమండీ! మీకు సిగిరెట్లు బాగా అలవాటా?'' అదోవిధంగా మొహంపెట్టి అంది మృణాళిని.

''అలవాటేననుకో...ఏం అలాఅడిగావ్!''

''నాకీ వాసన పడదు...''

''సారీ మృణా!'' చేతిలోని సిగిరెట్టుని విసిరేశాను వెంటనే ఆమె మొహం తళుక్కున మెరవడం గమనించాను. ఆమెనలా చూస్తుంటే నాకు తృప్తిగా అన్పించింది.



భారత్ - ఆస్ట్రేలియా టెస్ట్ సీరీస్

భారత ఆస్ట్రేలియాలమధ్య 1977-78 సీరీస్‌లో జరిగిన ఐదు టెస్టు పోటీలలో మన క్రికెట్ క్రీడాకారులు చేసిన పరుగులు, తీసుకున్న వికెట్ల వివరాలు యిలా వున్నాయి:

ఐదు టెస్టులలోను ఆడినవారు :

జి.ఆర్.విశ్వనాథ్ 473 పరుగులు చేశారు [ఎక్కువస్కోరు 89]; గవాస్కర్ 450 [మూడు సెంచరీలతోసహా ఎక్కువస్కోరు 127]; మొహిందర్ అమర్‌నాథ్ 445 (100), 228పరుగులు యిచ్చి 7వికెట్లు తీసుకున్నారు; వెంగ్ సర్కార్ 320(78); కిర్మాణి 305(55); బిషన్‌సింగ్‌బేడీ68 (26 నాట్‌అవుట్), 730 పరుగులుయిచ్చి 31 వికెట్లు తీసుకున్నారు; చంద్రశేఖర్ 4 (2), 704 పరుగులు యిచ్చి 28 వికెట్లు తీసుకున్నారు.

నాలుగు టెస్టులలో ఆడినవారు :

చేతన్ చౌహాన్ 229(88); ప్రసన్న 92 (25నాట్‌అవుట్) 279 పరుగులుయిచ్చి 6వికెట్లు తీసుకున్నారు.

మూడు టెస్టులలో ఆడినవారు :

అశోక్‌మంకడ్ 119(44); ఘావ్రీ 102 (64), 281 పరుగులుయిచ్చి 11వికెట్లు తీసుకున్నారు.

రెండు టెస్టులలో ఆడినవారు :

మదన్‌లాల్ 52 (43), 197 పరుగులు యిచ్చి 9 వికెట్లు తీసుకున్నారు; పటేల్ 46 (27).

ఒక టెస్టులో ఆడినవారు

వెంకటరాఘవన్ 51(37),141పరుగులు యిచ్చి 2 వికెట్లు తీసుకున్నారు; గైక్వాడ్ 39 (27).

సేకరణ : జి గోపాల్ ప్రసాద్.

నడుస్తూనే నాకు దగ్గరగా వచ్చింది. నేను, నాపక్కనే వన్ను దాదాపు తాకుతున్నట్లుగా మృణాళిని–నడుస్తున్నాం.

ఛటుక్కున వాళ్ళిద్దరూ 'గుర్తుకొచ్చారు.

"మృణా ! నీకో విషయం చెప్పనా?" అన్నాను.

ఏంటన్నట్లు నా వంక జూసింది.

"హైదాబాదులో మనింటిదగ్గర వో జంటున్నారు. వాళ్ళిద్దరూ ఉద్యోగం చేస్తున్నారు. ఉదయం నే నాఫీసు కెళ్ళేప్పుడు సాయంత్రం వచ్చేప్పుడు కన్పిస్తూంటారు. ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ— ఒకళ్ళకోనం మరొకళ్లం పుట్టామన్నట్లు వింతో అన్యోన్యంగా వుంటారు వాళ్ళు..."

"రోజూ వాళ్ల అన్యోన్యతని గమనించడమేనా మీ పని..." నవ్వింది.

"వాళ్ళనలా చూస్తుంటే ఎంత ముచ్చటేస్తుందని ! కావాలనే ప్రతిరోజూ వాళ్ళు బయల్దేరే సమయంలోనే నేనూ బయల్దేరుతూంటాను. వాళ్ల వెనకే బస్టాండ్ చేరుకుంటాను. వాళ్లని చూసినప్పుడల్లా ఏమనిపించేదో తెల్సా ?"

"ఏమనిపించేది ?"

"అటువంటి భార్యని పొందిన అతనెంత అదృష్టవంతుడో కదా అన్పించేది. నేను కూడా పెళ్ళనేది చేసుకుంటే ఆ విధంగా కల్సిపోయే పిల్లనే చేసుకోవాలను కుంటూ వుండేవాడ్ని..."

"మరిప్పుడేమనుకుంటున్నారు ?"

"నా కలలన్నీ నిజమయ్యాయని వింతో ఆనందంగా వుంది. మనిద్దరం ఇలా సర్దాగా

కొత్త జీవితం

బయల్దేరేసరికి వాళ్లిద్దరూ గుర్తుకొచ్చారు. అన్నట్టు ఏ సినిమాకెళ్దాం ?"

"మీ ఇష్టం"

"కాదు నీ ఇష్టం"

"ఏ పిన్మా బావుంటుందో మీరే చెప్పండి,"

"సరే 'అమరదీపం' కెళ్దాం. రిక్షా మాట్లాడనా?"

"వద్దండీ ! ఇలాగే కబుర్లు చెప్పకుంటూ నడిచి వెళ్దాం."

"ఇలా మనం వెళ్తే ఇంటర్వెల్ టైమ్‌కి హాలుని జేరుకుంటాం. రిక్షాలో ముందు హాల్‌కి జేరుకుని, తర్వాత హాల్లో తీరిగ్గా మాట్లాడుకుందాం... ఒకే..."

"మీ ఇష్టం"

"ప్రతిదానికీ మీ ఇష్టం... మీ ఇష్టం అంటావ్. అసలు నీ కిష్టమనేదేమైనా వుందా ?"

"ఎందుకులేదూ ? మీ కిష్టమైన ప్రతిదీ నా కిష్టమే !"

మేం హాలుకి చేరుకునేసరికి సినిమా ఇంకా మొదలుపెట్టలేదు. ఇందాక సిగిరెట్టు సరిగ్గా తాగకపోవడంతో మనసు పీకుతోంది. మృణాళిన్ని లోపల కూర్చోబెట్టి ఇప్పుడే వస్తానని బయటికొచ్చాను.

సిగిరెట్టు కాల్చి, నీళ్లు పుక్కిలించి వుమ్మేసి, వక్కపొడి నములుతూ తిరిగి హాల్లోకి అడుగు పెట్టాను.

సరిగ్గా నేను లోపలికి రాగానే న్యూస్‌రీల్ ప్రారంభమైంది.

"ఎక్కడి కెళ్ళారు ?" అడిగింది మృణాళిని.

"ఇక్కడికే...వక్కకి..."నసిగాను.

మాట్లాడగానే వాసన వేసినటుంది.

"మీరు సిగిరెట్టు తాగడానికి బయటికెళ్ళారు కదూ ?" నిలదీసింది. ఆమె అలా అడిగేసరికి సిగ్గేసింది. మాట్లాడలేకపోయాను.

"సిగిరెట్టు తాగడం మంచిది కాదనే విషయం మీకు తెల్సు- అయినా తాగుతున్నారు. మీరు మానరనే విషయం నాకు తెల్సు- అయినా అడుగుతున్నాను. మీరీ అలవాటుని దూరం చేసుకోలేరా ?" మళ్లీ తనే అడిగింది

"సారీ మృణా ! ఈ ఒక్క బలహీనతని వదిలేయ్ ఇదొక్కటే నాకున్న అలవాటు. మిగతావేవైనా నువ్వు చెప్పినట్టు చేస్తాను. ఇదిమాత్రం మానలేను. మనసు చికాగ్గా వున్నా, సంతోషంగా వున్నా, కాస్త ఆలోచించాలన్నా నాకు సిగిరెట్టు 'తప్పనిసరైన' అవసరం ! చాలాకాలం నించీ వున్న ఈ అలవాటుకి మాత్రం అడ్డు చెప్పకు ప్లీజ్" ప్రతిమాల్తున్న ధోరణిలో అన్నాను.

కిలకిల నవ్వేసింది మృణాళిని.

"భలేవారండీ ! దీనికంతగా బాధపడిపోతారెందుకు సిగిరెట్లు తాగడం మంచలవాటు కాదు కాబట్టి మానగ్గలేమోనని అడిగాను. పూర్తిగా మానలేకపోతే కనీసం తగ్గించడానికైనా ప్రయత్నించండి."

"తప్పకుండా" సంతోషంతో అనేశాను.

"మీరు సిగిరెట్లు తాగడం మానలేరు కాబట్టి నేనే వాసన్ని భరించడం నేర్చుకోవాలి" నవ్వింది.

నేనూ నవ్వాను.

—ఎంతో సర్దాగా గడిచిపోయాయ్ మృణాళిని వాళ్లింట్లో వున్నన్ని రోజులు. ఆమెని వదిలి తిరిగి హైదరాబాద్ చేరుకోవాలంటే ఏంటోగావుంది. ఆమెకూ అంతే! ఇన్నాళ్ళూ ఒకళ్ళులేకుండా మరొకళ్ళు ఎలా వున్నామా అన్పించింది.

వీలైనంత త్వరలో తన్ని తీసుకెళ్ళమని దీనంగా అడిగింది మృణాళిని బయల్దేరుతుంటే.

"అలాగే"నని ఆమె నోదార్చి, అన్యమనస్కంగానే అక్కడ్నించి బయల్దేరాను.

హైదరాబాద్ చేరుకున్న మర్నాటినించే ఇళ్ళవేట ప్రారంభించాను. అదృష్టం కొద్దీ త్వరలోనే నేనుంటున్న గదిపక్కనే వున్న ఓ పోర్షన్ ఖాళీఅవడంతో అడ్వాన్సిచ్చి ఆ ఇంట్లోకి మారిపోయాను. వెంటనే ఆ విషయం నాన్నగార్కి, మృణాళినికి రాసి పడేశాను.

దాదాపు పదిహేనురోజులు కాస్త ఇబ్బందితోనే గడిచాయ్. మృణాళిని వచ్చింది. నా జీవితంలోకి నూత్నచైతన్యాన్ని తెచ్చింది.

'వాళ్ళిద్దర్నీ' మృణాళినికి చూపించాలన్న కోరికతో మర్నాడు తొమ్మిదిమ్మప్పావుకి వాకిట్లో నించున్నాను.

"ఏంటండీ! అక్కడ నిలబడ్డారు?" తనూ వాకిట్లోకొచ్చింది మృణాళిని.

"నీకు చెప్పాను చూడు పార్వతీ పరమేశ్వరుల గురించి. వాళ్ళొచ్చే టైమైంది... వాళ్ళని నీకు చూపిద్దామని..."

మృణాళిని నవ్వింది.

ఆమె నవ్వితే అందం మరింత విజృంభిస్తుంది. అందం విజృంభిస్తే నేనలా చూస్తూ వూరుకోలేను చూపులు రోడ్డుమీదకి మళ్ళించాను.

వాళ్ళిద్దరూరానేవస్తున్నారు మామూలే! అతను నవ్వుతూ ఏదో చెప్తున్నాడు. ఆమె చిఱునవ్వుతో వింటోంది.

"మృణా! వాళ్ళే... మిగతా ప్రపంచంతో సంబంధం వుండదు వాళ్ళకి. వాళ్ళ లోకం వాళ్ళది!"

"నిజమేనండి ఎంతో ముచ్చటేస్తోంది వాళ్ళని చూస్తుంటే"

"అందుకే అమ్మడూ! వీళ్ళిద్దరిగురించి నీకంతగా చెప్పింది" వరాండాలోవున్నకుర్చీలో కూర్చుంటూ అన్నాను.

"ఏమండోయ్! ఇప్పుడు టైమెంతైందో తెల్సా — తీరిగ్గా మళ్ళీ కూర్చుంటున్నారు?"

"ఉహూఁ! ఇవాళ నేనాఫీసుకి వెళ్లను"

"అయితే ఒకపని చెయ్యండి..."

"ఏంటి చెప్పు?"

"శుభ్రంగా ఆఫీసు మానేసి మీరలా ఓ కుర్చీలో కూర్చోండి. మీ కెదురుగా నేనొక కుర్చీ వేసుక్కూర్చుంటాను."

"ఓ యస్!"

"మనకి అన్నం, నీళ్లు— ఏమీ వద్దు"

"ఆకలుండదు— దాహముండదు నిన్ను చూస్తుంటే..."

"మీరలా కూర్చున్నా నాకేం అభ్యంతరం లేదుకాని ప్లీజ్ పాడకండి"

"ఓకే! పాడనుగాక పాడను. భయపడకు"

"ఏవండీ! నాకు తెలీక అడుగుతాను. ఆఫీసు కెళ్లకుండా ఎవరైనా పెళ్లాంకొంగు పట్టుకు తిరుగుతారేంటి?"

"అందరి సంగతి వేరు— మన సంగతి వేరు. సరేపోన్లే... నాకు లంచం ఇస్తే వెళ్తాను" నవ్వుతూ లేచి నిలబడ్డాను.

"లంచాలు, కుంచాలు నా దగ్గరేత్తకూడదు. నేను చాలా స్ట్రిక్ట్" వసిగట్టి దూరంగా జరిగింది మృణాళిని.

"వస్తామరి ఆఫీసు కాలస్యమైందంటే లేనిపోని సంజాయిషీలిచ్చుకోవాలి" మృణాళిని చేతిని పట్టుకుని సున్నితంగా నొక్కి వదుల్తూ అన్నాను.

నా వెనకే తనూ గేటుదాకా వచ్చింది. రెండడుగులు వేసి వెనక్కి చూశాను.

తనక్కడే నిలబడి నవ్వుతూ చూస్తోంది చెయ్యూపాను. ఆమే చెయ్యూపింది.


"సాయంత్రం పెందరాడే వస్తారుగా?"

"ఆరుగంటలకల్లా ఇంట్లో వుంటాను" గబగబా బస్టాండ్‌కేసి నడవసాగాను.

ఎంతో తృప్తిగా వుంది. కోరుకున్న జీవితాన్ని సాధించగల్గాను. మా ఇద్దరిమధ్యా పొరబాటున కూడా అభిప్రాయభేదాలు రావు. ఒకవేళ ఎవరైనా ఒకళ్ళు తొందరపడ్డా రెండోవాళ్ళు సర్దేయగల్రు.

మృణాళిని రాకతో నా దినచర్యలో ఎన్నో మార్పులొచ్చాయ్. పొద్దున్నే ఆమెతోపాటే లేచి ఆమెకావన్లో, ఈ పన్లో అడ్డంపడుతూ, సహాయపడుతూ గడపటం. ఆఫీసుకి టైమైపోతోందని మృణాళిని తొందరజేస్తే స్నానం, భోజనం వగైరాలు కానివ్వడం... ఆ తర్వాత ఆఫీసు ...

తిరిగి సాయంత్రం ఆరుగంటల కల్లా ఇంట్లో ప్రత్యక్షం. అప్పటికే తను పనంతా పూర్తిచేసుకుని రెడీగా వుంటుంది మృణాళిని. కాఫీ తాగింతర్వాత ఇద్దరం కల్సి కాసేపలా షికారుకెళ్ళడం! మళ్ళీ ఏ ఎనిమిది గంటలకో ఇంటికి జేరుకోవడం ... భోజనం ... కబుర్లు ... నిద్ర నేనూహించి



నట్టు దింతోసాఫీగా సరిగ్గా ప్రారంభమైంది మా వైవాహిక జీవితం.

ఆఫీసుకెళ్ళినంతసేపూ మృణాళినికి దూరంగా వుండాలి.

ఆఫీసంటేనే పనిష్మెంటులా వుంటోంది.

తొమ్మిదిమ్ముప్పావైంది. ఇక తప్పదన్నట్టు బయల్దేరాను.

మృణాలిని గేటుదాకా వచ్చింది.

సాయంత్రం పెందరాడే వచ్చేస్తానని బయల్దేరాను.

అలవాటు ప్రకారం సిగరెట్టు కోసం గడ్డియ్య కిళ్ళీకొట్టు దగ్గరాగాను ఇదివరకు రోజుకొక పాకెట్ కాల్చేవాడ్ని. మృణాళిని వచ్చింతర్వాత సిగరెట్ల కోటా అరపాకెట్ లోకి పడిపోయింది. ఇబ్బందిగానే వున్నాఆమె సంతృప్తికోసం తప్పదు!

నేను శంకరమఠం చేరేసరికి ఆమె బస్సు వచ్చి వెళ్ళిపోయినట్లుంది. అతనొక్కడే నిలబడున్నాడు.

మామధ్య మాటల్లేకపోయినా, రోజూ ఒకళ్ళనొకళ్ళు చూసుకుంటూనే వుంటాం కాబట్టి పలకరింపుగా నవ్వాడు.

నేనూ నవ్వాను.

"మీరెక్కడ పని చేస్తున్నారు ?" నా దగ్గరకొచ్చి అడిగాడు. చెప్పాను అతనూ తన వివరాలు చెప్పాడు.

అతనిపేరు విశ్వం. కాచిగూడలో ఏదో ప్రైవేటుకంపెనీలో పనిచేస్తున్నాడు. ప్రతీ రోజూ నైన్టీటూలోగాని, నైన్టీత్రీలోగాని వెళ్తాంటాడు. భార్యపేరు శారద. కోఠీ... బాంక్‌లో పనిచేస్తోంది ఇద్దరికీ వివాహమై సంవత్సరం కావస్తోందిట — ఇవి మా సంభాషణద్వారా నేను వాళ్ళగురించి తెల్సుకున్న విషయాలు.

ఇంతలో బస్సురావడంతో అతని దగ్గర శలవు తీసుకుని బస్సెక్కాను.

విశ్వం — శారద!

పేర్లుకూడా వాళ్ళదాంపత్యం లాగానే దింతో ముచ్చటగా వున్నాయ్! అతను మాట్లాడేతీరులో ఎంతాకర్షణ! అతనితో ఏర్పడ్డ ఆ కొద్ది పరిచయంతోనే వాళ్ళమీద అభిమానం మరింత పెరిగింది. రద్దీ, త్రొక్కిసలాటల మధ్య బషీర్ బాగ్ చేరుకున్నాను.

అక్కడ నాతోపాటే శశిరేఖ ప్రసాద్ దిగారు.

కొత్త జీవితం

నేను వాళ్ళాఫీసులోనే పని చేస్తున్నాను. నేనూ శశిరేఖ ఒకే సెక్షనుకూడాను! పైగా రోజూ ఒకే బస్సులో వస్తాం. అయినా వాళ్ళతో పెద్దగా పరిచయంలేదు. ఒకటి రెండుసార్లు నేనాతనితో మాట్లాడదామని ప్రయత్నించినా అతను ముభావంగా మాట్లాడ్డంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాను.

పలకరించగానే విపరీతమైన చనువు పెంచేసుకుని అతని భార్యతో తెగ మాట్లాడేస్తూ కూర్చుంటానని భయమేమో! వట్టి అనుమానం మనిషి లాగున్నాడు. భార్యాభర్తలు కూడా ఒకళ్ళనొకళ్ళు నమ్మకపోతే జీవితంలో ఇంకెవర్ని నమ్ముతారు ? ఎవరిమీదా నమ్మకం, అభిమానం

లేని ఆ జీవితంలో ఎన్ని చక్కటి అనుభూతుల్ని కోల్పోతారు.

పాపం! అతనితో శశిరేఖ జీవితాన్నెలా నెట్టుకొస్తోందో? 'వాళ్ళిద్దరు' లాగానే 'వీళ్ళిద్దరు' కూడా నాకాదర్శప్రాయులు. భార్యతో ఎలా మెలగాలో అతనిదగ్గర నించీ తెలుసుకుంటే ఎలా మెలగ కూడదో ఇతని దగ్గర్నించి తెలుసుకుంటున్నాను!

ముందు వాళ్ళిద్దరూ—

వెనక నేను...

పలకరించకపోతే పలకరించకపోయాడు. కనీసం పలకరింపుగా నవ్వనైనానవ్వొచ్చుగా? ఊహూఁ... ఎప్పుడు చూసినా ఆ మొహం చిట్లిడేస్తే పుట్లిడేగుతూనే వుంటుంది...

ఎవరి ఆలోచనలతో వాళ్ళం ఆఫీసుకి చేరుకున్నాం. ఆఫీసుకి చేరేంతవరకే ఈ ఆలోచన్లు. అక్కడికి వెళ్ళినప్పట్నించీ తిరిగి అయిదున్నరకి బయట పడేవరకూ ఆ ఫైళ్ళు, కాంట్రాక్టులు— అవేగొడవలు.

అయిదున్నరకల్లా ఆఫీసులోంచీ బయట పడి సరాసరి ఇంటికొచ్చేశాను. తన పన్నన్నీ పూర్తిచేసుకుని రెడీగావుంది మృణాళిని ఇంటికొచ్చేసరికల్లా ఆమె అలా తయారై చిరునవ్వు చిందిస్తూ కాఫీతో ఎదురొచ్చేసరికి బడలికంతా హూష్ కాకి!

"తీసుకోండి" కాఫీ కప్పు నందిస్తూ అంది మృణాళిని.

"తీసుకోను."

"ఎందుకు తీసుకోరు ?"

"నువ్వూ నాతోపాటు తాగాలి."

"నే నిందాకే తాగాను. ఎక్కువసార్లు కాఫీ తాగడం నా కిష్టముండదండి."

"సరే అయితే నాకూవద్దు."

"అగండైతే నేనూ తెచ్చుకుంటాను" లోపలికి వెళ్ళబోయింది మృణాళిని.

"ఆగు" ఒకచేత్తో కాఫీ కప్పుని, మరో చేత్తో ఆమె చెయ్యిని పట్టుకున్నాను.

ప్రశ్నార్థకంగా చూసింది

"రా! ఇలావచ్చి కూర్చో" నా పక్కనే చోటు చూపిస్తూ అన్నాను మవునంగా వచ్చి కూర్చుంది.

"ఫిఫ్టీ...ఫిఫ్టీ..." ఆమె నవ్వింది.

ఇద్దరం కల్సి కాఫీకప్పుని ఖాళీ చేశాం.

మరో పదినిముషాల్లో తెమిలి ఇద్దరం అలా షికారుకి బయల్దేరాం.

నిజంగా నాకెంతో తృప్తిగావుంది జీవితం. అన్నివిధాల యోగ్యురాలైన భార్య! ఆమె నా జీవితంలోకి అడుగు పెట్టింది.నాకు చాలా చికాకులు దూరమయ్యాయ్. ఒకవేళ వచ్చినా వాటిని వెంటనే బలవంతాన తరిమేస్తుంది.

నాకు పూరికినే కోపం వస్తుంది. ఆ విషయం నాకూ తెల్సు! అయినా తమాయించుకోలేకపోతున్నాను. ఏ కొద్దిగా అప్సెట్టైనా విపరీతమైన చికాకొచ్చేస్తుంది. ఇప్పుడు మృణాళిని వుందికాబట్టి నా బలహీనతని పసిగట్టేసి తప్పు నాదే అయినా కోపంరాగానే తన ప్రతిమాల ధోరణిలో నన్ను చల్లబరిచేస్తుంది. పెళ్ళి కాక ముందిలా అప్సెట్టైపోయినప్పుడు అన్నం తినకుండా, సరిగా నిద్రపోకుండా ఎన్నిపూటలు గడిపానో!

(ఇంకావుంది)



ఘోర చిత్రరాజం !?

అమెరికాలో ఎక్సార్సిస్ట్ అనే సినిమా ఆడుతోందటప్పుడు. ప్రతి ఆట అయ్యాక హాలు వాళ్ళు హాలుని ఫినాయిలు వగైరాలు పోసి శుద్ధంగా కడుగుతున్నారట. దీనికి కారణమేమయ్యా అంటే– ఆ సినిమాలోని కొన్ని సీనులు చూసి కొంతమంది గబుక్కున ఒంటేలు పోసేస్తున్నారట హాలులోనే. కొంత మంది వాంతి చేసుకుంటున్నారట. ఇంకొంతమంది భోరున ఏడుస్తూ పారిపోయొచ్చేస్తున్నారట. ఆహా! ఆ ఆటేదో మన దేశం చూడ్రాదూ!!

చేతి గడియారంలో రాష్ట్రపతి బొమ్మ

ఆఫ్రికా దేశానికి చెందిన టోక్ అనే నగరంలో నూట ఎనభై రూపాయల (మనలెక్క) ఖరీదుకు ఒక వాచీ తయారు చేశారట. నిపుణులు. ఆ వాచీలో ప్రతి పదిహేను నిమిషాలకు ఒకసారి ఆ దేశపు రాష్ట్రపతి ముఖం కనిపించి మాయమవుతూ వుంటుందట.

టెలివిజన్‌లో మొదటి బొమ్మ

ఆఫ్రికా దేశానికి చెందిన జియోరోనగరంలో టెలివిజను సెట్ ఆన్ చేస్తే, ఎప్పుడుచేసినా సరే మొట్ట మొదట ఆ దేశపు రాష్ట్రపతి ముఖం కనిపించి, ఆ తరువాతే మిగతా కార్యక్రమాలు కనిపిస్తాయట. మరైతే ఇండియా యీలాగ్బటరా!

అరబ్ దేశాల్లో అందం !

అరబ్బు దేశంలో ఆడవారెంత అందంగా వున్నా సరే వారు సన్నగా బద్దలా వుంటే అందంగా లేనట్టే లెక్కట. అట్టి వారి అందాన్ని ఆ దేశం అనుమతించదట. అసలు అందాల పోటీలవంటి పోటీలోనే గాక, మామూలుగా కూడా అటు వంటి వారిని ఎవ్వరూ, మెచ్చరు, గుర్తించరూ అట.

పేదరికాన్ని నిర్మూలించే సౌరశక్తి

సూర్య శక్తినుపయోగించి– ఇండియా, ఇండియా వంటి దేశాల బీద స్థితిని రూపుమాప వచ్చని అమెరికా విజ్ఞానవేత్త ఒకరు అభిప్రాయ పడ్డారట

ఫిల్మోత్సవ్‌లో ఒకని మృతి 75 మందికి గాయాలు

మద్రాసులో జరుగుతున్న ప్రపంచ సినిమా వుత్సవంలో టాక్సీ డ్రయివర్ అనే అమెరికా దేశానికి చెందిన సినిమాలో కొన్ని సెక్స్ సీనులు, ఆడవారిని చక్కగా నగ్నంగా చూపించే సీనులు, రతికి సంబంధించిన కొన్ని దృశ్యాలూ ఎంచక్కా యథా తథా చూపిస్తున్నారన్న విషయం మద్రాసు పౌరులకు తెలిసి ద్విగుణీకృత, త్రిగుణీకృతోత్సాహంత హాలుమీదికి టిక్కెట్లకోసం ఎగబడ్డారట వుత్సాహవంతులు, అయిదు రూపాయల టిక్కెట్టు కూడా అయి దొందల రూపాయలకు బ్లాకులో కొన్నారట. కొందరు అమితోత్సాహవంతులు, కానీ, అందరికీ యీరకంగా కానీ, మరోరకంగా గానీ టిక్కెట్లు దొరకనందువల్ల ఆవేశంవచ్చి సోడా బాటిల్సు, రాళ్ళు, రప్పలు అహాలు మీద రువ్వారట, దీనివల్ల పోలీసులు జోక్యం కలుగజేసుకోడం, దానివల్ల లాటీ చార్జి, బాష్ప వాయు ప్రయోగం జరిగిందట. ఈ సంఘటనలో 75 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయట. ఒకవ్యక్తి చనిపోయాడట.

కాలు జారి నూతిలోపడి అక్కాచెల్లెళ్ల మృతి

దోమలూరుకు చెందిన 32 ఏళ్లకాళియమ్మ అనే ఆవిడ అడవికి పోయిన తన అక్క గారు 38 ఏళ్ల చిన్నతాయికి అన్నం తీసుకుపోయి, అక్కడ ఇద్దరూ కలసి తిన్నాక, చిన్నతాయి మంచినీళ్లకు పక్కనున్న నూతికి వెళ్లి తోడు తుండగా కాలు పట్టుతప్పి గుభిల్లున నూతిలో పడి పోయిందట. పడుతూ పడుతూ తన చెల్లెలు చీర పట్టుకునేసరికి ఆ వూపులో కాళియమ్మ కూడా నూతిలో పడిపోయిందట. వారి కేకలు విని, చుట్టుపక్కల వాళ్ళొచ్చేలోగా అప్ప చెల్లెళ్లిద్దరూ చనిపోయారట.

జంతువులనుండి మనుషులకు సంక్రమించే వైరస్ వ్యాధి

దోమలలో కొన్ని రకాలయినవి పశువులను కుట్టడంవల్ల ఆ పశువుకు ఎన్సిఫిలిటిస్ అనే ఒకరకం వ్యాధి వస్తుందని, దానివల్ల మెదడు దెబ్బతినే అవకాశం వున్నదని, అంతేగాక యీ వ్యాధి పశువులనుండి (జంతువులనుండి కూడా) మనిషికి కూడా సంక్రమించే ప్రమాదముందని పూనా వైరస్ పరిశోధనా కేంద్రానికి చెందిన డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ కల్యాన్ బెనర్జీ అభిప్రాయ పడ్డారట.

డైరీవల్ల 60 లక్షల ఆదాయం !

హిట్లరు కాలం నాడు ప్రధాన మంత్రి పదవి నిర్వహించిన గొయబల్స్ అనే ఆయన ఆ నాడు ప్రతిరోజూ రాసిన డైరీని యీ నాడు పుస్తకంగా ప్రచురించి అమ్ముతున్నారట ఆ గోయబల్స్ కుటుంబానికి పుస్తకం అమ్మకం వల్ల యిప్పటికి అరవై లక్షలు ఆదాయం వచ్చిందట.

ఆగిపోయిన జర్మనీ జీపుల తయారీ

జర్మనీ దేశం తయారు చేస్తున్న వోక్స్ వేగన్ జీపు కారులు జర్మన్ నియంత హిట్లర్ సూచల ప్రకారం తయారైనవట నాడసలు మొదట. అంతటి ప్రఖ్యాతి చెందిన జీపుకారులు యీ నాడు తయారీ తాత్కాలికంగా నిలిపారట.

వాట్‌ఫర్ !

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనాన్ని సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

'రైలు మోస్తరుగానే మీకు కూడా ప్రతి రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి. అందుచేతనే ప్రతి ఉదయం మీరు బూస్ట్ సేవించాలి.

మీరు చకచకా పనులు చేసుకొనడంలో మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం. ముఖ్యంగా పనిలోను, ఆటల్లోను అదనంగా శక్తిని వెచ్చించే మీ పిల్లలకు ఇది కావాలి.

వారికి బూస్ట్ యివ్వండి. ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసింది.

సంపన్నమయిన క్రీమ్‌తో కూడిన బూస్ట్ మీకు మరింతగా శక్తినిస్తుంది. ఎందుచేతనంటె ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను, గోధుమతోను, బార్లీ మాల్ట్‌తోను, కోకోతోను తయారయింది.

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకుగాను, ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి.

అంతేకాదు. బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా యిష్టపడే క్రీమి మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన ఉన్నాయి.
బూస్ట్, మీ రోజుని ప్రారంభించేందుకు ఖచ్చితమైన మార్గం—ప్రతి రోజు.


రెండు సైజులలో లభిస్తుంది.

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

O-A575-TEL-1

అర్ధంగాని సంగతి

— చంద్రశేఖర్



యూనివర్శిటీ ఆడిటోరియమ్ను, యీలలతో, చప్పట్లతో సందడిగా వుంది. బయట ఒంటరిగ నిలబడి సిగరెట్ కాల్చుకుంటున్నాను మా చెల్లెలు 'హాస్టల్ డే'కి రమ్మంటే వచ్చాను. 'టీ' తరువాత నన్ను వెళ్లి లోపల కూర్చోమని, తనేమో తన స్నేహితుల మధ్య కూర్చుంది. ప్రోగ్రాములు బోరు కొడుతున్నాయి. వాళ్లంతా యెలా ఆనందిస్తున్నారో అర్థం కావడంలేదు.

'హలో' ఎవరో అన్నారు.

తిరిగి చూస్తే అపరిచితుడెవడో వున్నాడు:

'మీరు రచయితల్లా అగుపిస్తున్నారు. ఏమైనా, ఎందులోనైనా పడ్డాయా ?'

చిరాకేసింది. ప్రోగ్రాముల బాధ తప్పించుకుందామని బయట పడితే, యీ బోరు గాడెవడో దాపురించాడని పించింది.

'తిరిగివచ్చే కథల బాపతు వాడనే లెండి యింకా.' నా గొంతులో వ్యంగ్యం నామీదో, అతని మీదో నాకు తెలియలేదు

'లోపల ప్రోగ్రాములు బోరుగా వున్నాయా ?' అడిగాడు.

'వదిలేట్టు లేదు' అనుకుని 'ఉహూ' అన్నట్లు తలూపాను.

'ఏం బావుంటాయి వీళ్లకొక 'అభిరుచి' వుంటేగా అలా రండి. కూర్చుని మాట్లాడుదాం. ఈ యూనివర్శిటీ పరిసరాల్లోనే, కొద్ది సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలను చెబుతాను. కథగా వ్రాసుకోండి' తిరిగిరాదు... పత్రికకెక్కుతుంది'... సంశయంలో పడ్డాను... క్రొత్త ప్రదేశం ... మనుష్యులు క్రొత్త... పోతే నిజంగా మంచి 'కథ' దొరుకుతుందేమోనన్న ఆశ...చివరకు ధైర్యం తెచ్చుకొని 'అతని' వెంట పడ్డాను.

'చంద్రుడు' లేని రాత్రి, ఆ స్థానం ఆక్రమించాలని అతిశయాలు పోతున్న ట్యూబులైట్లను దాటుకుని 'గార్డెన్స్'లోకి అడుగు పెట్టాము, ఎక్కడి నుండో ఆహ్లాదకరమైన సౌరభాలు వస్తున్నాయి...చిక్కటి చీకటి తెరల్లో దోబూచు లాడుతున్న 'మిణుగురులు' పైన వాటిలాగే మెరుస్తున్న నక్షత్రాలు...అప్పుడప్పుడు ఆడిటోరియంలో శబ్దాలు...

కూర్చున్నాము యిద్దరం. నేను 'సిగరెట్' వెలిగించాను. నాకేమో బెరుగ్గానె వుంది. కొద్దిసేపటికి చెప్పడం మొదలెట్టాడు అతను.

రాజు, సుబ్రమణ్యం, రెడ్డి మంచి స్నేహితులు స్నేహానికి నిర్వచనమిస్తూ వాళ్లని నిదర్శనంగా చెప్పవచ్చు. వాళ్ల గురించి మనసు తెలుసుకోవాలంటే మనకు మూడు ఆధారాలు. ఒకటి 'రాజు' తనకు తెలిసిన వాళ్లందరకూ యిప్పటికీ చెప్పుకుంటున్నది. రెండు 'సుబ్రమణ్యం' రాజుకు వ్రాసుకున్న వుత్తరాలు. మూడు 'రెడ్డి' డైరీలు...–

రాజు 'సుబ్రమణ్యం'గూర్చి చెప్పుకునేది.

'సుబ్రమణ్యం' మీ కిప్పుడు బాగ తెలిసిపోయాడనుకోండి అయినా రోజూ వాడిని తలచుకోకుంటే నాకేం తోచదు ... సుబ్రమణ్యం... 'వన్ ఆఫ్ గ్రేట్ హార్ట్స్...' వాడి స్నేహం నాకు లభించడం నా జీవితంలో నేను చేసుకున్న కొన్ని అదృష్టాలలో ఒకటి...సుబ్రమణ్యం పరిచయం చాల తమాషాగా జరిగింది...

పదకొండు సంవత్సరాల క్రితం... మేము 'బి. ఏ' మొదటి సంవత్సరం వుద్ధరిస్తున్న రోజులు... నేను, రెడ్డి రూము మేట్స్ ...

ఆ రోజుకూడ, రోజా సాయంత్రాలు వెనక్కు నెట్టే, మాకిష్టమైన స్థలం... యూనివర్శిటీ హాస్టల్స్‌కు కొద్ది దూరం... చిన్న చిట్టడవి లాటది... అందులో ఓ చిన్న 'కోనేరు'... కోనేరు గట్టుపైన నేను, రెడ్డి కూర్చున్నాం. రెడ్డి నీళ్లలోకి రాళ్లు విసురుతూ దగ్గరి కొండల మసక ప్రతిబింబాలను చెదరగొడుతున్నాడు. జనవరినెల... దిగాలు పడుతున్న అసురసంధ్య... చలివేస్తోంది... '

రెడ్డికి 'మార్క్సిజమ్'లోని లోతులు చెప్పి ఒప్పించేందుకు వ్యర్థ ప్రయత్నాలు చేస్తున్నాను... కాని ఇద్దరి చూపులు దూరంగా మాకెదురుగా వస్తున్న వ్యక్తిపైన వున్నాయి మనిషి సరిగ్గా కనిపించడంలేదు. ఎవడో తమను దయచేసి మా ప్రశాంతతను దోచుకుందుకు వస్తున్నాడనుకున్నాము.

అప్పటి మా సొసైటీ స్టాండర్డ్స్‌లో అనాగరికమైన దుస్తులలో, యింకా అనాగరికుడిలాగ వచ్చి మాదగ్గరగా నిలబడ్డాడు...

'ఏం... ఏం కావాలి' అన్నట్లు కళ్లు ఎగరేశాను నేను.

సార్... నా పేరు 'సుబ్రమణ్యం'. నేను యిక్కడ దగ్గర్లో వున్న పల్లెటూర్లో 'ఎలిమెంటరీ స్కూల్' టీచరుని ......

కట్‌చేస్తూ మొరటు గొంతుకతో

(36వ పేజి చూడండి)

రాగమాలిక

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

జరిగిన కథ — 9 నిద్రమాత్రలు వేసుకుంటేగానీ నిద్రపట్టని జీవితం మంజులది. సంవత్సరమంతా అంధకారంలో గడిపే మంజుల జీవితంలోకి వెలుగుని తెస్తారు శెలవులకి ఇంటికొచ్చే సుధ, మధులు. కానీ అందులోనూ అసంతృప్తే. కొడుకు వస్తే కూతురో, కూతురువస్తే కొడుకో ఎవరో ఒకరు తండ్రిదగ్గర కెళ్లిపోతారు. ఇద్దరూ ఎప్పుడూ కలిసిరారు చిన్ననాటి స్నేహితుడు రామం కలసి గుర్తువస్తాడు మంజులని. రామం భార్య రాధ. బారసాల చేసుకున్న తర్వాత భార్య సుశీలని తీసుకుని చెల్లెలు మంజుల దగ్గరికి వస్తాడు రాజా. మధు అనారోగ్యం మంజులని మరింతగా కృంగదీస్తుంది. రామంతో పెళ్లి కాకముందు తనకోసారి పెళ్లయిందని రాధ నోట విని ఆశ్చర్య పోతుంది మంజుల. రాధ సంగతంతా తెలిసే పెళ్లి చేసుకున్నానుగానీ ఆమె కోసారి పెళ్లయిందనే విషయం నన్నామెపట్ల రాక్షసుడిలా ప్రవర్తించేలా చేసేది ... అని మంజులతో చెప్తాడు రామం నీ కడుపులో బిడ్డకి తాను తండ్రి కాదన్న రామం మాటలకి మానసికంగా దెబ్బతిన్న రాధ మృత శిశువుని ప్రసవిస్తుంది. మువ్వూ, నాన్న కలిస్తే చాలా బావుంటుందమ్మా అంటూ ఉత్తరం రాస్తుంది సుధ మంజులకి. అమ్మా నాన్నకీ నీకూ మధ్య అసలేం జరిగింది ? యెందుకు విడిపోయారు అని అడుగుతుంది సెలవులకి యింటికొచ్చిన సుధ తనతో కలసి బతకటానికి విముఖత చూపిన రాధని మంజుల దగ్గర దింపుతాడు రామం మంజుల సహచర్యం రాధలో మార్పు తీసుకొస్తుంది.

ఏవో కబుర్లు చెప్పుకుంటూ మరో అరగంట గడిపాం.

కబుర్లు చెబుతూనే నిద్రకొరిగింది రాధ.

అది చూసిన నేను మెల్లిగా పిల్లల గదిలోకి తప్పుకున్నాను — తలుపు దగ్గిరగా వేసి.

నేను పిల్లల దగ్గిర పడుకుంటూవుండగా — తలుపు లోపల గడియ పెట్టుకున్న చప్పుడయింది

నాలో నేనే నవ్వుకున్నాను.

ఏవేవో మధురస్మృతులు నన్నూ ముట్టుముట్టాయి

పెళ్లయిన కొత్తల్లో ఏ పనిమీద గదిలోకి వెళ్లినా తలుపు గడియ పెట్టేసేవారు.

కొత్తల్లో ఏమిటి — మధు పుట్టాకకూడా ఆ చిలిపి పనే.

ధోవతీ — లాల్చీలో — మాటలో — ఉంగిరాల జుట్టుతో ఎంత అందంగా వుండేవారు!

ఇప్పుడా కళ ఏదీ ? ఆ అందమేదీ? కొంటెనవ్వులు చిందించే ఆ ముఖం నవ్వే మర్చిపోయినట్లుగా వుందిప్పుడు. ఎందుకు? నేను దూరమైనాననా ? పిల్లల్ని విడిచి వుండాల్సి వస్తోందనా ? కాదు కాదు. ఆవిడకి 'క్షయ' అని! అది తగ్గదేమోనని!

కసిగా పళ్లు కొరుక్కున్నాను. నాలోని వివేకం మేల్కొంది. పాపం! దేశంకాని దేశం ఆమెది. క్షయ తగ్గిపోవాలి. వాళ్లిద్దరూ సుఖంగా వుండాలి. మనసారా అనుకున్నాను. అంతలోనే ముల్లు గుచ్చుకున్నట్లు బాధ!

ఏం మనసు నాది ?

చాలాసేపటికిగానీ నిద్రపట్టలేదు.

వాన వెలిసింది

* * *

తెల్లవారాక రామం కాఫీ తాగి వెళ్లబోతూ— ''మంజూ! నీకు చాలా చాలా థాంక్స్. నీ ఋణం ఎట్లా తీర్చుకోనాలో...''

''ఆ! ఆ! ... చాల్లే అంతటి మాటలనకు. ఇందులో నేను చేసిందేముంది ? నా ఋణం సంగతా ? నేనే అడుగుతాగా ?''

అన్నాను నవ్వుతూ.

''నువ్వు దేవతవి మంజూ! అంతకంటే నేనేమనగలను ?''

వెళ్లిపోయాడు రామం.

(గత సంచిక తరువాయి)

రాధ స్నానంచేసి వచ్చింది.

నన్ను చూసి— ''ఏంటక్కా! ఆట్లా చేశావు ?'' అన్న మాటల్లో కోపంలేదు. సరిగదా— కళ్లూ, పెదవుల చివర్లూ నవ్వుతో మెరుస్తున్నాయి.

''దొంగా!'' అన్నాను నేనూ నవ్వుతూ.

సిగ్గుపడింది రాధ.

''బాలిగాడిలాంటి బాబు వద్దా ?''

చెవిలో రహస్యంగా అడిగాను.

అక్కడ నిలవకుండా పరిగెత్తింది రాధ.

''రాధ జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభ మయింది.'' అనుకున్నాను.

రాధ నాకు కొత్తగా పెళ్లయిన పిల్లలాగా కనిపించింది.

కానీ, రెండు పెళ్లిళ్లయి తల్లి అయినట్లు అనిపించనేలేదు — అదేమిటో!

ఆ తరువాత రామం రాధలు ఏకాంతంగా వుంటూవచ్చారు — అప్పుడప్పుడూ!

నేనే కావాలని అట్లాంటి అవకాశాలు కల్పించేదాన్ని.

వాళ్లు వెళ్లేరోజు దగ్గిర పడింది.

తల్చుకుంటేనే నాకు దిగులుగా వుంది.

ఒకరోజు రామం నాతో అన్నాడు — ''రాధ ఇంటికి రావడానికి ఒప్పుకుంటుందేమో మంజూ! అడిగి చూద్దామా ?''

''సరే రామం! కానీ...పిల్లలు వెళ్లిపోయాక ఇల్లు మరీ బావురుమంటూ వుంటుంది. ఇంకా కొన్నాళ్లు రాధని వుండనీరాదూ ?''

రామం కాదనలేకపోయాడు.

నేనూ — రాధా కలిసి పిల్లలు వెళ్లడానికి అన్నీ రెడీ చేశాం.

సుధ వెళ్లే రోజు దగ్గిరకొచ్చినకొద్దీ — నా వెనక వెనకే తిరగడం మొదలుపెట్టింది.

ఏదో చెప్పాలనుకోవడం — చెప్పలేకపోవడం — చేస్తోంది.

నేనూ సుధకి ఎన్నెన్నో చెప్పాలని అనుకున్నాను. కానీ, చిన్నపిల్ల — దాని మనసుని కష్టపెట్టడం ఎందుకని వూరుకున్నాను.

ఈసారి వాళ్లు వెళ్తుంటే చూడ్డానికి స్టేషనుకి నేనూ వెళ్లాను. వాళ్ల టీచర్ని మీటయ్యాను. పిల్లలందరూ అట్లా రైలెక్కి కూర్చోడం ఎంతో ముచ్చటనిపించింది. వాళ్లు రైలెక్కిన మరుక్షణమే వాళ్ల— వాళ్ల ఫ్రెండ్స్‌తో మాటల్లో పడిపోయారు.

తల్లిదండ్రుల్ని అసలే మర్చిపోయారు. వాళ్లని విడిచి వెళ్తున్నామన్న దిగులే లేదు వీళ్లు మాత్రం కళ్లనీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నో అప్పగింతలు పెడుతున్నారు. ప్రతి పేరెంటూ వాళ్ల పిల్లన్ని టీచర్‌కి అప్పగిస్తున్నారు. ఆ టీచరు ఎంతో ఓపికతో అందరికీ సమాధానమిస్తూ — అందర్నీ చూసుకుంటూ — సామాన్లన్నీ వచ్చాయో లేదో పరిశీలిస్తూ — చాలా బిజీగా వున్నారు. అంత బిజీగా వున్న మోహంలో చిఱునవ్వు చెదరలేదు.

అది నాకెంతో నచ్చింది.

ఋషివాలీ రమ్మని ఆహ్వానించారాయన అట్లాగేనన్నాను.

నాక్కూడా ఎందుకో వాళ్ల స్కూలు చూడా లని బలంగా అనిపించింది.

రైలు కదలబోతుంటే స్నేహితులతో అదే పనిగా కబుర్లు చెప్పేస్తున్న మధు— ''బై మమ్మీ— టాటా మామయ్యా'' చెయ్యి వూపుతూ గట్టిగా అరిచాడు.

సుధ – "వస్తానమ్మా – జాగ్రత్తమ్మా – ఉత్తరాలు రెగ్యులర్‌గా రాయి – నీ ఆరోగ్యం జాగ్రత్త – ఎక్కువ ఆలోచనలు పెట్టుకోవద్దు–" అంటూ ఎన్నో చెప్పింది

ఇద్దరికీ కళ్లనీళ్లొచ్చాయి.

రాధ సుధ భుజమ్మీద చెయ్యేసింది.

"ఆంటీ – అమ్మని జాగ్రత్తగా చూసుకుంటావు గదూ? నువ్వుంటే నాకు ధైర్యం – మామయ్యా – నువ్వు ఎక్కువ కాలం అమ్మదగ్గిరే వుండడానికి ట్రై చెయ్యి –" అంది.

అంతలో రైలు కదిలింది

వాళ్ల టీచరుకి నమస్కారం చేసి సెలవు తీసుకున్నాను ఏదో భారంగా వుంది మనసు.

అన్నయ్య – రాధ – రామం – బలవంతపెట్టి సినిమాకు తీసికెళ్లారు. మంచి ఎంటర్‌టెయినింగ్ ఇంగ్లీషు సినిమా అది. చాలా బావుంది.

ఆ రాత్రి రామం ఇంటికెళ్లలేదు.

అన్నయ్య నన్నెంతో మెచ్చుకున్నాడు.

"రాధా – రామంల కాపురాన్ని అక్షరాలా నువ్వే నిలబెట్టావే – మంజూ – వాళ్లెంతో హాయిగా వున్నారిప్పుడు –" అన్నాడు

"అట్లాగే – నీ కాపురం కూడా చక్కబడాలని మా కోరిక" అనలేదు అన్నయ్య పైకి

"రాధని యింకా కొన్నాళ్లు నాకు తోడుగా వుంచమని నేనే కోరాను రామాన్ని –" అన్నాను నేను

ఆ తరువాత రోజు అన్నయ్య వెళ్లిపోయాడు

ఆ తరువాత – ఒక వారానికే మా కాలేజీ తెరిచారు.

నా రొటీన్ నాకు ప్రారంభమయింది

నేనీమధ్య భగవధ్యానం ఎక్కువగా చేసుకోడం అలవాటు చేసుకున్నాను--మళ్లీ!

రాధ ఉద్యోగంలో చేరాలని అనుకుంటోంది నాతో చెప్పి – అప్లై చెయ్యడం ప్రారంభించింది. ఒకటి – రెండు ఇంటర్వ్యూలకి కూడా వెళ్లి వచ్చింది. ఫలితం యింకా తెలియలేదు.

రోజులు – వారాలు – గడిచాయి

పిల్లలు వెళ్లి నెలపైన అయింది.

ఉత్తరాలు వస్తూనే వున్నాయి – వాళ్ల దగ్గిర్నించి.

అన్నయ్య వచ్చి వెళ్తూనే వున్నాడు

ఆ రోజు ఆదివారం --

రాధకి కొద్దిగా జ్వరం వచ్చింది. రామం నాలుగు రోజులుగా రావడంలేదు అదీ ఒక కంగారు రాధకి మనసులో –

రామానికి ఫోను చేశాను వచ్చాడు



రామం అట్లా వచ్చాడు. రాధకి వాంతులు మొదలయ్యాయి. శోష వచ్చినట్లు పడుకుంది

రామం కంగారు పడ్డాడు. వెళ్లి డాక్టర్ని పిల్చుకొచ్చాడు.

డాక్టరు తేల్చిన సారాంశం – నేననుకున్నదే –

రాధకి నెల తప్పింది!

ఇంక రామం సంతోషం అంతా – ఇంతా కాదు. నాకు పెద్ద పార్టీ యిచ్చాడు.

అన్నీ హోటల్నించి తెప్పించాడు స్వీట్లు – హాట్లు – ఎన్ని రకాలో!

రామం తల్లిగూడా మా ఇంటికి వచ్చింది ఆ రోజు.

ఆవిడకి వంట్లో బాగాలేదుట. అందుకే రామం ఈ నాలుగు రోజులూ రాలేదుట.

రాధ మాత్రం అంత సంతోషంగా కనబడలేదు. వెనకటివన్నీ గుర్తుకొచ్చాయో–ఏమోమరి– నిర్లిప్తంగా వుండిపోయింది.

రాధ గతం తల్చుకుంటే నాకే బాధగా వుంది

రామం తల్లి – నా రెండు చేతులూ పట్టుకుని –

"మంజు తల్లీ! మా కోసం సాక్షాత్తూ దిగి వచ్చిన దేవతవే నువ్వు! నా కొడుకు కాపురం నిలబెట్టావు నీకు బదులు నే నేమివ్వగలను? నువ్వుకూడా సుఖంగా నీ భర్తతో నూరేళ్లు వర్ధిల్లాలి!" అంది కన్నీళ్లు తుడుచుకుంటూ

"నేను చేసిందేముందండీ? నిజంగా రాధ చాలా మంచిపిల్ల. తన ఓర్మిని మెచ్చుకోవాలి!" అన్నాను రాధ తల నిమురుతూ నేను.

"ఔనమ్మా – నువ్వు చెప్పింది నిజం –" అంది ఆవిడకూడా.

ఆ రోజు నా బలవంతంమీద ఆవిడ కూడా మా ఇంట్లోనే వుండిపోయింది.

మర్నాడు పొద్దున రామం – ఆవిడ వెళ్లిపోయారు. రాధని మూడో నెల వచ్చాక పంపిస్తానన్నాను

18

రాధకి ఏదో కంపెనీలో టైపిస్టుగా ఉద్యోగం దొరికింది

రామం రాధని ఉద్యోగం చెయ్యడానికి వీల్లేదన్నాడు. "నువ్వు బాగా రెస్టు తీసుకుని, మనసు ఆనందంగా వుంచుకోవాలి. ఉద్యోగం వద్దు. నువ్వు చెయ్యలేవు –" అన్నాడు.

కానీ రాధ మనస్థితి రామానికి వివరించి చెప్పి – రాధ ఉద్యోగం చేస్తేనే ఆమెకు కాస్త శాంతిగా వుంటుందని నేనే చెప్పాను

రామానికి అంత ఇష్టం లేకపోయినా వూరుకున్నాడు.

రాధ ఉద్యోగంలో చేరింది.

నేను రాధని ఉల్లాస పరచడానికి ప్రయత్నించేదాన్ని.

సాయంత్రం ఇద్దరం తిరిగిరాగానే కాఫీ తీసుకుని – ఎక్కడికో అక్కడికి వెళ్లేవాళ్లం.

రామం రోజూ వచ్చేవాడు.

ముగ్గురం కలిసే వెళ్లేవాళ్లం– అప్పుడప్పుడు.

అట్లా నెల రోజులు గడిచాయి.

రాధకి మూడో నెల వచ్చింది.

మంచి రోజు చూసి రాధని చీరె-సారెలతో అత్తగారింటికి పంపాను.

రాధ ఎదురు చెప్పలేదు.

వెళ్తూ నా కాళ్లకి నమస్కారం చేసింది — ''అక్కా — ఇదే నా పుట్టిల్లు. నా కిష్టమైనప్పుడల్లా యిక్కడికి వచ్చేస్తాను —''

''తప్పకుండా రామ్మా — మా సుధ — మధులతోబాటు — నువ్వూ మా ఇంటి పిల్లవే — నా చెల్లెలివి!'' అన్నాను నేను.


''నీకు ఏ విధంగా కృతజ్ఞతలు తెలుపుకోవాలో... నాకు మాటలు రావడంలేదు మంజూ!'' అన్నాడు రామం.

ఇద్దరూ చేతులు జోడించారు.

నవ్వుతూ నేమా చేతులు జోడించాను.

రాధ వెళ్లిపోవడం నాకు బాధాకరమే అయినా — భర్తతో లక్షణంగా వెళ్తుంటే కన్నుల పండువగా వుంది. సంతృప్తిగా వుంది.

ఇట్లాంటివే దివ్యమయిన క్షణాలేమో జీవితంలో! అనిపించింది.



అన్నయ్య వచ్చాడు పనిమీద.

"మంజూ – మొన్న బావ ఏదో పనిమీద బెజవాడ వచ్చాడు ఆవిడకి తగ్గలేదుట. డాక్టర్లు లాభం లేదని చెప్పారుట! ఆవిడకి ఏదో మనోవ్యాధి వుందిట. దానివల్లే మందులు పనిచెయ్యడం లేదుట! ఆవిడకి ఈ సమయంలో తన స్వదేశానికి వెళ్ళాలనీ – అక్కడే చచ్చిపోవాలనీ వుందిట. అందుకని బావ ఆవిణ్ణి అక్కడికి పంపించడానికి ఏర్పాట్లు చేస్తున్నాడుట. ఆవిడేమో ఈయన్నీ రమ్మని అంటుందిట. ఈయనింకా ఏదీ నిశ్చయించుకోలేదుట –"

నేను వింటున్నాను. ఏదో తెలియని బాధ మొదలైంది నాలో.

"ఏమిటో రాజా, జీవితం అంటే విరక్తి కలుగుతోంది. తొందరపాటులో చేసిన ఒక తప్పుకి జీవితాంతం యింత బాధ – మనస్తాపం అనుభవించాలని అనుకోలేదు." అని చాలా నిరాశగా మాట్లాడాడు. నాకు చాలా జాలేసిందే బావని చూస్తే –"

ఆ మాటలు వింటుంటే నా హృదయం కదిలిపోయింది కానీ – దీనికి బాధ్యులు ఎవరు? దానికి నేనేం చెయ్యగలను?

"మంజూ..."

అన్నయ్య తటపటాయిస్తూ ఆగిపోయాడు.

వాడి మనసులో వున్నది చూచాయగా నా కర్థం అయింది.

"ఆవిడ వెళ్ళిపోతే... నువ్వు బావ దగ్గిరికి వెళ్ళడానికి నీకేం అభ్యంతరం?"

నేనేం మాట్లాడలేదు.

"ఏమే?" రెట్టించాడు.

"అప్పటి సంగతి చూద్దాంలెద్దూ!" అని తేల్చేశాను అప్పటికి.

అన్నయ్య మళ్ళీ ఆ సంగతి ఎత్తలేదు.

ఈసారి మా ఇద్దరిమధ్యా ఎక్కువ మాటలు సాగలేదు. అన్నయ్యకి నామీద బాగా కోపం వస్తోంది. కానీ – నేనేం చెయ్యను?

నాకు ఈ సమయంలో ఒక్కటే – ఒక్కటి అనిపిస్తోంది.

అది – హఠాత్తుగా నాకు పిచ్చెక్కితే ఎంత బావుంటుంది – అని!

* * *

సుధ – మధుల దగ్గిర్నించి ఉత్తరాలు వస్తూనేవున్నాయి – యథాప్రకారంగానే.

ఒకరోజు సుధ ఉత్తరంతోబాటు వాళ్ల హౌస్ మదర్ దగ్గిర్నించి కూడా వుత్తరం వచ్చింది.

నాకేదో సందేహం కలిగింది.

సుధకి మొన్ననే పదమూడోయేడు వచ్చింది... నా ఊహ నిజమయింది!

సుధ పెద్దమనిషయిందనీ, ఆరోగ్యం బాగానే వుందనీ, ఏం భయపడాల్సింది లేదనీ, అంతా నార్మల్‌గానే వుందనీ రాసింది వాళ్ల హౌస్ మదర్.

సుధ కూడా తన ఉత్తరంలో ఆ విషయం రాస్తూ తనకేమీ ఫరవాలేదనే – హౌస్ మదర్ చాలా మంచిదనీ – ఆ టైములో చాలా ధైర్యం ఇచ్చిందనీ, చాలా బాగా చూసుకుందనీ రాసింది.

అసలు ముందే కొంచెం వయసు వస్తున్న ఆడపిల్లలకి అర్థమయ్యేట్లు – అంతా విడమరిచి చెప్తారుట అక్కడ హౌస్ మదర్లు, సైంటిఫిక్‌గా వాళ్లకి అర్థమయ్యే విధానంలో వివరిస్తారుట. దాంట్లో భయపడాల్సిందేమీలేదనీకూడా చెప్తారుట. తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్తారుట.

నా కనిపించింది కన్నతల్లులం గూడా

"వయసు నవ్వులు"



ఫొటో : ఏ. వి. రంగయ్య

అట్లాంటి విషయాలు ముందుగా పిల్లలతో చర్చించలేం అని!

కానీ, ఇంట్లో అయితే పేరంటం, వేడుక అన్నీ చేసేదాన్నికదా అనిపించింది. ఒక్కపిల్ల. దానికి అన్నీ ముచ్చటగా జరిపించాలని నా కోరిక.

ఆ ఉత్తరాలు చదివిన దగ్గిర్నించీ సుధని చూడాలని మనసు ఒకటే ఆరాటపడుతోంది.

ఆ టైములో దగ్గర లేకపోయానే అని దిగులు ఆవరించింది.

నిద్రేపట్టలేదు నాకు


ఆ మర్నాడే అన్నయ్య వచ్చాడు. ఈ సంగతి వాడికి చెప్పి పట్టుపరికిణీ, ఓణీ కొనిచ్చాను వాడికి ప్రయాణంచేసి పంపించాను.

తిరిగి వచ్చిన అన్నయ్య పరికిణీ, ఓణీల కయిన బిల్లు, డబ్బులు నా చేతికిచ్చాడు.

'ఏమిటిరా' అంటే – "నా మేనగోడలికి నేను కొనివ్వాలి." అన్నాడు.

"సుధ ఇప్పుడు చాలా హేపీగా వుందే. నువ్వేం దాని గురించి దిగులుపెట్టుకోకు."

అంటూ తను తీసిన ఫొటోలు చూపించాడు.



అవి చూసి సుధని చూసినట్లే తృప్తిపడ్డాను. పరికిణీ — ఓణీలో సుధ కొత్తగా వుంది!

నేను పంపించాను కాబట్టి అవి వేసుకుంది. కళ్లల్లోకి కొత్త కాంతి వచ్చింది దానికి!

*　　*　　*

పిల్లలకి మళ్లీ సెలవులొచ్చాయి.

ఇంటికి వచ్చారు ఇద్దరూను.

రాధకి ఏడవనెల వచ్చింది.

వారానికి రెండురోజులన్నా రాధ మా ఇంటికి వచ్చేది.

పిల్లలు మాత్రం ఇక్కడో, అక్కడో రాధ దగ్గరే వుండేవారు ఎక్కువ.

నేను అప్పుడప్పుడూ వెళ్లేదాన్ని వాళ్లింటికి.

నేను వద్దన్నా వినకుండా సుధ రెండోసారి అయినప్పుడు రాధ వాళ్లింట్లో యథావిధిగా పేరంటం చేసింది.

వాళ్లు స్పెషల్‌గా పసుపుపచ్చ పూల ఫారిన్ నైలెక్స్ ఓణీ, పరికిణీ కొని ప్రెజెంట్ చేశారు పూలజడ వేసింది - రాధ సుధకి. ఎంతో వైభవంగా చేసింది అంతా.

నాకెంతో సంతోషమనిపించింది.

నా తల్లి సుధ ఎంతో అందంగావుందా రోజు అప్రయత్నంగా వాళ్ల నాన్న దీన్నిట్లా చూస్తే...? అనిపించింది.

రా గ మా లి క

అన్నయ్యెందుకో వాళ్ల నాన్న సంగతులు ఎక్కువ చెప్పడం లేదిప్పుడు. ఎందుకో ...?

ఈసారి వచ్చినప్పుడన్నా అడగాలి.

అసలు నా అంతట నేనెప్పుడూ అడగలేదు. అడగనుకూడా. ఆయన సంగతులు వాడంతటవాడే చెప్తూవుంటాడు ఎప్పుడూకూడా!

ఇదివరకు ఆయన మాట ఎత్తితే నే లేచిపోయేదాన్ని. ఇప్పుడు అట్లా చెయ్యడంలేదు. నేను. వింటున్నాను ఆయన సంగతులన్నీ.

తరవాత అన్నయ్య వచ్చి నే నడగకముందే చెప్పాడు.

"బావ మొన్ననే ఉత్తరం రాశాడు. ఆవిడకి కొంచెం నయంగా వున్నట్లు వుందిట. ఆవిడ కోరిక ప్రకారం తను కూడా ఆవిడతో ఆ దేశం వెళ్లివద్దామని అనుకుంటున్నానని రాశాడు."

నా అంతరాంతరాలలో ఈయన మళ్లీ ఆవిడతో వెళ్లిపోతారంటే కలకలం మొదలయింది.

నాలో ఎక్కడో నాకే తెలియకుండా మినుకు మినుకు మంటున్న ఆశాదీపం కొడిగట్టిపోయింది. నా భవిష్యత్తంతా కొత్తగా అంధకారం అలుముకున్నట్లయింది.

వయసు వస్తున్న సుధ ... ఊహ వస్తున్న మధు. వీళ్లకింక తండ్రి ప్రేమ కరువైపోతుందా? ఈమాత్రమన్నా నోచుకోకుండాపోతారా — వీళ్లు?

నా ఆలోచనలతో నేనుండగానే అన్నయ్య చెప్పకుపోతున్నాడు తన దోవన తను.

"ఆవిడకి ఆ దేశంలో ఎవరూ లేరుట. ఉన్న తల్లి కూడా మొన్ననే పోయిందిట. ఈవిడని స్థితిలో వంటరిగా అక్కడికి పంపించడం అంత మంచిదికాదని డాక్టర్లు చెప్పారుట. ఆవిడకి మాత్రం తన దేశంలోనే ప్రాణాలు విడవాలని పట్టుదలట. అందుకని తప్పనిసరై తనూ వెళ్లాలనుకుంటున్నాననీ ... మధుని, సుధని జాగ్రత్తగా చూసుకోమనీ — వాళ్లిద్దరూ తన కళ్లనీ ... ఆవిడ కొంచెం కోలుకోగానే వీలైతే ఇద్దరూ...లేకపోతే తను ఒక్కడైనా పిల్లలకోసం తిరిగి వచ్చేస్తాననీ ..., రాశాడు!"

నా సంగతి అసలే రాయలేదన్నమాట! హుం! ఆయన దృష్టిలో నేనెప్పుడో చచ్చిపోయాను. చచ్చినదానికోసం దిగులెందుకు? బతికున్న భార్యని దక్కించుకోవాలని తాపత్రయపడుతున్నారు. అవును. తప్పేముంది?

నా కళ్లనీళ్లు జలజలా రాలాయి. నేను వాటిని తుడుచుకోలేదు.

అది అన్నయ్య చూశాడు.

"బాధపడుతున్నావా మరిజా? నీ బాధ నా కర్థం అయిందమ్మా! కానీ చూడు. మనం మానవత్వమున్న మనుషులుగా ఆలోచించాలి. ఆవిడ తనవాళ్లనీ, తన దేశాన్నీ వదులుకుని ఈయనతో వచ్చింది. ఇప్పుడు కష్టపరిస్థితిలో వుంది. ఈయనకోసం ఆవిడ చేసిన వాటిముందు— ఈయన చెయ్యబోయే దెంత? ఆవిడ అవసాన కోర్కె తీర్చడం ఆయన ధర్మం. ఈ పరిస్థితిలో ఆవిణ్ని అక్కడికి వంటరిగా పంపించివేస్తే ఆవిడ ఏమవుతుంది? ఆవిడకి దిక్కెవరు? డాక్టర్లు, నర్సింగ్‌హోమ్‌లు వున్నా, మనసిచ్చే

[33 వ పేజీ చూడండి]



కృష్ణాజిల్లా గొల్లపాలెంలో తుఫాన్ బాధితులను తన మిమిక్రీ కార్యక్రమంతో ఆనందింపజేస్తున్న శ్రీ వేణుమాధవ్

సినిమా విశేషాలు

మూడు చిత్రాల్లో లత

తెలుగు చిత్రాల నిర్మాణం అధికం అవడం మూలంగా... ఆర్టిస్టుల పారితోషికం ''బంగారం ధర'' లాగా పెరిగింది.

ప్రస్తుతం తెలుగు చిత్రరాజ్యంలో రాణివాసాన్ని అనుభవిస్తున్న ''జయప్రద...జయసుధ...జయచిత్ర''గార్లు బాగా బిజీ అవడంవల్ల... ''లత''గారిపై నిర్మాతల మనసు మళ్లినట్టు తెలుస్తుంది.

పారితోషికంలో కూడా ఆమె సౌజన్యంగా ప్రవర్తిస్తున్నట్టు తెలిసింది.

ప్రస్తుతం లతకు మూడు తెలుగు చిత్రాలు వచ్చాయి. ఒక చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి, మరో చిత్రానికి బి. వి. ప్రసాద్, ఇంకో చిత్రానికి గుహనాధన్ దర్శకులు.

ఎప్పుడో తెలుగు తారాపథంలో ప్రకాశించవలసిన లత, యిప్పుడయినా ఆ స్థితిని అందుకోగల ప్రయత్నాన్ని చెయ్యగలదని ఆశిద్దాం.

మారుతిలో కృష్ణ, ప్రద

జనరంజకంగా చిత్రాలను నిర్మించే ''ఫార్ములా'' ను తెలిసిన మారుతీ కంబైన్స్ నిర్మాతలు శ్రీ ఏ. ఎల్. కుమార్, శ్రీ గోపాలకృష్ణ జూన్‌నుంచి నిర్మించనున్న స్కోప్ వర్ణచిత్రానికి కృష్ణ ... జయప్రద గార్లను ప్రధాన పాత్రధారులుగా ఎంపిక చేసినట్టు తెలసింది.

ఫిబ్రవరి యిరవైమూడున ''అల్లరి బుల్లోడు'' వర్ణచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు, దర్శకుడు శ్రీ జి. సి. శేఖర్ తెలిపారు.

మారుతీ అధినేతలకు శ్రీ శేఖర్ ప్రతిభపై ఏర్పడిన ప్రగాఢ నమ్మకం...వరుసగా మూడు చిత్రాలకు దోహదం చేశాయి.

తన చలనచిత్ర జీవితంలో ''మలుపును'' తీసుకొచ్చిన నిర్మాతలు శ్రీ కుమార్, శ్రీ గోపాలకృష్ణకు శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

మార్చి 23న దేవదాసు మళ్ళీ పుట్టాడు

దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించిన సంచలన వర్ణచిత్రం ''దేవదాసు మళ్ళీ పుట్టాడు'' మార్చి 23న విడుదల కాగలదని, నిర్మాతలలో ఒకరయిన శ్రీనివాసులు తెలిపారు.

అగ్రదర్శకుడు శ్రీ దాసరి రూపొందించిన యీ కొత్త తరహా చిత్రానికి వస్తున్న ''బిజినెస్ ఆఫర్సు'' అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నది.

శ్రీ అక్కినేని అద్భుతంగా నటించిన యీ కొత్త దేవదాసు కొత్త సంవత్సరంలో ఆర్థిక విజయాన్నేగాక, అవార్డుల ఆధిక్యాన్నికూడా ఆర్జించగలదని, చిత్రాన్ని చూచిన ప్రతి వొక్కరు అభిప్రాయపడుతున్నారు.

ఈ చిత్రానికి హీరోలు నలుగురు :

శ్రీ అక్కినేని, శ్రీ దాసరి, శ్రీమతి సావిత్రి, కుమారి వాణిశ్రీ.

ఈ చిత్రాన్ని తారకరామ విడుదల చేస్తారు.

రామకృష్ణకు మరోజన్మ

''దేవదాసు మళ్లీ పుట్టాడు'' చిత్రం నేపథ్య గాయకుడు శ్రీ రామకృష్ణకు మరో జన్మనిచ్చింది అనే చెప్పాలి.

రామకృష్ణ పని అయిపోయింది అని అందరు అనుకుంటున్న సమయంలో అగ్రదర్శకుడు శ్రీ దాసరి ''అభయ హస్తం'' యిచ్చి, అన్ని పాటలు రామకృష్ణచేత పాడించడం...నిజంగా ఆ గాయకుడికి ''మరో జన్మ'' లాంటిదే.

ఎందుకని ''మరోజన్మ'' అని పాఠకులు అడగొచ్చు. ''దేవదాసు మళ్లీ పుట్టాడు'' చిత్రంలో రామకృష్ణ చేసిన రెండరింగు నిజంగా అక్కినేని వాయిస్‌లాగా వుండడమే.

శ్రీ దాసరి చేసిన సహాయాన్ని ఎన్నటికీ మరువలేను, అన్నారు రామకృష్ణ.

శ్రీ అక్కినేని, శ్రీ చంద్రమోహన్ తరువాత డ్యాన్సు మూవ్‌మెంట్సు యివ్వగల సమర్థత శ్రీ నరసింహరాజుకు వుంది. ''అనుకరణ'' జోలికి వెళ్లక, తనకంటూ ఒక ప్రత్యేక బాణీని అనుసరిస్తున్న నరసింహరాజుకు భవిష్యత్తు ఆశాజనకంగా వుంటుంది.



'మంచి బాబాయ్'లో జయసుధ, శోభన్

కుమార్తె ఉన్నతికి తల్లి చేయూతే కారణం

ప్రేక్షక లోకాన్ని తన గ్లామరుతోనేగాక, వుత్తమ నటనతోకూడా ఆకర్షిస్తున్న యువతరం నటి జయసుధ, ఈనాడు యింతటి వున్నత స్థానాన్ని సంపాదించడానికి కారణంగా వుంటున్న వ్యక్తి ఒకరున్నారు. ఆమె ఎవరంటే...జయసుధకు జన్మనిచ్చిన తల్లి. పేరు జోగమ్మాళ్.

తన కుమార్తెను డాక్టరుగా చూడాలని తల్లి వూహించుకుంది. కానీ, లక్షలాది గుండెల్లో ప్రేమ జ్వాలను రేకెత్తించే నటి అయ్యింది, జయసుధ. ఈమె మహాపండితుడు శ్రీ నిడదవోలు వెంకట్రావు మనవరాలని చాలామందికి తెలియదేమో, మరి.

''పండంటి కాపురం''లో సుజాత (ఈనాటి జయసుధ) మొట్టమొదటిసారిగా కెమరా ముందు నటించినప్పుడు మిగతావాళ్లను మాసి జడిసిందా అంటే... ఎంతో సునాయాసంగా నటించింది అని, ఆ చిత్ర విజయానికి బాధ్యత వహించిన ఓ ముఖ్య వ్యక్తి చెప్పడం జరిగింది.

దర్శకుల నిర్వచనం

ప్రముఖ దర్శకులు శ్రీ బాలచందర్, శ్రీ దాసరి, శ్రీ విశ్వనాథ్, శ్రీ రాఘవేంద్రరావు జయసుధలోని ప్రతిభను వైవిధ్యం వున్న పాత్రల ద్వారా ప్రేక్షకులకు చవిచూపించారు.

జయసుధ జీవితాన్ని తీర్చిదిద్దడంలో ఆమె తల్లి జోగమ్మాళ్ ఎంత బాధ్యత తీసుకుంటుందో, తన కుమార్తె నటజీవిత భవిష్యత్తు బంగారుమయం కావడానికి ఆమె అంత క్రమశిక్షణను జయసుధకు నేర్పించింది...

ఒక తల్లిగానేగాక, జయసుధకు ఓ స్నేహితురాలుగా, గురువుగా, మార్గదర్శిగా ఆమె తల్లి వ్యవహరించడం...అందరికీ అబ్బే అదృష్టం కాదు.

తన కుమార్తెపై అనవసర ఆంక్షలు విధించే తత్వం జోగమ్మాళ్‌కు లేదు. జయసుధ ఆశలు... ఆశయాలే తల్లికి కూడా వుండడం గమనించదగ్గ విషయం.

నరసింహరాజు విజృంభణ

''నీడలేని ఆడది'' చిత్రం తెచ్చిన విజయం నరసింహరాజుకు పెద్ద మలుపును యివ్వలేకపోయినా, శ్రీ దాసరి చిత్రాలు ''తూర్పు... పడమర, కన్య...కుమారి'' యిమేజ్‌ను యివ్వగలిగాయి.

ఇప్పుడు నరసింహరాజు బాగా విజృంభించారు.

తొమ్మిది చిత్రాలలో ముఖ్య పాత్రధారిగా నటిస్తున్నారు.

''సింహస్వప్నం, చెప్పిందిచేస్తా, స్వర్గసీమ, భాగ్యనగర్ స్టుడియో చిత్రం, తుఫాన్‌మెయిల్'' గాక మరో నాలుగు వివిధ భాషా చిత్రాలలో నరసింహరాజు నటిస్తున్నారు.



'మాతృమూర్తి'లో జయసుధ



మైసూరు అడవులలో
రాజపుత్ర రహస్యం
జయపూర్ కోటలో సింహబలుడు

"సూపర్‌స్టార్" శ్రీ ఎన్టీఆర్ నటిస్తున్న రెండు జానపద చిత్రాలు జాన్‌కల్లా పూర్త య్యేందుకు అనుకూలంగా ఆయన తేదీలను యిచ్చినట్టు తెలిసింది.

జయలక్ష్మి మూవీస్ తలపెట్టిన జానపదానికి "రాజపుత్ర రహస్యం" అని పేరు పెట్టారు. తిరుపతి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న జానపదానికి "సింహబలుడు" అని నామకరణం చేశారు.

"రాజపుత్ర రహస్యం" చిత్రానికి శ్రీ ఎస్. డి. లాల్ దర్శకుడు, "సింహబలుడు" చిత్రానికి శ్రీ రాఘవేంద్రరావు దర్శకుడు. తొలి జానపదానికి జమున...జయప్రద నాయికలు. మలి జానపదానికి "అగ్రనటి" వాణిశ్రీ నాయిక.

మైసూర్ అడవులలో "రాజపుత్ర రహస్యం", జయపూర్ కోటలో "సింహబలుడు" చిత్రాల షూటింగు జరుగుతుంది.

రెండూ భారీ స్కోప్ వర్ణచిత్రాలే.

'ఏజెంట్ గోపి'లో జయప్రద, కృష్ణ





'మంచికి స్థానంలేదు'లో స్వర్ణ, సరిత [జయరేఖ]



'బొమ్మరిల్లు'లో శ్రీధర్, జయంతి

అమృతకు బి. వి. ప్రసాద్

నటుడు శ్రీ బాలయ్య సమర్పించు అమృత ఫిలింస్‌వారి "ప్రేమ... త్యాగము" చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడుగా ఎంపిక అయ్యారు.

ఫిబ్రవరి నుంచి షూటింగు ప్రారంభం కాగల ఈ చిత్రంలో మురళీమోహన్, బాలయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సత్యేంద్రకుమార్ ప్రధాన పాత్రధారులు.

ప్రస్తుతం రాజ్యమేలుతున్న 'జయత్రయం'లో ఒకరు నాయికగా వుండగలరని తెలిసింది.

జనవరి చివరి వారంలో శ్రీ రాజేశ్వరరావు సంగీత సారథ్యంలో రెండు పాటలు ధ్వని ముద్రణ జరిగింది. శ్రీ ఫిలింస్ విడుదల.

లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్‌లో అక్కినేని

"నిండుమనిషి" చిత్రంపై ప్రేక్షకుల అభిప్రాయాన్ని సేకరించడానికై విజయవాడ విచ్చేసిన లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్ నిర్మాతలు, తమ తదుపరి చిత్రాన్ని శ్రీ అక్కినేనితో నిర్మించగల అవకాశాన్ని వెల్లడించారు.

"ఇట్ విల్ బి ఏ రొమాంటిక్ థ్రిల్లర్," అన్నారు శ్రీ విజయకుమార్.

చిత్రానికి అవుట్ డోర్ పని అధికంగా వున్నదని, సగభాగానికిపైగా సుందర ప్రదేశాలలో చిత్రీకరించవలసివస్తుందని, నిర్మాత అనురాధాదేవి గారు తెలిపారు.

శ్రీ నాగేశ్వరరావు కథను విని ... ఆయనిచ్చే తేదీలనుబట్టి చిత్ర నిర్మాణం జరుగుతుందని, శ్రీమతి కృష్ణవేణి చెప్పారు.



'వల్ మోహనరంగ'లో దీప

సత్య చిత్రకు కృష్ణ నాయకుడు

"అడవిరాముడు" స్కోప్ వర్ణ చిత్రాన్ని నిర్మించి, అనూహ్య విజయాన్ని ఆర్జించిన మనమున్న నిర్మాతద్వయం శ్రీ సత్యనారాయణ... సూర్యనారాయణగార్లు యీ తూరి తలపెట్టిన రంగుల చిత్రానికి "కృష్ణ"ను నాయకుడుగా ఎంపికచేసినట్లు తెలిసింది

"స్వప్నసుందరి" జయప్రద నాయికగా నటిస్తున్న సత్య చిత్రకు, యీసారి దర్శకత్వం నిర్వహిస్తున్నది ఎవరో తెలుసా? శ్రీ పి. సాంబశివ రావు.

సాంకేతికవర్గం ... "అడవిరాముడు" చిత్రానికి పని చేసిన అందరూ.

విచిత్ర జీవితంలో కొత్తరకం స్టెప్స్

శ్రీ ఉమాలక్ష్మి కంబైన్స్ హిందీ చిత్రం "దాగ్" ఆధారంగా, శ్రీ వి. మధుసూదనరావు చిత్రీకరణలో ప్రారంభించిన "విచిత్ర జీవితం" వర్ణ చిత్రం, ఊటీ పాటలతో పూర్తయినట్లు, నిర్మాతల్లో ఒకరైన భట్ తెలిపారు

శ్రీమతి పద్మాక్షి, పుష్పాభట్ నిర్మించిన "విచిత్ర జీవితం" చిత్రంలో, అక్కినేని కొత్తతరహా నాట్యకౌశలాన్ని ప్రదర్శించినట్లు, ఊటీ పాటలను చూచినవాళ్లు చెప్పారు.

విజయజంట

జంటగా నటించిన చిత్రాలలో 90 శాతం విజయాన్ని చవిచూచిన అక్కినేని ... వాణిశ్రీగార్లు "విచిత్ర జీవితం" చిత్రాన్ని కూడా "విజయ జంట" అని సార్థకం చేసుకుంటారని పలువురి అభిప్రాయం.

సినిమా

మంచి మనిషికి వచ్చిన మంచి రోజులు

"మంచి మనిషి" ఎవరో పాఠకులకు తెలియదా? ప్రజలకు ఎప్పుడు ఏ రూపంలో ఆపద సంభవించినా, "నేను వున్నాను" అని ముందుకొచ్చే చిత్ర నాయకుణ్ని మంచి మనిషి అనడం సమంజసమేగా!

ఆదుర్తి ఎంపిక చేసిన "తేనెమనసులు" చిత్ర నాయకుడు యిప్పుడు అనుభవిస్తున్న అంతస్తు... కృషితో ఆర్జించినదే.

కృష్ణగారి నటజీవితానికి రెండుసార్లు అవాంతరం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని... ప్రజల ఆదరణపై నమ్మకం వుంచి, తన స్థానాన్ని మళ్లీ గెలుచుకున్నారు. ఆయనకొచ్చిన అడ్డంకులు మరొకరికి వచ్చి వుంటే... మళ్లీ పుంజుకోగలరా?

నెంబర్ రెండు!

ఇప్పుడు కృష్ణగారిని "నెంబర్ టూ"గా పేర్కొనవచ్చు.

అగ్రనటులు "శ్రీ నాగేశ్వరరావు, శ్రీ రామారావు" నెంబర్ వన్‌గా, కృష్ణగారిని నెంబర్ టూగా ప్రేక్షకులు నిర్ణయించారు.


కృష్ణగారు "అల్లూరి సీతారామరాజు"గా విజృంభించినప్పుడు... ఆయనకు ప్రజలు యిచ్చిన సద్భావాన్ని యిప్పుడు మళ్లీ యిస్తున్నారు. ఇకపై కృష్ణగారి స్థానాన్ని మరో అర్ధ దశాబ్దం వరకు ఎవరు ఆక్రమించగలరు?

నెలకొక చిత్రం చొప్పున విడుదల కానున్న ఆయన చిత్రాలు నిర్మాతలకు ఆర్థిక విజయాన్ని, ప్రేక్షకులకు మానసోల్లాసాన్ని కలిగించగలవు.

కొత్తగా అంగీకరించిన చిత్రాలు

మారుతీ కంబైన్స్‌వారి "అల్లరి బుల్లోడు" ఫిబ్రవరి 23న, మార్చి 15న "వల్ మోహనరంగ" విడుదల అవుతాయి. ఈ రెండింటి తరువాత "అన్నదమ్ముల సవాల్", "ఏజెంట్ గోపీ",

'దేవుడున్నాడు జాగ్రత్త'లో రంగనాథ్, సుచిత్ర





'సీతామాలక్ష్మి'లో రామేశ్వరి

"చెప్పించి చేస్తా", "ముగ్గురు ముగ్గురే" చిత్రాలు విడుదల అవుతాయి.

కొత్త చిత్రాలకు "మే" నుంచి ఆయన తేదీలను యిచ్చారు. సత్యచిత్రవారి స్కోప్ వర్ణ చిత్రం, త్రిమూర్తి ప్రొడక్షన్స్ స్కోప్ వర్ణచిత్రం, విష్ణుప్రియ ఆర్ట్ పిక్చర్స్ వర్ణచిత్రం, సురేంద్ర ఆర్ట్ పిక్చర్స్. (ఇవన్నీ సెప్టెంబరుకు పూర్తి కాగలవు).

అక్టోబర్.. నవంబర్ మాసాలలో పద్మాలయా సంస్థ నిర్మించే స్కోప్ వర్ణ చిత్రానికి కృష్ణ పని చేస్తారని తెలుస్తోంది. [కాల్‌షీట్లు కుదరకయిటే వల ఒక నవలా చిత్రాన్ని కృష్ణగారువదిలేశారట].

హిందీలో ఆలుమగలు

ప్రసాద్‌ఆర్ట్ పిక్చర్స్ "ఆలుమగలు" చిత్రాన్ని హిందీలో భారీ తారాగణంతో. నిర్మించ గలరని తెలిసింది.

శ్రీ పల్లవీ ఫిలింస్ "యమగోల" చిత్రాన్ని హిందీలో ప్రముఖ తారాగణంతో తలపెట్టగలరని తెలిసింది.

విజయాపిక్చర్స్ శ్రీ దాసరి దర్శకత్వంలో "స్వర్గ్...నరక్"తోబాటు మరో హిందీ చిత్రాన్ని నిర్మించదలచినట్లు తెలిసింది.

"రంభ ... ఊర్వశి ... మేనక" చిత్రాన్ని, "మన్మథలీల" చిత్రాన్ని హిందీలో నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది.

—శ్రీనివాస్ ★

☸ జి. వి. జి. పేజీ ☸

తెరపై చుంబనాలు

ఒక సినీ రచయిత ఆదరాబాదరాగా టాక్సీ స్టాండ్‌కేసి వెళ్తూంటే, మరో రచయిత తారసిల్లి, "ఎక్కడికి అంత హడావిడిగా వెళ్తున్నావు ?" అని అడిగాడు. ఫలానా నిర్మాత దగ్గర్నించి రావలసిన చిన్న బాకీ కోసం వెళ్తున్నానంటూ, "స్క్రిప్టు ఎప్పుడో పూర్తిచేసి యిచ్చేశాను. బాలెన్సు ఓ ఐదొందలు రావాలి" అన్నాడు మొదటి రచయిత. "ఇక ఆయన యిచ్చినట్లే. స్క్రిప్టు ముగించేలోగానే నువ్వు వసూలు చేసుకోవాలేగాని, స్క్రిప్టు పూర్తిచేసి యిచ్చాక ఆయన దగ్గర్నించి నీకు పైసా అయినా రాదు" అన్నాడు రెండో రచయిత. "దానికో ప్లాన్ వేసుకునే బయలుదేరుతున్నాను. కొత్త సెన్సార్ రూల్స్ సవరణ దృష్ట్యా ఆయన చిత్రంలో ఒకచోట హీరోయిన్ పెదవులను హీరో చుంబించే దృశ్యమొకటి కథానుగుణంగా జొప్పించడానికి వీలవుతుందని యిప్పుడే నా మెదడులో మెదిలిందని చెప్తే చాలు – వెంటనే ఆయన ఎగిరి గంతేస్తూ, నా కివ్వవలసిన బాకీకన్నా ఎక్కువగా యిచ్చి మరీ, స్క్రిప్టులో ఆ దృశ్యం జొప్పించి తీసుకురమ్మంటాడు – నువ్వే చూస్తావుగా ?" అన్నాడు మొదటి రచయిత.

"కనకాంబర" అనే కన్నడ చిత్రంలో నాయిక తాళ్ళూరి రామేశ్వరి అధరాలను నాయకుడు గిరీశ్‌కర్నాడ్ చుంబించడం కథానుగుణంగా ఉన్నందున ఆ దృశ్యం అనుమతించబడిందంటూ యిటీవల మద్రాసులో కేంద్ర సమాచార శాఖామాత్యులు శ్రీ ఎల్. కె. అద్వానీ సెన్సార్‌షిప్ నూతన నియమావళి గురించి వెల్లడి చేయడంతో చిత్ర పరిశ్రమలో కాస్త సంచలనం కలిగింది.

జనవరి 23న ఎ. వి. ఎం. స్టూడియోలో... "అందరూ సెట్‌లోంచి బయటకు వెళ్లిపోండి" అని కేకేశారెవరో. "చట్టం ఎన్‌క్లైయిల్" అనే ఆ తమిళ చిత్రం సెట్‌లో హీరో కమలహాసన్, కేథరిన్ అనే ఫ్రెంచ్ వనిత, డైరెక్టర్ టి ఎన్. బాలు, ఛాయాగ్రాహకుడు విశ్వనాథ్‌రాయ్ తప్ప ఇంకెవ్వరూ లేరు "స్టార్ట్!" అన్నాడు డైరెక్టరు. కేథరిన్‌ను కమలహాసన్ గాఢంగా కౌగిలించుకొని, ఆమె పెదవులపై ముద్దు పెట్టుకున్నాడు "ఓ–కే!" అన్నాడు డైరెక్టరు. మరో టేక్ తీయనవసరంలేకుండానే మొదటి షాటే ఓ–కే అయింది. హీరో ఉన్నత విద్యాభ్యాసానికి విదేశానికి వెళ్లినప్పుడు అక్కడా విదేశీ వనితను వివాహమాడి, వెంటబెట్టుకు వచ్చేస్తాడట. కథ దృష్ట్యా యిది అవసరమట !





'దూడూ బసవన్న'లో దీప


'బంగారు గుడి'లో పద్మప్రియ

ఈ విషయం, ఆ పాత్రధారులు చుంబించే ఫోటో ప్రచురించిన ఓ తమిళ దినపత్రికను చూసిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. ఆర్. "ఇది మన సంస్కృతికే తీరని అవమానం. ప్రభుత్వమే నిరసనకు పూనుకుంటుంది. సెన్సార్ కత్తెరనించి అటువంటి దృశ్యం తప్పించుకొని థియేటర్‌లోని తెరదాకా వస్తే ప్రజలే అలజడి లేవదీస్తారు. ఆక్షేపణను తెలియజేసే వారి ఉద్యమాన్ని నేనే థియేటర్లదాకా నడిపిస్తాను," అంటూ తన అసమ్మతిని ఆవేశంతో తెలియజేశారు.

మన దేశానికి అనాదికాలం నుంచీ ఒక విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయం వున్నట్లే – మన చలనచిత్రాలకూ మన దేశంలోనే కాక యితర దేశాలలో కూడా ఒక అపూర్వమైన స్థానం వుంది. మన చిత్రపరిశ్రమ భవిష్యత్తులో ఇతోధికంగా ప్రగతిని సాధించగలదన్న ఆశాభావం ఏర్పడుతూన్న ఈ తరుణంలో, ఇలా అసందర్భంగా కనిపించనంతవరకూ మన చిత్రాల్లో ముద్దులు, నగ్నదృశ్యాలు అనుమతించడానికి వీలుగా పాత సెన్సారింగ్ సూత్రాలను కొంతవరకు సడలించడం అవాంఛనీయమైనదని పలువురి అభిప్రాయం.

దీని ప్రభావం మన చలనచిత్రాలపై ఎలా వుంటుందన్న సందేహం ఎవరికైనా కలగక మానదు. నిర్మాతలందరూ యిదొక గురుతర బాధ్యతగా భావించాలి. ప్రభుత్వం ఈవిధంగా ఇచ్చే స్వేచ్ఛను ఎంతో జాగ్రత్తగా, మెళకువతో వినియోగించుకోవాలి. అలా జరగనిపక్షంలో మన చిత్రాల్లో ఇంతకాలంగా కొంతవరకు కాపాడబడుతూన్న ప్రమాణాలు ఒక్కుమ్మడిగా పతనం చెందవచ్చు.

'ఒక పూరికథ'లో నారాయణరావు



'స్వర్గసీమ'లో ప్రభ →



'అన్నదమ్ముల సవాల్'లో హలం ↓



కన్నతండ్రి ఆవేదన

తననెవరో అనుసరిస్తున్నారని పసిగట్టిన సత్యం హఠాత్తుగా ఆగి, "ఆ దుర్మార్గులు పంపిన మనిషివి అయితే వెనకనుంచే వెళ్ళిపో—బతికి పోతావ్. లేదా—చచ్చిపోతావ్!" అని హెచ్చరించాడు. "అపార్థం చేసుకోకండి. నేనూ వాళ్ళ శత్రువునే. మీతో చెయ్యి కలపాల్సి వచ్చాను... ఆస్తి కోసం నా పాత్ర వాడు పటిస్తున్నాడు" అన్నాడు మోహన్. "ఓహో! జానకమ్మగారి బిడ్డవు నువ్వేనన్నమాట. ఐతే, నిన్ను నమ్ముతున్నాను. కాని, నువ్వేం చేయగలవు? ఆ రాక్షసుడి చేతుల్లో బలైపోయిన నా బిడ్డ కన్నెరికాన్ని తిరిగి తెచ్చివ్వగలవా? మరుక్షణంలో పెండ్లి పందిరికి చేరవలసిన నా బిడ్డ శీలం పోయిన క్షణంలోనే పిచ్చిదైపోయింది. ఆమెకు మనస్థిమితాన్ని ప్రసాదించగలవా? చెప్పు, బాబూ! నువ్వు నాకేం సహాయం చేయగలవో చెప్పు" అని భోరున విలపించాడు సత్యం. మోహన్‌గా కృష్ణ, సత్యంగా రావు గోపాలరావు పాల్గొన్న "ఛల్ మోహనరంగ" చిత్రం మార్చి 15న విడుదల. బి. భాస్కర్ దర్శకత్వంలో పి. త్రినాధరావు నిర్మించే ఈ వర్ణ చిత్రంలో యింకా గుమ్మడి, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, ముక్కామల, దీప, జానకి, సరోజ యితర పాత్రధారులు. గోపి మాటలు, శంకర్ సంగీతం, పుష్పాల గోపాలకృష్ణ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం నిర్వహించారు.



'విచిత్ర జీవితం'లో
జగ్గయ్య, గుమ్మడి,
అక్కినేని, జయసుధ

శ్రీ తారకరామా షో హౌస్

హైదరాబాద్‌లోని కాచిగూడా నాలుగురోడ్ల కూడలివద్ద ఎన్.టి.ఆర్. నిర్మించిన "శ్రీ తారక రామా షో హౌస్" మార్చి 15న "అక్బర్—సలీమ్—అనార్కలి" చిత్రప్రదర్శనతో ప్రారంభింప బడుతుంది.

రామకృష్ణులు ముహూర్తోత్సవం

ఎన్.టి.ఆర్, ఎ.ఎన్.ఆర్ లతో దర్శక నిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్ సారథ్యంలో అన్నపూర్ణా స్టూడియోస్ అండ్ జగపతి ఆర్ట్ పిక్చర్స్ నిర్మించే "రామకృష్ణులు" సినిమాస్కోప్ వర్ణచిత్రానికి జనవరి 20 మధ్యాహ్నం ప్రారంభోత్సవం వైభవోపేతంగా జరిగింది. జయసుధ, జయప్రద, అంజలీదేవి, మమత, పుష్పలత, జగ్గయ్య, గుమ్మడి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, మోహన్‌బాబు, ధూళిపాళ, శరత్‌బాబు నటవర్గం. గుహనాథన్ కథ, ఎం. వి. ఎల్. నరసింహారావు సంభాషణలు, ఆత్రేయ పాటలు, మహదేవన్ సంగీతం, ఎస్. కృష్ణారావు శిల్పం, హీరాలాల్ నృత్యాలు, సంజీవి కూర్పు తెర వెనుక హంగులు.

ఎఫ్. డి. సి. పునర్వ్యవస్థీకరణ

రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ పునర్వ్యవస్థీకరించిన ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు మాతనాధ్యక్షులుగా శాసనసభ్యులు—విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ చేగొండి హరిబాబు, కొత్త మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీమతి రాజ్యంసిన్హా పదవులు స్వీకరించారు.

జి. ఏ. జి. పేజీ

ఎవరికోసం ఈలలు ?

చంద్రం గబగబా వరండాలోకి వచ్చి ఈల వేశాడు మేడమీద నుంచి లాయర్ భార్య తొంగి చూసింది. చంద్రం మళ్ళీ విజిల్ వేశాడు. లాయర్ కూడా వచ్చి తొంగిచూస్తూ, "ఏమిటే! రోజూ ఇదే వేళకు కిందనుంచి ఈలలు వినిపిస్తూంటాయ్. నువ్వేమో డ్యూటీలాగా పరుగెత్తుకొస్తుంటావ్ ... అంటే ... అంటే ... ఇదేం నాకు పోటీ కాదుకదా ?" అన్నాడు. "శివ శివా! ఈ వయస్సులోనా నామీద మీకు ఈ అనుమానం ? అసలు ఈ ఈలలూ, గోలలూ ఎవరికోసమో ఏమిటో ఇప్పుడు తెలిసింది. మీ అన్నగారి అందాల కూతురు లేదూ - గౌరి. దానికోసం. తల్లీ తండ్రీ లేనిది కదా అని ఇంట్లో తెచ్చిపెట్టారు. అది ఇట్లా తయారైంది. దీన్ని చూసి నా యిద్దరు కూతుళ్ళూ ఎక్కడ చెడిపోతారో అని ఏడవలేక చస్తున్నా. ఇక ఊరుకోను. దీని తిరుగుళ్ళూ గిరుగుళ్ళూ బంద్ చేస్తాను. కాళ్ళు విరగ్గొట్టి, గదిలో పారేస్తాను," అంది లాయర్ భార్య "విచిత్ర జీవితం" వర్ణ చిత్రంలో. వి. మధుసూదనరావు దర్శకత్వంలో నిడమర్తి పద్మాక్షి, పుష్పాభట్ నిర్మించే యీ చిత్రంలో ఎ. ఎన్. ఆర్., వాణిశ్రీ, జయసుధ, రమాప్రభ, జగ్గయ్య, గుమ్మడి, నాగభూషణం, మోహన్‌బాబు, ధూళిపాళ, కాకరాల, రామశర్మ మున్నగువారు పాత్రధారులు. బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణం గల ఈ చిత్రానికి ఇటీవల ఎ. ఎన్. ఆర్., వాణిశ్రీలతో ఊటీలో కొన్ని ప్రణయ సన్నివేశాలను మనోహరంగా చిత్రీకరించడంతో షూటింగ్ ముగిసినట్లే.

భయంకరమైన రహస్యం

"సీతా! ఉత్తముడైన నా తమ్ముడు తాగుబోతుగా మారి నాకు కనిపించినప్పుడే అనుమానించాను. నవ్వుతూ ఉండే నా తమ్ముడు దిగులుగా ఉంటున్నాడు. మన్యూ ఏదో పోగొట్టుకున్న దానిలా ఉంటున్నావ్. మీరిద్దరూ ఏదో ఒక భయంకరమైన రహస్యాన్ని దాస్తున్నట్టు గ్రహించాను. అది తెలుసుకోవాలనే ఆరాటంలో నిన్ను అనుమానిస్తున్నట్టు నటించి, అభాండాలువేసి, నిన్ను అవమానించాను. ప్రకాష్ నీకు బిడ్డలాంటివాడు. నిష్కళంకమైన పవిత్రమైన నిన్ను నేను అనుమానిస్తానా? క్షమించావని ఒక్కమాట అను సీతా!" అని రాము అంటే, "అంత మాటనకండి. మీకీ విషయం తెలియకుండా ఇంతకాలం దాచినందుకు మీరే నన్ను క్షమించాలండి," అంది సీత విలపిస్తూ. సీతారాములుగా విజయనిర్మల, సత్యనారాయణ నటించిన ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "సూర్యచంద్రులు" చిత్రానికి కథకుడు గుహనాథన్ దర్శకుడు, కె. రాఘవ నిర్మాత.

కాదుసుమా — కథ

బి. ఎన్. నారాయణ దర్శకత్వంలో శ్రీ శ్రీనివాస పద్మావతీ ఫిలిమ్స్ నిర్మించే "కాదుసుమా — కథ" వర్ణ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో మార్చి 6న ప్రారంభమౌతుంది. మురళీమోహన్, నరసింహరాజు, ఈశ్వరరావు, రూప మున్నగువారు పాల్గొంటారు. యండమూరి వీరేంద్రనాథ్ రచన, పి. ఎస్. ప్రకాష్ ఛాయ, ఎం. బి. శ్రీనివాస్ సంగీతంతో బి. రామచంద్రరావు, రాజా సుబ్బారాయుడు నిర్మించే యీ చిత్రానికి ఫిబ్రవరిలో పాటలన్నీ రికార్డ్ చేయబడతాయి.

సత్యచిత్రవారి కొత్తచిత్రం

"కృష్ణ, జయప్రదలతో మా 4వ చిత్రాన్ని పి. సాంబశివరావు దర్శకత్వంలో మే 11 నించి ప్రారంభిస్తున్నాం," అని తెలియజేశారు సత్యచిత్ర అధినేతలు సత్యనారాయణ, సూర్యనారాయణ. వీరి "అడవిరాముడు" సినిమాస్కోప్ వర్ణచిత్రం 32 కేంద్రాలలో శతదినోత్సవం, 16 కేంద్రాలలో ద్విశతదినోత్సవం జరుపుకొని విజయవాడ, విశాఖపట్టణం, హైదరాబాద్ నగరాలలో 41 వారాలు దాటి ప్రదర్శింపబడుతూ చరిత్రను సృష్టించిన విషయం సర్వవిదితమే.

విదేశాలకు మరోచిత్రం

కృష్ణ నటించిన "కురుక్షేత్రం" సినిమాస్కోప్ వర్ణచిత్రాన్ని ఫిల్మోత్సవ్ 78కి విచ్చేసిన రుమేనియా ఫిలిమ్ మార్కెటింగ్ ప్రతినిధులు తమ దేశంలో ప్రదర్శించేందుకు కొనుగోలు చేశారు.

విదేశాలకు మరికొన్ని తెలుగు చిత్రాలు

అన్ని భాషల చిత్రాలకన్నా కన్నడ చిత్రాలు విదేశీయులను ఎక్కువగా ఆకర్షించాయి. రుమేనియా కొన్న ఆరు భారతీయ చిత్రాలలో 'సిరిసిరిమువ్వ' ఒకటి. బల్గేరియా, ఇటలీ, హంగెరి, ఇండొనేషియా, టర్కీలలో జరగబోయే భారతీయ చలనచిత్రోత్సవాలకు "ఊరుమ్మడి బతుకులు" చిత్రం పంపబడుతుంది.

తారల వివాహాలు

అపర్ణకు హైదరాబాద్‌లోని పారిశ్రామికవేత్త కరుణాకర్‌తో మార్చి మాసంలో వివాహం జరుగనున్నది. బ్రాహ్మణ వనిత శ్రీవిద్యకు మలయాళ చిత్ర నిర్మాత జార్జ్ థామస్‌తో జనవరి 13న బొంబాయిలో వివాహం జరిగింది. ఈ మతాంతర వివాహానికి శ్రీవిద్య తల్లి, విఖ్యాత గాయని ఎం. ఎల్. వసంతకుమారి తొలుత అభ్యంతరం చెప్పినా — కుమార్తె భల్లూకం పట్టువల్ల వివాహానికి హాజరవక తప్పలేదు.

కొత్త చిత్రాల పేర్లు

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఏకామ్రేశ్వరరావు నిర్మించే దేవేంద్ర ఆర్ట్ పిక్చర్స్ చిత్రం పేరు "గమ్మత్తు గూఢచారులు". పి. సాంబశివరావు దర్శకత్వంలో ప్రఖ్యాత ఛాయాగ్రాహకుడు వి. ఎస్. ఆర్ స్వామి నిర్మించే శ్రీ అపర్ణా మూవీస్ చిత్రం పేరు "కలియుగ సీత". శ్యామ్ ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ పేరిట వెంకటేశ్వరరావుని దర్శకునిగా పరిచయం చేసే మాగంటి రవీంద్రనాథ చౌదరి నిర్మించిన విజయబాపినీడు చిత్రం పేరు "బొమ్మరిల్లు". ★



'ఎత్తుకు పై ఎత్తు'లో శ్రీప్రియ



'తుఫాన్ మెయిల్'లో మంజుల

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఎస్ ఎన్. - బెల్లూరు

పరుగెత్తి పాలు త్రాగే కంటే నిలబడి నీళ్ళు త్రాగడమే మేలు అన్న సామెత కష్టపడి వున్నత స్థాయికి వెళ్ళేకంటే - ఉన్నత స్థాయిలో వుండడం మేలు అనే విషయాన్ని నిర్వచిస్తుందంటాను. మీరేమంటారు ?

★ నిర్వచనంలో స్మాల్ లూప్ అంటాను! ఉన్నతస్థాయికి—వెళ్ళక అక్కడ వుండడం ఎలా సాధ్యం ?!

జి వి ఆర్. - హైదరాబాదు

తెలివి మీ సొత్తు కాదు, గ్రహించండి

★ చిత్తం... తెలివి మాటకారితనం తెలివి కలవారి చిటికిన వేలి వుంగరం అని తెలియదా ?! నా వేలిని మెరిసేదదే కద !

ఇ. బి కె - బొకారో స్టీల్‌సిటి

స్త్రీ వేశ్యగా మారడానికి కారణం ?

★ ఒకటేమిటి ? కర్ణుడి చావుకిలాగా కారణాలు అనేకం - అందులో ముఖ్యమైంది — అవసరం

ఎన్. ఎల్. - అంగలూరు

ముత్యమంతా పసుపు ముఖమంత ఛాయి ముత్తయిదు కుంకుమా బ్రతుకంత చాయ పాట వింటున్నప్పుడు మీరు ఎలాంటి అనుభూతి పొందుతారు ?

★ చక్కని పాట; సిగ్గుపడక్కరలేకుండా, పక్కన ఎవరేనా మనం వింటున్నట్టు చూస్తున్నారేమోనన్న భయం లేకుండా వినదగ్గ పాట వింటున్న అనుభూతి కల్గుతుంది.

ప్రతాప్‌సింగ్ — నంద్యాల

నేను వేరే కులం అమ్మాయిని ప్రేమించాను మేము పెండ్లి చేసుకొంటే — మాది, మా పిల్లలది స్థానం ఎలా వుంటుంది ?

★ మీ పిల్లలకీ మీ రిచ్చుకున్న స్వేచ్ఛను యిచ్చే పక్షంలో ఏ బాధా వుండదు కాని ఇటువంటి వివాహాలు చేసుకున్న తల్లితండ్రులే — తమ పిల్లలకి 'నా కులం వాడికే' అంటే నా కులం వాడికే యివ్వాలన్న పట్టింపులు తలెత్తడంవల్ల — బాధలు పడ్డం చూస్తుంటాం తమకి అడ్డురాని కులాంతర వివాహం తమ పిల్లలకి అడ్డు వస్తుందని అనుకోకూడదు.

ఎమ్. ఎన్ ఆర్ - గుండిగోపాల్‌రావుపేట

నాలాంటి సామాన్య పాఠకుడికి మీకు తేడా ఏమిటి ?

★ ఏంలేదు !

ఎమ్. డి. కోరాపుట్

రేపు అనేది లేకపోతే ?

★ ఈనాడే బ్రతికేయాలని తాపత్రయపడి చస్తాం.

కె. ఆర్. బి; కె. ఎస్; కె జె. కె;
ఎమ్. కె. పి. — కాజూరు

దేవదాను మళ్ళీ పుడితే శరత్‌బాబుకి కోపం రాదా ?

★ ఇంక శరత్ దేవదాను వుండడనేగా మా నమ్మకం !

ప్రసాద్ — మాళ్ళూరుపేట

ఆడవాళ్ళ హక్కులను గురించి సినిమాతీస్తే మీ ఆడవాళ్ళు కూడా చూడరు — ఎందుకంటారు?

★ ఆ చూపించేది స్త్రీ జాతి కోరేది కాదు కనుక !

ఆడదీ — ఒక మనిషీ అని మీరో సినిమా తీయకూడదూ ?

★ ఆడది దొరుకుతుంది. మనిషి నెక్కడ నుంచి తేను ?!

ఎస్. సి. ఎమ్. — వీరఘట్టం

ఆడదాని మనస్తత్వానికి మగవాని మనస్తత్వానికి తేడా ఏమిటో వివరంగా చెప్తారా ?

★ ఆడది మనస్సుతోటీ మగవాడు కారణంతోటీ ప్రవర్తిస్తాడు.

ఎస్. కె. — అనంతపురం

మీరు ఆడవారికే యెక్కువ ప్రాధాన్యం యిస్తూవుంటారే వారి కెలాంటి స్థానం యిస్తే మీకు తృప్తి కలుగుతుంది ?

★ మీతో సమానంగా చూడండి. సృష్టికి కర్త, జన్మనిచ్చినదీ, సాకిపెంచేదీ కనుక కాస్త ఎక్కువగా చూడండి. ఆడదీ, అనురాగవతీ ఆప్యాయత కోరేదీ కనుక షివలరస్‌గా చూడండి. అంతే !

ఎన్ ఎల్. — అంగలూరు

ఒక మనిషి ఎన్నో మంచి పనులు చేస్తేగాని ఆ మనిషిని మంచివాడుగా గుర్తించదు సమాజం. అదే అతను తెలియక చిన్న తప్పు చేస్తే వెంటనే వేలెత్తి చూపిస్తుంది సమాజం. ఎందుకని ?

★ మంచివాడు మంచివాడుగానే వుండాలని కోరడం ఎంత సహజమో, మంచివాడి పతనం అంత బాధపెట్టడం — సహజం. ఎత్తుకి దిగిన కొద్దీ క్రిందికి దిగడం చాలా స్పీడుగా జరుగుతుంది కద !

జి. ఎమ్. ఆర్. — నల్లగొండ

తెలిసి తెలియని ఆవేశంలో తప్పు చేస్తారు. పాపానికి చిహ్నంగా ఆమెలో పాప పెరుగుతుంది. మీ ఆడజాతే శంకింపుతుంది తుద కామె ప్రాణం బలి తీసుకుంటారు. తప్పెవరిది ? మగవారి మాట నమ్మి మోసపోయిన ఆమెదా ? దాని ప్రాణాన్ని బలి తీసుకున్న ఆడదానిదా ?

★ మీ బుర్ర ఎలా ఆలోచిస్తుందో — అర్థంకాడంలేదు నాకు ! తెలిసి తెలియని ఆవేశం ఏమిటి ? పాపానికి చిహ్నం ఏమిటి ? బలికొనడం ఏమిటి ? చూడండి — ప్రకృతి ఆడదానిపై పెట్టినంత బాధ్యత, భారం పురుషుని మీద పెట్టలేదు — ఎందుకో తెలుసా ? పురుషునికి బాధ్యతలు తప్పించుకు తిరగడం, స్త్రీకి బాధ్యతలు తలపై వేసుకుని తనని తాను మరచి బాధ్యతల కోసం బ్రతకడం - సహజం. సహజ ప్రవృత్తిని తెలిసో తెలియకో — తప్పినప్పుడు - ఫలితం మంచి అయినా చెడు అయినా అనుభవించక తప్పదు. ●

మనిషి దగ్గర లేకపోతే లాభమేమిటి ? ఆవిడక్కడ దిక్కులేనిదానిలాగా ప్రాణం విడిస్తే - ఇక్కడీయనకి మనశ్శాంతి వుంటుందా ?''

ఎనిమిదేళ్ళ కిందట మమ్మల్ని, పసికందులో - నన్ను నిర్దాక్షిణ్యంగా వదిలేసి వెళ్ళినప్పుడు ఆయనకి మనశ్శాంతికి భంగమే రాలేదు.

ఇవన్నీ పైకి అంటే నేను మానవత్వంలేని మనిషిని ! మనసులేని పాషాణిని ! కనికరంలేని కసాయిదాన్ని !!

నా మనసు గ్రహించాడో ఏమో అన్నయ్య ఇంక ఆ సంగతులు మాట్లాడడం మానేశాడు.

రాగమాలిక

[24 వ పేజీ తరువాయి]

కానీ, నా మనసులో అశాంతి ఎక్కువయింది.

ఈమధ్య మానేసిన స్లీపింగ్ పిల్స్ తీసుకోడం మళ్ళీ మొదలుపెట్టాను.

సుధ పేరంటంతో కలిగిన ఆనందం క్షణికానందమే అయింది నాకు.

*　　*　　*

రోజులు గడిచిపోతున్నాయి.

పిల్లలున్నా ఏమిటో ఈసారి హాయిగా వుండలేకపోతున్నాను నేను.

రెండు నెలలు గడిచాయి.

రాధకి తొమ్మిది నెలలు నిండాయి.

పండంటి కూతుర్ని కన్నది రాధ.

కానుపు చాలా సులభంగా అయింది.

రామం రాధ నొప్పులుపడుతుంటే విపరీతంగా భయపడిపోయాడు.

దేవుళ్ళందరికీ మొక్కుకున్నాడు.

''ఇదంతా నీ చలవే మంజూ ! పాపకి

సి పేరే భాయం.'' అన్నారు రాధ, రామం, వాళ్లమ్మ కూడా.

''కాదు రాధా ! నా పేరు కాదు. ఆ జగన్మాత పద్మావతీదేవి పేరు పెట్టండి.''

ముగ్గురూ ఒప్పుకున్నారు.

పెట్టింది అమ్మవారి పేరే అయినా 'మంజూ' అనే పిలుస్తామన్నారు.

బారసాల అయినాక మధు, సుధ వెళ్లిపోయారు. వాళ్ల నాన్న ఫారిన్ వెళ్లడానికి డేటు నిశ్చయమైందిట.

వెళ్లేముందు స్కూలుకే వెళ్లి పిల్లల్ని చూసి వెళ్తారట.

ఆవిడ ఆరోగ్యం ఫరవాలేదుట. అన్నయ్య ఉత్తరం రాశాడు.

మళ్లీ నా వంటరి జీవితం నాకు మొదలయింది.

సుధ, మధు కొత్త క్లాసుల్లోకి వెళ్లారుట. ఉత్తరాలు రాశారు సంతోషంగా.

19

సమశ్శత్రవ్ చమిత్రేచ తథా
మానావమానయోః
శీతోష్ణ సుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః

పొద్దున్నే గీతా పారాయణం చేస్తూ కూచున్నాను.

రాత్రంతా నిద్రలేదు. పీడకలలు. రేపే ఆయన బొంబాయి వెళ్లి ఆవిడతో ఫారిన్ వెళ్లిపోతున్నారు.

మొదటిసారి అక్కడికి వెళ్లి నాకింత అశాంతి, బాధ కొనితెచ్చారు. నా బతుకునే నాశనం చేశారు. రెండోసారి వెళ్తున్నారు. దీని ఫలితం యెట్లా వుంటుందో ? ఏముంది ? అక్కడ మంచి మంచి డాక్టర్లు వుంటారు. ఆవిడకి నయం చేయిస్తారు. ఇద్దరూ హాయిగా అక్కడే వుండిపోతారు. నన్నెప్పుడో మర్చిపోయారు. సుధ, మధులని కూడా మర్చిపోతారు.

ఈ దేశంలో వున్నారు కాబట్టి అన్నయ్య ద్వారా పిల్లల సంగతులు తెలుసుకుంటూ, పిల్లల్ని అప్పుడప్పుడూ దగ్గిర చేరుస్తూ వుండేవారు.

వాళ్లకీ నాన్నంటే ఏమిటో తెలిసింది.

ఫారిన్ వెళ్తే సంబంధ బాంధవ్యాలు తగ్గిపోతాయి. అందులో అట్లాంటి వాళ్లకైతే మరీను.

నాకూడా ఆయన ఈ దేశంలో వుంటే అదో తృప్తిగా వుండేది. నాదగ్గిర లేకపోయినా కూడా ఆయన సంగతులు తెలిసేవి. అదే చాలుననుకునేదాన్ని. ముఖ్యంగా పిల్లలు ఆయన దగ్గిర వుంటున్నారని సంతోషించేదాన్ని.

ఇంక తిరిగిరావడమనేది వుందా ? ఏమో నాకా నమ్మకం అసలులేదు.

మనసంతా శూన్యంగా వుంది.

గీతా పారాయణంలో కూడా శాంతి చిక్కడం లేదు ఇవాళ !

అన్నం తినబుద్ధెయ్యలేదు. ఏ పనీ చెయ్యబుద్ధి కాలేదు కాలేజీకి కూడా వెళ్లాలనిలేదు. సెలవు పెట్టేశాను. మనశ్శాంతి కావాలి ! ఎట్లా వస్తుంది ? ఏం చేస్తే వస్తుంది? ఎవరిస్తారు? ఎక్కడికన్నా వెళ్లా . ఇంట్లోనే వుంటే నాకు పిచ్చెక్కేట్లుంది. పిచ్చెక్కినా బావుండు !

లేచాను. బట్టలైనా మార్చుకోకుండా చెప్పులు తొడుక్కుని బయటికి వచ్చాను.

నా కాళ్లు రామం వాళ్లింటికేసి దారితీశాయి. కాసేపు పాపతో ఆడుకుంటే ఈ బాధ పోతుందేమో ననిపించింది.

రాధ పాపకి పాలు ఇస్తోంది. చేతిలో ఏదో ఉత్తరం వుంది.

రాధ ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో వుంది. కళగా—కాంతివంతంగా అందంగా వుంది. కళ్లల్లోకి సంతృప్తి, గర్వం వచ్చాయి నన్ను చూసినప్పుడు వాటిల్లో కృతజ్ఞతకూడా మెరుస్తుంది.

పాప పుట్టాక వెనకటివన్నీ మర్చిపోయింది రాధ.

''రా అక్కా ! అట్లా నిలబడిపోయావేం ? లోపలికి రా.''

''అదిగో, పాప గూడా పిలుస్తోంది !'' నవ్వుతూ పిలిచింది రాధ.

పాప బోసినవ్వులు నవ్వుకుంటోంది తనలో తనే.

అప్రయత్నంగా రాధ చేతిలోని ఉత్తరం చూశాను. సుధ చేతివ్రాత అది.

నేను చూడ్డం గమనించిన రాధ అంది — ''సుధ నాకీ మధ్య ఉత్తరాలు రాస్తోందక్కా ! మరీ పాప పుట్టాక ఎక్కువైంది. ఉత్తరంలో అంతా పాప సంగతులే ! రా కూచో. ఏం అట్లా వున్నావు ? కాలేజీకి వెళ్లలేదా ? అక్కా ! నేనొకటి చెప్పనా ? నువ్వుకూడా వచ్చి యిక్కడే వుండకూడదూ ? ఒక్కదానివీ ఎందుకు అక్కడ వుండడం ? పిల్లలు వచ్చినాక కావాలంటే అందరం అక్కడే వుందాం. నేనూ వస్తాను పాపతో. అసలు నువ్వెంత చిక్కిపోయావో తెలుసా ? నీ సంగతి నువ్వు అసలు చూసుకోవు.''

నేనేం మాట్లాడలేదు. రాధ మొహం చూస్తూ కూచున్నాను అనాసక్తంగా.

''నీకు వంట్లో బావున్నట్లులేదు. అసలు ఏమన్నా తిన్నావా పొద్దుట్నించీ ? మొహం చూడు ఎట్లా పీక్కుపోయివుందో ? రా అన్నం తిందువు గాని ! అన్నం తిని కాసేపు రెస్టు తీసుకో.''

పాపని పక్కమీద పడుకోబెట్టి, చెయ్యిపట్టి లేవదీసింది నన్ను.

రాధ వెనకాలే కలలోలాగా నడిచాను నేను. నేనేం చేస్తున్నానో నాకే తెలియకుండాపోయింది.

తనకో కంచం, నాకో కంచం పెట్టింది. ఏవేవో వడ్డించింది. ఏం పెట్టిందో నేనేం తిన్నానో నాకు గమనమేలేదు.

నాకు వున్నది ఒక్కటే ఒక ఆలోచన. ఏదైనా పెద్ద ఉపద్రవం వచ్చి ఆయన ఫారిన్ ప్రయాణం ఆగిపోవాలి ! అంతే ! !

భోజనమయ్యాక వాళ్ల బెడ్రూములో మంచంమీద వాలిపోయాను.

నిద్రపట్టేసింది.

రాధ నన్ను తట్టి లేపుతుంటే మెలకువ వచ్చింది సాయంత్రం అయిదుగంటలకి !

''అక్కా ! అన్నయ్యగారు వచ్చారు. నువ్వు వెంటనే రావాలిట. ఫోను చేశారు.'' అంది.

ముఖం కడుక్కుని కాఫీ తాగి ఇంటికి బయల్దేరాను.

అన్నయ్య సోఫాలో నుదుట చెయ్యి ఆనించుకుని కూచునివున్నాడు.

నన్ను చూస్తూనే ''వచ్చావా మంజూ !'' అని క్షణం ఆగి 'కూచో' అన్నాడు.

కూచున్నాను.

నా ముఖంకేసే చూస్తూ— ''బావ ప్రయాణం ఆగిపోయింది.'' అన్నాడు నిదానంగా.

నా మొర దేవుడు ఆలకించాడు అనిపించింది. ఏదో తెలీని సంతోషం కలిగింది.

''ఎందుకని అడగవేం ?''


''... ... ...?'' ప్రశ్నార్థకంగా చూశాను.

''ఆవిడ పోయిందిట !'' అన్నాడు.

''ఆఁ ! ...'' పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడ్డాను.

నేనాశించింది ఈ ఉపద్రవమా ? ఆవిడ పోవాలని నేను కోరుకున్నానా ? నా బుర్ర తిరిగిపోతోంది.

[ఇంకా వుంది]


విమల్ విశృత శ్రేణి
మీ సూటు కోసం కావాల్సింది మూడు
మీటర్లు అందుకోసం మేము ప్రతి ఏడాది లక్షలాది
మీటర్ల సూటింగ్స్ తయారుచేస్తున్నాం.
మరి ఎంచుకోండి మీకు నచ్చినది.
విమల్ సూటింగ్ శ్రేణిలో మీకు నచ్చేవి కోకొల్లలు.
VIMAL ®
A RELIANCE PRODUCT
సూటింగ్స్

చతురార్య సత్యములు

మానవులలో కామ క్రోధాదులైన అరిషడ్వర్గము, స్వార్థం, ద్వేషం, అహంకారం మున్నగు దుర్గుణాలు ఉండడం సహజం. అవి ఆయా సందర్భాలలో విజృంభిస్తూ కూడా ఉంటాయి. అవి విజృంభించకుండా ఉండడానికి బౌద్ధ ధర్మ గ్రంథాలతో చతురార్య సత్యములు తగినవిగా చెప్పబడినది. చతురార్య సత్యాలంటే ఉత్తమములైన నాల్గు యదార్ధ విషయాలని అర్థం. అవి— దుఃఖం, దుఃఖ కారణం, దుఃఖ నిరోధం, దుఃఖ నిరోధ మార్గం— అనేవి. వీటిని మొదట తెలుసుకొన్న తర్వాతనే మానవుడు సరియైన మార్గంలో ప్రవర్తించ గలుగుతాడు.

[1] ఈ ప్రపంచమంతా దుఃఖమయమైనది. ఏమంటే పుట్టిన ప్రాణి మరణించక తప్పదు. జీవించివున్న సమయంలో

ధర్మపథం

రోగాలు వస్తాయి. విధిగా ముసలితనంవచ్చి అవయవాలు బలహీనాలయి బాధను కలిగిస్తాయి. ఆహార విహారాదుల విషయంలోను శ్రమ, లోటు, తిరస్కృతి మొదలైనవి కలుగుతాయి. వీటి అన్నిటివల్ల యీ లోకం దుఃఖ భూయిష్ఠమని తెలుసుకోవడమే మొదటి సత్యం.

[2] దుఃఖం కలుగుతున్నది. సరే! ఆ దుఃఖం కలగడానికి కారణం ఏమిటి? కారణం లేకుండా కార్యం పుట్టదు కదా! శరీరం ఉండబట్టే ఆ దుఃఖం సంభవిస్తుంది. దానికి జన్మ కారణం. ఆ జన్మకు తృష్ణ కారణం. ఆ తృష్ణవల్లనే మానవుడు ఎన్నో కర్మలు ఆచరిస్తాడు. కర్మల వల్లనే జన్మ కలుగుతున్నది. కనుక యీ దుఃఖాలన్నిటికీ అజ్ఞానమే కారణమని గ్రహించడం రెండవ సత్యం.

[3] ఈ దుఃఖాలు కలుగకుండా ఉండేటట్లు చేసుకోవడం సాధ్యమా? అంటే సాధ్యమే అని, ఈ శరీరం ఉన్నపుడే— ఈ జన్మలోనే దుఃఖ నిరోధం సాధ్యపడగలదని తెలుసుకొనుటయే దుఃఖ నిరోధమనే మూడవ సత్యం.

[4] దుఃఖ నివారణ సాధ్యమైనప్పుడు ఆ నివారణమార్గ మేమిటి? అని యోచించి అష్టాంగ మార్గమే ఆ మార్గమని తెలుసుకోవడం నాల్గవ సత్యం. సమ్యగ్ దృష్టి మొదలైనవి అష్టాంగాలు. పయి చతురార్య సత్యాలను సమ్యగ్ దృష్టివల్ల తెలుసుకొనవచ్చును. ఈ నాలుగు సత్యములను ఎరిగినవాడు చెడ్డ కార్యాలను చెయ్యకుండా సత్కార్యాలకే ప్రయత్నం చేస్తాడు. అష్టాంగ సాధనవల్ల నిర్వాణాన్ని పొంద గలడు.

—బులుసు వేంకటరమణయ్య

అన్నాడు రెడ్డి. 'అయితే ఏమంటావ్... చందాలేమన్నా కావాలా?'......

అతను బిత్తరపోయాడు. నోట మాట రావడం లేదు. 'హర్ట్' అయినట్లు కనుపించాడు.

'ఏంపనో చెప్పక అలా కళ్లప్పగిస్తారేమండి?' రెడ్డి గదమాయించాడు.

'అబ్బే ...ఏం...ఏ... లేదండి... వస్తానండి... వుంటానండి... క్షమించండి. మిమ్మల్ని 'డిస్టర్బ్' చేసాను అతని మాటల్లో సిన్సెరిటీ నన్ను కదల్చివేసింది...

వెళ్ళిపోతున్న అతనిని కేకేసి పిల్చాను. వచ్చాడు అతని ముఖమంతా అంతటి చలిలోను చమటలు. మాకు నవ్వు వచ్చింది. కూర్చోమన్నాము. మమ్మల్ని పరిచయం చేసుకున్నాము.

'మావల్ల మీకు ఏం సహాయం కావాలి చెప్పండి. తప్పక చేస్తాము.' అన్నాను నేను

'సాధ్యపడినంతలో' సవరించాడు రెడ్డి

'నేను ప్రైవేట్‌గా బి.ఏ.కు కట్టాను సార్. మీ 'టెక్స్టుబుక్స్' నోట్సులు యిచ్చి, గైడ్‌లైన్స్ యిస్తే మీ పేరు చెప్పుకుని పాసవుతాను.' వినయంగా అంటున్న అతనిని చూస్తే మాకు జాలివేసింది

'మీ జీతం యేం చేస్తారు'? రెడ్డి అడిగాడు

అర్థంగాని సంగతి

(18వ పేజీ తరువాయి)

మా 'మామయ్యకు యిచ్చేస్తానండి.' చిన్న పిల్లాడిలా సమాధానమిచ్చాడు.

'ఎన్ని సంవత్సరాలుగా వుద్యోగం చేస్తున్నారు!'

'మూడు సంవత్సరాలుగా చేస్తున్నానండి'

'అవునూ, మీ వూరునుండి యిక్కడకు యెలా వస్తారు?'

'వడిచేవస్తానుసార్.'

'ఎంతదూరం వుంటుందండి మీ వూరు యిక్కడకు?'

'దగ్గరేనండి. నాలుగుమైళ్ళు.'

ఒళ్ళు జలదరించింది నాకు. చదువు పట్ల అతనికున్న 'జీల్'కు.

నేనన్నాను. 'స్టడీస్‌పట్ల మీ యింటరెస్టు చూస్తే ముచ్చటేస్తుంది, ఈ పూల్ చూడండి. 'టైమ్ కిల్లింగ్'కు చదువుతున్నాట్ట.'

'అవునూ, మా గురించి మీకెలా తెలుసు?' రెడ్డి అడిగాడు.

'వారానికి రెండుమార్లయినా వస్తాను సార్ లైబ్రరీకి. పుస్తకాలన్నీ చదువుతున్నానే గానీ 'ఎగ్జామ్స్' స్కోపు తెలియడంలేదు 'లైబ్రరి' లో వున్నప్పుడలా, 'విండో' లోంచి సుర్యాస్తమయం చూడటం అలవాటైపోయింది చూచినప్పుడల్లా మీరు కనిపించే వారు. మీరు నన్ను చూచి వుండరు. మీరు లైబ్రరీకి ఆదివారాలు వస్తారు మిమ్మల్ని, మీరు 'రెఫర్' చేసే పుస్తకాలు గమనించే వాడిని. మీతో 'స్నేహం' చేయాలన్న బలీయమైన కోరిక యీరోజు యిక్కడికి వచ్చేట్లు చేసింది.

రెడ్డి పొంగిపోయాడు. 'మీకేమి కావాలో అడగండి తప్పక యిస్తాము. మీరు వస్తూంటే మేమూ చదువుతామేమో. మాకూ చదువు వస్తుందేమో. మన స్నేహాన్ని 'టీ'తో సెలబ్రేట్ చేసుకుందాం. పదండి క్యాంటీనుకు, అంటూ లేచాడు.

అలా ప్రారంభమైంది మా స్నేహం. 'సుబ్రమణ్యం' తఱచూ మా రూముకు వచ్చేవాడు. త్వరలోనే మాకర్థం అయింది 'సుబ్రమణ్యం' నిండుకుండ సామెత లాటి వాడని. చూచేందుకు 'వెంగళప్ప'లా వుంటాడనుకున్న మేము అతని 'నాలెడ్జి' చూసి బిత్తరపోయాము. చదువుపట్ల అతనికున్న శ్రద్ధ, పట్టుదల మమ్మల్నీ పుస్తకాలు తెరిచేట్లు చేసింది. మాకు తెలియని విషయాలు, అర్థంకాని పాఠాలు అతని దగ్గర చెప్పించుకొనే వాళ్ళం. మొట్ట

మొదట్లో రాత్రి పన్నెండు గంటల వరకూ చదువుకుని అలాగే నడచి వెళ్లేవాడు. మాకు కష్టం వేసేది. తరువాత ఎంతో ప్రాధేయపడ్డాక 'ఆదివారాలు' మా అతిథిగా వుండేవాడు. అతని పద్ధతులను మార్చాలని యెంతో ప్రయత్నించాము. అతను మారకపోగా మేమే చాల మటుకు మా అల వాట్లు మార్చుకున్నాం అతని కోసం. మా చేత ఎన్నో దురలవాట్లు మానిపించాడు. మా జీవిత దృక్పథాలలో ఎంతో మార్పు తెచ్చాడు. మా జీవితాల్లోకి అతని రాక ఓ పెద్ద 'విప్లవం' మాకే కాదు మా చుట్టు ప్రక్కల రూములలో వుండేవాళ్లకు, మా స్నేహితు లందరకూ సుబ్రమణ్యం 'హీరో వర్షిప్' అయిపోయాడు. బి. ఎ. లో తను 'ర్యాంకు' తెచ్చుకున్నాడు. నాకు 'ఫస్ట్' క్లాసు వచ్చింది. పాసు కాడనుకున్న రెడ్డి సెకండు క్లాసు తెచ్చుకున్నాడు. వాడి నడిగితే సుబ్రమణ్యం చలువ అంటాడు. మా బలవంతం మీద 'స్టడీ లీవు' పెట్టి ఎం. ఏ లో చేరాడు. మేం ముగ్గురం రూమ్ మేట్సు 'స్కాలర్‌షిప్' వచ్చింది.

ఇంతచేస్తే సుబ్రమణ్యం పెద్ద ఆకర్ష ణీయమైన పెర్సనాలిటీ కాదు. సన్నగా పొడుగ్గా, నల్లగా వుండేవాడు. ముఖమంతా 'మెలాంకలీ లైన్స్.' కాని పెదిమలపైన చిరునవ్వు, వాయస్‌లో ఆర్ద్రత, కన్‌విక్షన్ వాడినంత పవర్‌ఫుల్ పెర్సనాలిటి చేసాయని మా నమ్మకం. చిన్నతనంలోనే తండ్రి మరణించడం, తల్లి నిస్సహాయత, మేన మామ నిరుత్సాహ పఱచడం వాడిని స్కూల్ టీచరును చేసినా, పై చదువులకు పోవాలన్న తపన మా స్నేహానికి దారి తీసింది. వాడి మేనమామకు ఎంచేతనో వాడంటే పడదు. బహుశా తన పిల్లలకన్నా వాడు యెన్నోరెట్లు చురుకయిన వాడు కావడం. ఆర్థికంగా, మానసికంగా చివరకు చిన్నప్పుడు యెన్నో యిబ్బందులు పెట్టినా సుబ్రమణ్యం మామను యేమీ అనేవాడు కాదు. ఆ మనిషి తత్వమే అంత. ఎవరి గురించైనా చెడ్డగా మాట్లాడటం, ఆలోచ నలు చెయ్యడం నే నెరుగను. మనసంతా అమృతం నింపుకున్నవాడు మనసు మరీ ఉన్నితమైనవాడు. లౌక్యం తెలీని అమా యకుడు 'ఈ జాలిమ్ జమానా' లో యెలా బ్రతుకుతాడబ్బా యీ జీవి' అనిపించేది.

ఎం. ఏ. పరీక్షలయాక నాకు వీడ్కో లిచ్చేందుకు స్టేషన్‌కు వచ్చారు రెడ్డి, సుబ్రమణ్యం సుబ్రమణ్యం 'రిసెర్చి' చేస్తాడని మాకు తెలుసు. రెడ్డి 'హాలికు లైననేమీ' పాడుకుంటానన్నాడు.

'రాజా, నువ్వు 'రీసెర్చి' చేరు రెడ్డి వూరు యిక్కడేగా. మన దగ్గర్లో వుంటాడు. మన 'స్నేహానికి బ్రేక్ పడదు' బ్రతిమాలాడు సుబ్రమణ్యం. వాడి గొంతు కలో బెంగ, ఆర్ద్రత నాకు యేడుపు వచ్చేసింది.

'నువ్వట్టి సెంటిమెంటల్ ఫూలువురా. రెడ్డి నీకు దరిదాపుల్లోనే వున్నాడు. ఉత్త రాలు గట్టా వ్రాసుకుంటాము కదా. నువ్వు పిలిచినప్పుడల్లా పలుకుతాలే' అన్నాను నవ్వటానికి ప్రయత్నిస్తూ... 'ట్రైన్ కదులుతూంటే వాడి కళ్లల్లో నీరు బుగ్గల మీంచి జారడం' నా కింకా నిన్న, మొన్న జరిగినట్లుంది, వెనక్కు చూసుకుంటే ఆఱు సంవత్సరాలు జరిగిపోయాయి.

అప్పట్లో 'రీసెర్చి' చేసినా యెంత బావుండేదో!!

సుబ్రమణ్యం, రాజుకు వ్రాసుకున్న వుత్తరాలలో మనకు కావలసినవి.


డియర్ రాజా.

నీ వుత్తరం అందింది. నీ అనుభవాలు ఇంటరెస్టింగ్. 'మార్క్స్ అండ్ ఏంజిల్స్' పైన నీవు పంపిన కొత్త పుస్తకం తప్పక చదువుతాను. థాంక్స్' నా అభిప్రాయం అడిగినందుకు.

'రీసెర్చి' వర్కు నిరాటంకంగా సాగు తోంది. నీకు చెప్పానుగా 'ప్రాజెక్ట్ సెల క్షన్' నాదే. నా బ్రెయినులో చాలాకాలంగా తొలుస్తున్న 'స్పార్క్స్' ప్రొఫెసర్‌గారికి అప్పట్లో యిష్టంలేకున్నా, యిప్పుడు ఫేవరబుల్‌గానే వున్నారు

నీవు. రెడ్డిలేని యీ యూనివర్సిటీ పరిసరాలు చిన్నప్పుడు 'అమ్మ' బలవంతంగా త్రాగించిన 'కషాయంలా' చేదుగ వున్నాయి. మాయక మిగిలితరుముకువస్తున్న జ్ఞాపకాలు నెమరేసుకుంటూ గడిపేస్తున్నాను. 'రెడ్డి' నెలకు రెండు ఆదివారాలు యిక్కడే వుంటాడు. అదొక్కటే వోదార్పు! నీవు 'వుత్తిత్తి' వుత్తరాలేకాని మనిషి పత్తా లేకుండా పోయావు. 'కాన్వొకేషన్'కు వస్తా వనుకున్నాం. రాలేదు. మమ్మల్ని డిజపా- యింట్ చేసావు రెడ్డి నీ మీద అలిగాడు. ఈ నాలుగైదు వుత్తరాల్లో నీవు పంపిన 'ఎక్స్‌ప్లనేషన్' వాడికి నచ్చలేదు. వాడు కమ్యూనిస్ట్. మనల్ని మఱచిపోయి వుంటాడు. ఈ వుత్తరాలన్నీ 'కంటితుడుపు' అని నీమీద విష్పూరం వేశాడు. నేను మందలించాలే...

నీకు గుర్తుందా. మీరు ఫైనల్ బి.ఏ.లో వున్నప్పుడు, మా 'అమ్మ'కు సీరియస్ అయ్యింది. ఇక్కడే వున్నాను 'అమ్మ'ను హాస్పిటల్‌లో చేర్పించి. నాతోపాటు మీరూ అహర్నిశలూ సేవ చేసారు. అప్పుడు మందులూ వాటికయిన ఖర్చులో యింత వఱకూ ఒక్క పైసా తిరిగి యివ్వలేదు మీకు. అయినా మన సేవలు 'అమ్మను' నాకు దక్కనీలేదు. నేను ఒకందుకు అదృష్ట వంతుడనే. మీలాంటి స్నేహితులుదొరికారు. 'అమ్మ' దురదృష్టవంతురాలు... సుఖ మంటే ఎఱుగనిది. నా స్నేహం మీకు నా 'పేదరికాన్ని''బాధలు'పంచడమేకాని ఇంకేమీ



యివ్వలేదు... ఆ మాటంటే నీకు కోపం వస్తుంది... సారీ కాస్త 'నాస్టాల్జియా' ఫీలయ్యా అంతే...

మన గమ్యాలువేత్తై అప్పుడే సంవత్సరం అయింది. ఈ సంవత్సరాన్ని వెనక్కు తిప్పి మనం మన 'బాగ బతికిన రోజుల్ని' తెచ్చు కోగలిగితే యెంత బావుంటుంది!... మొన్న యీపాట విన్నాను. 'లతా స్వీట్'కు హాంటింగ్ షంషాద్ 'కాంబినేషన్' బచ్‌పన్ కె దిన్ బులా నదేనా' ఆ పాటకు 'తెలుగు సేత' యెందుకో నీకు పంపించాలని పంపిస్తున్నాను...' చిన్నతనం రోజులు మరువ వద్దు... మనుగడను 'యిప్పుడు నవ్వడం, రేపు యేడవటం' చెయ్యవద్దు... బ్రతుకు బాట సుదూరము... కలసి మనం హాయిగా నడిచేద్దాం... నవ్వుల పువ్వులు పంచేద్దాం... అందమె ఆనందము పాడేద్దాం... మరో ప్రపంచంలో, అపురూపమైన మహలులో ఆప్యాయత ప్రమిదను వెలిగిద్దాం... వెలిగించిన వెలుగును మన మనసులలో పదిలంగా దాచుకుంటాము ... పరుగెడుతున్న ఋతువులతో, తరిగిపోతున్న జీవితంలో పాతబడి మరుగున బడుతున్న వెచ్చటి 'స్పందనలు' కన్నీటి చారలు ... అయినా మన జ్ఞాపకాలకు కాలం పొరలు కప్పి చెరపకు... ఎంచేతంటే... కనురెప్పల మీది చెదరిన అందమైన జీవిత స్వప్నాలు ... ఒకనాడు మన ముంగిట నిజాలై నిలుస్తాయి కనుక...''

పి. యస్. రెడ్డి అంటాడుగాని తనకు వుత్తరాలు వ్రాసేటందుకు ఓపిక, అలవాటు లేదని, యిప్పుడు మన 'దూరాలకు' వంతెనలు, మన 'దగ్గర తనం' కాల ప్రవాహం పాలు కాకుండా వుండేందుకు సాధనాలు యీ వుత్తరాలేగా. స్నేహాలకు 'గుడ్‌బై' చెప్పలా అని మథనపడే వాళ్ళు, వుసూరు మంటున్న ప్రేమ జంటలు 'థాంక్స్' చెప్ప వలసినది 'ఉత్తరాన్ని' కనుగొన్నవాడికి ... కదూ...

ఉంటాను;
సుబ్రమణ్యం...

డియర్ రాజా,

ఈ రోజు 'చక్కగా నవ్వే ఒక అమ్మాయితో' పరిచయం అయింది, నీకా మధ్య వ్రాసాగా నేనీమధ్య 'పెయింటింగ్స్' వేస్తున్నానని. నిన్న నాకు లోకల్ కాలేజీ యేట్

అర్ధ-గాని సంగతి

పెయింటింగ్' పోటీలో మొదటి బహుమతే వచ్చింది. ఎందుకిచ్చారో నన్నడక్కు.

సాయంత్రం 'గార్డెన్స్‌లో' మన 'సెకండ్ ఫేవరేట్ 'స్థలం' పారిజాతాల దగ్గర కూర్చుని నేను, రెడ్డి ఈ కబుర్లు చెప్పుకుంటున్నాము. రెడ్డి ఎరువులు, పెస్టిసైడ్స్, కలుపు మొక్కలు, యిత్యాదులపై వుపన్యాసమిస్తున్నాడు

ఇంతలో 'క్షమించండి' అంటూ ఓ అమ్మాయి మా కెదురుగావచ్చి కూర్చుంది. తన పేరు 'కల్యాణి' ... ఫైనల్ యియర్ మెడికో'నంది నిన్న బహుమతి వచ్చిన నా పెయింటింగ్ బాగుందిట. తనకు నచ్చిందట... నా కిష్టమయితేనే నా పెయింటింగ్ తనకివ్వాలట... తనూ పెయింటరేనట. బట్ వాటర్ కలర్స్‌లో 'ఆర్ట్' వుండదట తనకు నచ్చవుట.

నాకు చెమటలు పట్టేసింది మొదట... అమ్మాయిలతో మాట్లాడటం, అందులోనూ ముఖాముఖిగ, మన కలవాటు లేదుగా ... రెడ్డి ఫూల్ అమ్మాయిలను చూస్తే పరిసరాలు మరచిపోతాడు నీకు తెలుసుగా. 'తప్పకుండా యిస్తాడు. వాడేం చేసుకుంటాడు. ఇట్స్ ఎ ప్లెజర్' అన్నాడు పైగా అదే పాతపాట 'మన పరిచయాన్ని, 'టీ'తో సెలబ్రేట్ చేసుకుందాం. క్యాంటీనుకు వస్తారా' అన్నాడు. మొహమాట మన్నా లేక ఆ అమ్మాయి 'సరే పద మంది.'

ఆ అమ్మాయి 'వస' పిట్టలా వుంది. తమ 'కాలేజీ' కబుర్లు చెప్పింది. నా 'వర్క్' గురించి అడిగింది చెప్పాను రెడ్డి నా గురించి యేదేదో చెప్పాడు. నేను నీ గురించి 'మన స్నేహం' చెప్పాను. రెడ్డి అన్నాడు. 'రాజు దట్ హోప్‌లెస్ ఫెలో' 'మార్క్సిజమ్' బోధిస్తాడు. జాగ్రత్త సుమండి.' తను నవ్వేసింది. నవ్వితే 'షి రియల్లీ లుక్స్ చార్మింగ్ యునో.'

పి. యస్. 'రీసెర్చి వర్క్'లో రోజురోజుకూ యిప్పటివరకూ నిగూఢమైన సత్యాలను వెలుపలికి తీస్తున్నాను. వీటి అంతు తెలియలేదు ఇప్పుడర్థం అవుతోంది. న్యూటన్ తను 'గవ్వలు' మాత్రమూ ఏరుకుంటున్నానని యెందుకన్నాడో... పేపర్లో పడ్డ నా 'సమసమాజంలో నవ దృక్పథాలు' ఆర్టికల్

చదివాను. ఎంతవరకూ ఆచరణయోగ్యం తెలియలేదు!

సుబ్రమణ్యం...

డియర్ రాజు,

గత పద్దెనిమిది నెలలుగా, నావుత్తరాల నిండా 'ప్రేమ' తాలూకు 'స్వీట్ నథింగ్స్' 'టెండర్ మెలోడీస్' తప్ప 'రీసెర్చి' ఎంత వరకు వచ్చిందని వ్రాయలేదని 'ఆత్రుత' చూపావు. 'థాంక్స్' 'వర్క్' సహానికి స్పైగా అయినట్టే.

మీ 'స్నేహం' నాలో కొత్త 'ఆశలు' చిగుర్చాయి. 'కల్యాణి' రాక, నేను యిప్పుడు జీవితాన్ని ప్రేమిస్తున్నాను.

కల్యాణి వో 'మ్యాజికల్ స్పెల్.' నా ఆలోచనలనంతా కళ్యాణిలో నింపాను. షి యీజ్ ది వెరీ సోర్స్ అఫ్ యిన్స్పిరేషన్ ఫర్ మి. 'కఱగిపోతున్న ఒంటరి వెన్నెల చలిరాతుల నిరీక్షణ, పఱచిన వసంతం వసంతాలు... సిగ్గు దొంతరలో గులాబి మొగ్గలు, తొలకరి చినుకు తెచ్చే ఆహ్లాదాలు పక్షుల మోహన రాగాలు, చల్లటి సాయం త్రాలు... ఎన్నో అస్తమయాలను యిదిగా దాచుకున్న పడమటి కొండలు... వీటి తగు పాళ్ళ సుందర రంగవల్లే 'కళ్యాణి హృదయం'

డిపార్టుమెంటు గొడవలలో విసుగ్గా వున్నపుడు 'కళ్యాణి' నన్ను చూసి నవ్వుతుంది ఆ మధురిమల జల్లులో అన్నీమఱచిపోతాను పరవశుడనవుతాను. గతం సమ్మెట దెబ్బలై క్రుంగదీస్తున్నప్పుడు 'కళ్యాణి' యింతలేసి కాటుక కన్నులు దయ, ఆప్యాయత. నింపుకుని నాకు వోదార్పునిస్తాయి. నాలో చిలిపి వూహలు రేగినపుడు చక్కటి నాసికపై మృదువైన చేయి వుంచి మందలింపుగ చూస్తుంది కళ్యాణి. నేను నవ్వేస్తాను.

వీటన్నిటికీ రెడ్డి ప్రత్యక్ష సాక్షి. మనసు విప్పి నీకుగాక, మరెవరికి వ్రాసుకోను. నువ్వూ ప్రేమించడం మొదలెట్టు. ప్రేమంటే తెలిసొస్తుంది.

పి. యస్. 'భగవద్గీత' పై నీ అభిప్రాయాలు వన్ సైడెడ్ . ప్రిజుడైస్‌తో వ్రాసినవి.

నీ

సుబ్రమణ్యం.

డియర్ రాజు,

మొన్న 'కళ్యాణి' నాన్నగారిని కలిసి మా 'పెళ్ళి' విషయం కదిపాను. తన కిష్టం

లేదని నిష్కర్షగా చెప్పాడు. పైగా నన్ను చాల అసహ్యంగా మాట్లాడాడు. కష్టం వేసింది.

నిన్న ప్రొఫెసర్‌గారు చీవాట్లుపెట్టారు ఆయనకేదో 'పేపరు వర్కు' చేయాలట. నా 'వర్క్'తోనే సతమత మవుతున్నానని ఆయనకు తెలుసు. 'ఛ... ఏమిటీ బ్రతుకు' అనిపించింది.

ఈరోజు 'మావయ్య' వుత్తరంవచ్చింది నేను కృతఘ్నుడనట... మా 'అమ్మ' మరణానికి నేనే కారణమట. మానుతున్న గాయాన్ని కెలికినట్లయింది. నేను అందరకూ వున్నాను. నాకే యెవరూ లేదనిపించింది. ఒకప్పటి నా 'స్థితి'ని మఱచి అందని వాటికి 'అఱ్రులు' చాస్తున్నాననిపిస్తోంది.

కళ్యాణి కనుపించడంలేదు. 'రెడ్డి' రావటంలేదు. నువ్వు దూరంగా వున్నావు. విధి ఒక విషసర్పం. దాని పడగ క్రింద నీడలాంటిది నా జీవితం. వేసారిన నా జీవితం జీవన్మృత్యు తీరాలలో ఎటు పోవాలో తెలియక తుఫానులో చిక్కుకున్న నావ. ఎటు అస్తమించాలో మరచిన సూర్యుడు, ఎటువైపో ప్రార్థనగా చూస్తున్న తూరుపు దిక్కు. అది–రాలిన ఉషస్సు కోసం తపస్సు చేస్తున్న ఋషి. నా వారనుకున్న నా స్నేహితులు నన్ను మరచారు. అవును లే సమాధులను యెవరు గుర్తుంచుకుంటారు?... చూసినా చూడకపోయినా ఏమంటాయి కనుక...కనుపించని కన్నులలో కన్నీళ్లు నింపుకుంటాయి తప్ప. 'లోకం' మీద కసితో ముళ్ల పొదలుగా, పిచ్చిచెట్లుగా మారిపోతాయి తప్ప...

ఒక్కమారు నువ్వు రావాలి. నీ అవసరం యెంతైనా వుంది. రెడ్డికి వుత్తరం వ్రాసాను. నీ కోసం చాతక పక్షిలా యెదురు చూస్తూ.

సుబ్రమణ్యం.

చెప్పడం ఆపాడు అతను. టెన్షన్ మొదలైంది నాలో. 'సుబ్రమణ్యం—కళ్యాణి' పెళ్లి అయిందా?...ఎంత అణచుకుందామన్నా, అడగకుండా వుండలేక పోయాను.

రాజు–రెడ్డి వచ్చారు. కళ్యాణి తల్లిదండ్రులను వాళ్ల పెళ్లికి ఒప్పించేందుకు శాయశక్తులా ప్రయత్నించారు కుదరలేదు.

అర్థంగాని సంగతి

ఓ రోజు, రాజు రెడ్డి సారథ్యంలో పదిమంది స్నేహితుల సమక్షంలో 'కళ్యాణి, సుబ్రమణ్యం'ల పెళ్లి సింపుల్ జరిగింది. ఇరువైపులా బంధువర్గం వాళ్లతో తెగతెంపులు చేసుకుంది.

'పోతేపోనీ... వాళ్ల పెళ్లి జరిగింది ... హమ్మయ్య' అనుకున్నాను. తరువాత...

'మళ్లీ మనం సుబ్రమణ్యం వుత్తరాలు రెఫర్ చేసుకోవాలి'... అన్నాడతను.

డియర్ రాజా.

'కంపెనీ' మార్చానన్నావు, 'రోలింగ్ స్టోన్ గాదర్స్ నథింగ్ బట్ డెట్స్' అనే వాడివి. నీకు వర్తించదా?... పాపకు నువ్వు పంపిన ఫ్రాకులు చాల బావున్నాయి. కాని నీ పేరు సెలక్షన్ 'జోయాలత' మా కెవ్వరికీ నచ్చలేదు. రెడ్డి కేకలేసాడు కూడా. మొన్న ఒక రోజంతా మంచి పేరు కోసం తంటాలు పడ్డాం. చివరకు రెడ్డి సెలక్షన్ 'హిమబిందు' నాకు, కళ్యాణికి నచ్చింది.

'పెళ్లి' తరువాత నువ్వీటు రాలేదు. మా 'హిమబిందు'ను చూట్టానికి తీరిక చేసుకునిరా. 'హిమబిందు' గూర్చి కొద్ది మాటలు యిక్కడ పొందు పరుస్తున్నాను. కష్టాలలో వున్నప్పుడు తప్ప ప్రత్యక్షం కావా నువ్వు?

బయట 'నిండు వెన్నెల' వెండి జిలుగులను ఒంటికి పులుముకుని విరగబడుతున్న ప్రకృతిలా, నన్ను చూసి మా 'బిందు' పైకురుకుతుంది. పురి విప్పిన మల్లెలు సగర్వంగా తమ గుబాళింపులను మిగతా చెట్లకు పేరంటం పెడుతున్నట్లు, మా పాప చుట్టుప్రక్కల వాళ్లకు పంచిపెట్టే చిన్నతనం సరదా చేష్టలు చూడవలసిందే కాని, చెప్పనలవికాదు. 'హిమబిందుకు' కోపంవస్తే యేడుస్తుంది సుమా! కాస్త చిరాగ్గానే వుంటుంది. అలా వుంది. యీ కప్పలు. కీచురాళ్లు చేసే సంబరాల హడావుడి. 'బిందు' నిదురిస్తుంటే, లేత సున్నితమైన పెదిమల చివర చిగురుకు నిలచిపోయిన 'చిఱునవ్వులా' వుంది నాకిటికీ ప్రక్కని దిరిశెనల మెత్తటి మత్తు పరిమళాలు.

ఇక నీకు సంబంధించిన వార్త. రీసెర్చి చివరి దశలో వున్నాను. ఇంకొక్క ఆఱు నెలలు. కళ్యాణి నాకెంతో సాయంగావుంది. కళ్యాణి దేవత. 'ఇప్పుడు నా కిద్దరు పిల్లలు' అని రెడ్డితో అంటుంది. ఎటొచ్చీ తనే ఖాళీగా వుంది. అఫ్‌కోర్స్... ఇక్కడి వాళ్లకు ఫీజు తీసుకోని 'డాక్టరమ్మ' అయింది.

ఇంతకూ నువ్వు పెళ్లి చేసుకోవేమిటి. వాడినడిగితే 'చేసుకుంటాలే' అంటాడు. నువ్వు 'సైగల్' 'సోజా రాజకుమారి' పాడుకొనే 'ఘంటసాల' బహు దూరపు బాటసారి'గనే మిగిలిపోతావా?

సుబ్రమణ్యం.

డియర్ రాజా,

'రీసెర్చి' పూర్తయింది. చెప్పలేనంత 'హాయిగా' వుంది. చిన్నప్పుడు లెక్కలలో వంద మార్కులు తెచ్చుకున్నంత తృప్తిగా వుంది. అయిదు సంవత్సరాల కృషి. రాత్రింబవళ్ల శ్రమ... సంవత్సరాలుగా అగాధమైన నాలెడ్జిని మథించాలన్న తృష్ణ... చాలా

కేబేజి ఆకుతో పకోడిలు

కావలసిన వస్తువులు : పావుకిలో శనగ పిండి, 150 గ్రా. లేత కేబేజి ఆకు, పచ్చిమిర్చి 10 గ్రా. ఉల్లిపాయలు 20 గ్రా. అల్లం చిన్నపెచ్చు, నూనెగాని, డాల్డాగానీ పావుకిలో, తగినంత ఉప్పు.

తయారుచేయు విధానము : ముందుగా కేబేజి ఆకును సన్నగా తరిగి అట్టేపెట్టుకోవాలి. పచ్చిమిర్చి, అల్లం, ఉల్లిపాయలు సన్నగా తరిగి వేరే పెట్టుకోవాలి. ఆ తర్వాత పిండిని బేసిన్‌లో వేసి కేబేజి తరుగు, పచ్చిమిర్చి ఉల్లి అల్లం మిశ్రమాన్ని పిండిలోవేసి ఉప్పు చిటికెడు అప్పడాలకారం వేసి కొద్దిగ నీళ్ళు చిలకరించి పలుచగా కాక గట్టిగ కాక కలుపుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి డాల్డాని పోసి బాగా కాగిన తరువాత మామూలుగా పకోడీలు వేసినట్లే వేసుకోవాలి. దోరగా వేగిన తరువాత పళ్లెంలోకి తీసుకోవాలి. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటె చాల రుచిగా ఉంటాయి. పైన చెప్పిన కొలతల కంటే కారం కావలసినవారు ఇష్టమైనంత వేసుకోవచ్చు.

— సి. హెచ్. అనూరాధ.

భారతి

సాహిత్య మాస పత్రిక

ఫిబ్రవరి 1978 సంచిక వెలువడింది

వెల రు. 1·50

కాలంగా మేధస్సులో 'కిరణంలా' వుండిన జిగిబిగిని తీర్చిదిద్దాను. ప్రాక్టికల్ డాటాతో పాటు థీసిస్ రెడీ అయింది. ఒకళ్ళిద్దరు లెక్చరర్స్‌కు చూపాను మెచ్చుకున్నారు. 'మాన్యు మెంటల్ థీసిస్' అవుతుందన్నారు యూనివర్సిటీకి గర్వకారణ మన్నారు. 'ఫారన్ ఛాన్స్' తప్పదన్నారు. ఈ రెండు రోజులుగా నేనూ అటువంటి పగటికలలు కన్నాను.

రేపే యీ 'ప్రూఫ్ థీసిస్' ప్రొఫెసర్ గారికిస్తున్నాను. ఆయన చదివి, సవరణలు చేసి, వో. కె. చేస్తే తుదిమెరుగులు దిద్ది 'సబ్‌మిట్' చెయ్యడమే. 'డాక్టరేట్' వస్తే నేను సెటిల్ అయినట్లే... అప్పుడు నేనేం చేస్తానో తెలుసా?... నా జీవితంలోని తమస్సును పారద్రోలి నన్ను నిరంతరమూ అంటి పెట్టుకుని ఉత్తేజితున్ని చేసిన 'స్నేహం, ఋణం తీర్చుకుంటాను.

చివరిగా ఒక మాట. నువ్వు యెన్నో వుత్తరాలు వ్రాశావు. ఇంకెన్నో ప్రశ్నలు వేశావు. అర్థంకాని యీ ప్రకృతి ఆనంతమైన 'మిస్టరీ'లకు భాష్యం చెప్పమన్నావు మనస్తత్వ శాస్త్రంలో పరిశోధన చేస్తున్న నన్ను, మన సంఘంలోని 'పెడత్రోవలకు' పరిష్కార మార్గాలు చెప్పమన్నావు. నీతో నేను కొన్ని విషయాలలో యేకీభవిస్తాను. సైన్స్ అండ్ టెక్నాలజీ మనం వూహించ లేనంతగా 'ముందడుగు' వేసింది. మన దైనందిన జీవితాలు, మనకు తెలియని మార్గాలలో నడుస్తున్నాయి 'కంప్యూటర్ ఏజ్' 'లాజర్ ఏజ్' అంటాము. కాని మనది వెర్రితలలు వేస్తున్న నాగరికత. అశాంతి, అసహనం, పైశాచిక నృత్యాలు చేస్తున్నాయి. 'సంకుచితత్వం' 'హిపోక్రసీ' మన సంస్కృతి, సంస్కారాలై కూర్చున్నాయి. చరిత్ర శిథిలాలు చెప్పే గుండెగాయాల కథలు మన తలకెక్కవు.

అయినా పై వన్నిటికీ నువ్వు చెప్పినవి మాత్రం పరిష్కారాలు కావు మనిషిని మనిషిగా చూడటమన్నది. కులానికి,మతానికి రంగుకు సిద్ధాంతపరమైన సమస్య. పూర్తి కాదు. ఎదుటివాడి కేరింతలనే కాదు, కన్నీటిగాథలను కూడ పంచుకోవాలన్న 'దృక్పథం' మనలోరావాలి. చెట్టు నిట్టూర్చిందట. తన బ్రతుకు మోడైనందుకు కాదు. ఆఖరుకు ... ఒక్కబాటసారికైనా నీడనివ్వలేనందుకుట' ఆ రియలైజేషన్ మనలో మొదలవాలి. అందుకు మనం కాస్త ఓపెన్ మైండెడ్' అయితే చాలు. ఆరోజుల్లో మనమైనా ముందుతరానికందియ్యాలి.

అర్థంగాని సంగతి

అయినా 'ప్రపంచం' నువ్వన్నంత చెడ్డదేంకాదు. నీమెదడు మసకవారింది. కళ్లెట్టుకు చూడు. 'ఎందరో మంచివారు' అగుపిస్తారు.

సుబ్రమణ్యం...

'సిగరెట్ ఒకటి యిస్తారా ?' అడిగాడు అతను...

నేనేం మాట్లాడలేదు ... ఆలోచిస్తున్నాను, సుబ్రమణ్యం వుత్తరం ఆఖరిభాగం గూర్చి.

'మిమ్మల్నే...'సిగరెట్' ఒకటి ఇవ్వండి.' మళ్ళీ అడిగాడు.

ఈ లోకంలో పడ్డాను. అతనికొక 'సిగరెట్' యిచ్చి, నేనొకటి వెలిగించాను ... సుబ్రమణ్యం, కళ్యాణి, హిమబిందు, యిప్పుడు 'ఫారిన్'లో ఉన్నారా?? ఎంతో ఎక్స్‌పెక్టెడ్‌గా అడిగాను.

'ఇప్పుడిక 'రెడ్డి' డైరీలు తెలవాలి మనం' అంటూ మొదలెట్టాడు...

రెడ్డి చివరిసారి తన డైరీలో వ్రాసుకున్నది.'

'ఏప్రిల్‌ఫూల్...క్లాసునోట్సులకన్నా శ్రద్ధగా వ్రాస్తావు డైరీలు అర్ధరాత్రి దాకా' అనేవాడు సుబ్రమణ్యం. నవ్వేసిచెప్పేవాడిని. 'మన స్నేహాన్ని కావ్యంగా చిత్రీకరిస్తున్నాను. ఇది విన్న, లేక చదివినముందు తరంవారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లి తరిస్తారు:.చివరకు 'సుబ్రమణ్యం' జీవితాన్ని ట్రాజెడిగా, కన్నీళ్లతో 'రికార్డ్' చేయవలసివస్తుందనుకోలేదు.

'థిసిస్' ప్రొఫెసర్‌కు కరెక్షన్‌కు యిచ్చానన్నాడు సుబ్రమణ్యం. సంతోషించాను. అతనికష్టాలు గట్టెక్కాయని అనుకున్నాను. ఇది జరిగిన మూడువారాల తరువాత అనుకుంటాను.

తలుపు తెరిచిన కళ్యాణి 'భర్త' అవతారాన్ని చూసి నిర్ఘాంతపోయింది. 'భర్త' పిచ్చివాడులాపున్నాడు. నుదిటిపైన చెయ్యి వేస్తే కాలిపోతోంది. మాటమాటాడకా వెళ్ళి పడుకున్నాడు.

కళ్యాణికి భయంవేసింది. ఎప్పుడూ అలా జరగలేదు.

'ఏమండీ...ఎవరితోనన్నా గొడవపడ్డారా' సముదాయింపుగా అడిగింది. ఒక్కమాటు ఏడ్చాడు సుబ్రమణ్యం. కళ్యాణి బిత్తర పోయింది. బిగ్గఅగా ఏడ్చాడు సుబ్రమణ్యం కళ్యాణి గుండెలలో తలదాచుకుని, తన గుండెలు పగిలేలాఏడ్చాడు. మరీ, మరీ, వెక్కివెక్కి ఏడ్చాడు·ఆరాత్రంతా అలా ఏడుస్తూనే వున్నాడు...

ఉదయం సుబ్రమణ్యం, 'జ్వరం' తీవ్రం అయింది. "ఎందుకిలా జరిగింది. దేవుడా... యింక నాగతేమిటి" ... యింకా యేమి టేమిటో అర్థంకాని కలవరింతలు.

'కళ్యాణి' బెంబేలెత్తి నాకు, రాజుకు టెలిగ్రము యిచ్చింది. నేను వెంటనే వెళ్లాను. రాజు మరుసటిరోజు వచ్చాడు ఈ లోపల. ఆ తరువాత డాక్టర్లు వచ్చారు. స్పెషలిస్టులు వచ్చారు. ఏమేమో ట్రీట్మెంట్లు యిచ్చారు. చివరకు 'మెంటల్ షాక్' క్రింద తేల్చారు. మళ్లీ సుబ్రమణ్యం యెవరితోనూ మాట్లాడలేదు.

నేను అక్కడే వుండిపోయాను. 'కళ్యాణిని' చూస్తే కడుపు తరుక్కుపోయేది నాకు. లోపల యెన్ని తుఫాను బీభత్సవాలు చెలరేగినా పైకి యెంతో నిబ్బరంగా కనుపించేది. పైగా నాకు 'ధైర్యం' చెప్పేది. అహర్నిశలూ అతన్నే కనిపెట్టి వుండేది. రాజు లీవు దొరికినప్పుడల్లా వచ్చేవాడు. ఇద్దరం సుబ్రమణ్యంని దక్కించు కుందుకు ఎంతో 'డబ్బు' ఖర్చు పెట్టాము. నాన్న విసుక్కునేవాడు, 'ఎందుకురా... డబ్బు దండుగ, అనామకుడు, ఎట్లాగూ పోయేవాడు.' ఆయన్ని యేమనాలో తెలిదు. ఆయనకెలా చెబితే అర్థం అవుతుంది. 'ఈ మనుష్యులంతా గంజాయి మొక్కలయితే, సుబ్రమణ్యం అందులో తులసీ దళమని; 'మానవత్వంలో, మంచి తనంలో నమ్మకం చావకూడ దనుకుంటే, సుబ్రమణ్యం బ్రతకాలి, కలకాలం వుండాలి' అని ఆయనకెట్లా తెలుస్తుంది.

మూడునెలలు దుర్భరంగా గడచాయి. హఠాత్తుగా సెప్టెంబరు పది, శనివారం తెల్లవారుఝామున, సుబ్రమణ్యం నన్ను, కళ్యాణిని చూస్తూ చెప్పాలనుకున్నది చెప్ప లేక, కంటనీరు పెట్టుకుంటూ చచ్చిపోయాడు. అప్పటి వాడి 'చూపు'లో 'దైన్యం, భవిష్యత్‌ను నాకు కార్చిచ్చుగా' అంపవు కోతగా మిగిల్చింది. చివరి చూపు దక్కడం నా అదృష్టమా, దక్కకుండా వుండటం రాజు అదృష్టమా మాకు తెలీదు. చెయ్యవలసిన చివరి విధులు 'రాజే' వచ్చి చేసాడు.

'సుబ్రమణ్యం' పోయినరోజున 'యూనివర్సిటీ' సెలవిచ్చారు. వాడిపై సానుభూతి చూపారు. 'జీనియస్... ఆదర్శ విద్యార్థి... స్పాట్‌లెస్ కారీర్' అన్నారు. బ్రతికుంటే ఎన్ని వున్నత స్థానాలు దాటేవాడో, ఎన్ని గౌరవాలు పొందేవాడో అన్నారు.

ఒక్క విషయం అర్థం కాలేదు నాకు. అగమ్యగోచరంగా వుంది క్యాంటీనులలో లైబ్రరీలో, హాస్టల్స్‌లో, థియేటర్లలో, ప్లే గ్రౌండ్స్‌లో పసరిక పాములా ప్రాకిన వార్త. స్టూడెంట్స్ గుసగుసలు. సుబ్రమణ్యం చావుకు నిజమైన కారణం. వాళ్ళప్రొఫెసర్ సుబ్రమణ్యం థీసిస్ తీసుకుని అసలు యివ్వలేదు పొమ్మన్నాట్ట. ఇంతకుముందు యిద్దరికి యిలాగే చేసాట్ట... అదే సుబ్రమణ్యం 'మెంటల్ షాకుకు'దారి తీసిందనుకున్నారు. ఈ సివిలైజేషన్ అంటే జుగుప్స వేస్తోంది నాకు. ఎటైనా పారిపోతే బావుంటుందని పించింది. నిజా నిజాలు యేమైనా సుబ్రమణ్యం లేడిప్పుడు...

'కళ్యాణి' పెద్ద సమస్య అయింది. తనకై యెవరితో మాట్లాడదు. ఏమీ తినదు. త్రాగదు, పాపను పట్టించుకోదు. 'సుబ్రమణ్యం' మరణం ఆమెను దహించేసింది. ఏమి అఘాయిత్యం చేస్తుందోనని ఎంతో జాగ్రత్తగా చూసుకున్నాము. లాభం లేకపోయింది. ఎలా తెచ్చుకుందో యేమో... నిద్ర మాత్రలు మ్రింగి ప్రాణాలు తీసుకుంది...

త్వరలో

ఇలా ఎందుకు జరిగింది!

సీరియల్

ఆ దంపతుల జీవితాలలా ముగిసాయి. వాళ్లు యెక్కడపుట్టారో, యెలా పెరిగారో, మా మనస్సుల్ని దోచుకుని చెప్పకుండా యెందుకో అదృశ్యమయ్యారు. కారకులెవరైన దౌర్భాగ్యం మాత్రం మాది 'వాళ్లు' నాపట్ల చూపిన 'ఆత్మీయతను' యెలాచెప్పాలి, యెలామఱువాలి. గుండె బ్రద్దలవుతుంటె, వాళ్ల 'సమాధుల' ముందు కూర్చుని పగిలిన కన్నీటిబిందువులలో వాళ్ల ప్రతిబింబాలను వెదకడంతప్ప నాకేం మిగిల్చారు వాళ్లు.

నాకు నాడైరీలు, రాజుకు సుబ్రమణ్యం వుత్తరాలు, మా యిద్దరకూ 'హిమబిందు' మిగిలింది. పాపను నేను పెంచుకోవాలను కున్నాను...ఇంట్లో అడ్డంకులు...పాప రాజు దగ్గఱ పెరుగుతోంది. 'హిమబిందు'ను వాళ్ళనాన్న ఆశయంతో పెంచాలి. అదే మా యిద్దరికోరిక, నిశ్చయం అసలు ఉత్తరాలే వ్రాయడం అలవాటులేని నేను ఇప్పుడు 'రాజు'కు వుత్తరాలు వ్రాస్తున్నాను రెగ్యులర్‌గా 'బిందు' కారణంగా...

రేపు నాకు పెళ్ళంటూ అయితే, పెద్దలయిన నా పిల్లలు, యీ 'డైరీలు' చదివి 'నాన్నా ... 'సుబ్రమణ్యంలాంటి మనిషిని యెలా పోగొట్టుకున్నారు ... ఏం చేసారు మీరు?' అని నన్ను ప్రశ్నిస్తే యేం సమాధానం చెప్పాలో ....

ఆపిన అతనికంఠంలో భరింపరాని విషాదం... నా కన్నులు చెమ్మగిల్లాయి ... ఎవరం మాట్లాడలేదు...

'అతను' లేచాడు వెళ్ళటానికన్నట్లు,

"ఆగండి......మీరు ఒక్క విషయం స్పష్టం చెయ్యలేదు. అదే 'సుబ్రమణ్యం' చావుకు దారితీసిన దుస్సంఘటన ... అతని 'థీసిస్'ను వాళ్ల ప్రొఫెసర్ కాజేయడం లోని వాస్తవికత..."

"అది. మిస్సింగ్ లింక్. చెప్పేందుకు ఒకడులేడు. మరొకడు చెప్పడు. మూడవ వాడు దేవుడు, పలుకడు...అన్నట్లు చెప్పడం మఱచాను. మనం కూర్చున్నచోటే ... యిక్కడే మొట్టమొదట సుబ్రమణ్యం ... కళ్యాణి కలుసుకుంది ... అవిగో పారిజాతాలు ..."

అని బిక్కమొగంవేసుకు, దిక్కులు చూస్తున్న నన్నొదలి వెళ్ళిపోయాడు

హైదరాబాద్ నోట్‌బుక్ —తిరుమల రామచంద్ర

స్నేహాభిరామం :

స్నేహలత ఈ లోకాన్ని వదలి వెళ్ళిపోయింది. అంటే మామూలుగా కాదు. తన జీవితాన్ని ఒక మరపురాని కథగా, తరతరాలు తలచుకొనే వ్యథగా జీవించి కన్ను మూసింది... స్నేహ చక్కదనానికీ, చదువుకూ, కళా ఉపాసనకు తోడు పట్టాభి ప్రజ్ఞ— విశాల హృదయం, ఆమెను మంచి నటిగా, నర్తకిగా, రచయిత్రిగా తీర్చింది. బంగారుకు సువాసన అబ్బినట్లు వారి కలలు పండి పరస్పరం పూల చెండ్లను ప్రేమోపహారంగా ఇచ్చుకున్నట్లు ఇద్దరు పిల్లలు— కోణార్క్, నందన— స్నేహలత 1951 లో స్పెయిన్‌లో ఒక ఏడాది డ్యాన్సు నేర్చి పట్టాను పొంది తిరిగి వచ్చింది. అభినయ అనే పేరుతో నేస్తాలతో కలసి నాటకాలు ప్రదర్శించేది. . ఆమెకు మానవతపై మమకారం వుంది. సమసమాజం కావాలన్న ఆకాంక్ష వుంది. అరమరికలు లేకుండా ఆదరించే గుణం వుంది. కొత్త పాతా లేని కలుపుగోలుతనం వుంది. స్త్రీ పురుషునికి లొచ్చు కాదనే ధీమా వుంది. ఒక్కసారి కలిసి మాట్లాడితే మరచి పోలేని ఆకర్షణ వుంది. అందుకే స్నేహకు ఎందరో స్నేహితులు —నటులు, గాయకులు, చిత్రకారులు, రచయితలు— శిల్పులు, రాజకీయవేత్తలు, ప్రజా నాయకులు — సోషలిస్టులు. చిన్నా పెద్దా అంతా కావలసినవారే. ఈ గుణమే ఆ సౌహార్ద వల్లిని కటకటాల వెనక వుంచింది. చేసిన స్నేహానికీ, చెయని నేరానికీ శిక్షను అనుభవిస్తూ జైల్లో 9 నెలలు ఉంది. పతితలైన స్త్రీల ఉద్ధరణకు ఒక వెలుగుబాట చూపింది. అంతంతమాత్రపు ఆరోగ్యంతో తన వారికి దూరంగా ఆశా నిరాశల మధ్య క్షణం ఒక యుగంగా గడిపి చివరికి నియంతృత్వానికి ప్రాణాలనే బలి పెట్టింది.

ఒకనియంతృత్వము· ఒక రాక్షసత్వము·
అధికారదాహ దురహంకార ఘోరమ్ము
గగన విహగాల రెక్కలు విరిచి కట్టింది
పసి ప్రజాస్వామ్యాన్ని పాతి పెట్టింది.
అక్రమపు చట్టాల కాత్మబలి చేసింది.
రాజ్యాంగ రక్షణకు ప్రాణమిచ్చింది
ఘోర సమరమ్ములో వీరభారతియై

కారణమోహమంలో స్నేహ ఆహుతైపోయింది
కన్న బిడ్డలకైన కడసారి ఒకసారి—
వీడ్కోలు చెప్పకే వెళ్ళింది తన దారి
పసుపు కుంకుమలతో పారాణి సిరితో
ముత్తైదువుగ కన్ను మూసింది తల్లి.

ఇదీ అత్యవసర పరిస్థితికి అన్యాయంగా బలి అయిన శ్రీమతి స్నేహలతాదేవి జీవిత సంగ్రహం. శ్రీమతి టి. ఎస్. అనసూయాదేవి ఎద నిండిన వేదనను కన్నీటి జల్లుగా కురియలేక అక్షరాల దండల్లో కూర్చి అర్పించారు తమ నేస్తానికి స్నేహాభిరామ అన్న పేరుతో. ఈ

స్నేహ భిరామ లిస్నిగ్ధ సుధుగీతి
ప్రణయ హృదయోద్విగ్న భావుక ప్రీతి!
స్నేహభిరామ కౌక్షేయ ఖరధార
దళిత నియంతృత్వ గళరుధిరధార!·

స్నేహలతాదేవి శ్రీ తిక్కవరపు పట్టాభిరామ రెడ్డి— పటాభి— సతీమణి. కన్నడ సినిమా సంస్కారలో స్నేహలతా దేవి నాయిక. పఠాభి దర్శకులు. ఈ చిత్రం 1972 లో రాష్ట్రపతి బంగారు పతకాన్ని అందుకొంది. స్నేహలతాదేవికి సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా రాజకీయ గురువు. జార్జిఫెర్నాండెస్ ఎం. ఎస్. అప్పారావు ఆమె రాజకీయ సహచరులు. బరోడా డైనమైట్ కేసులో అప్పారావు,ఆమె మీసా కింద 1976 మే మొదటి తేదీన అరెస్టయి 1977 జనవరి 15 న విడుదలయ్యారు జైలుఅధికారుల రాక్షస కృత్యాల దుష్ఫలితామంగా జనవరి 20న స్నేహలతాదేవి మరణించింది)


పంక్తి పంక్తికీ పఠితల కళ్లలో కడివెడు కన్నీళ్లు నిలిపే ఈ స్మృతి గీతాన్ని— స్నేహాభిరామం— కేంద్ర పరిశ్రమ శాఖామంత్రి శ్రీ జార్జిఫెర్నాండెస్ ఫిబ్రవరి 4 వ తేదీన బాగయాంలోని అబుల్ కలాం ఆజాద్ ఓరియంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ హాలులో ఆవిష్కరించారు. హాలు జనంతో కిటకిటలాడింది. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివ రావు అధ్యక్షత వహించారు. ఇందిరాగాంధి ఫాసిజం ఇంకా చావలేదని అత్యావసర పరిస్థితిలో తాను చేసిన అత్యాచారాలను ఆమె సమర్థించుకొంటూ, వాటిని ప్రజల చేత ఆమోదింపచెయ్యడానికి ఆమె చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు మోస పోరాదని ఫెర్నాండెస్ హెచ్చరించారు. పోలీసుల వేటను తప్పించుకుని తాను వైళ్ళకొలది ఎలా పరిగెత్తిందీ వివరించారు. స్నేహలతాదేవి గుణగణాలను కీర్తిస్తూ ఈ కావ్యం పీడిత ప్రజలకు ఆశా జ్యోతి కాగలదు అని ఆశించారు. ఈ కన్నీటి కావ్యాన్ని రచించిన శ్రీమతి అనసూయాదేవి పట్టాభి సోదరి. అధికార భాషా కమిషన్ అధ్యక్షురాలు. శ్యామ పర్ణి అనే కావ్యం ఇదివరకు రచించి సహృదయుల మన్ననలు పొందారు. ఇప్పుడు తమ వదినె మరదలుకు తమ కన్నీటినే కావ్యంగా మలిచి సమర్పించారు. సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు, చిత్రకారుడు శ్రీ బాపు దీనికి చిత్రాలు వేశారు. ఆవిష్కరణోత్సవం ఆంధ్ర సారస్వత పరిషత్తు యాజమాన్యంలో జరిగింది. శ్రీ కె. కె. రంగనాథాచార్యులు ధన్యవాదాలు సమర్పించారు.

ఎన్నికల జ్వరం :

ఎన్నికల జ్వరం క్రమంగా తీవ్రమవుతున్నది. మూడు ప్రధాన పక్షాలు — జనతా, కాంగ్రెస్ ఇందిరాకాంగ్రెస్‌లనాయకులు మూలస్థానాల నుంచి తరలి వోటర్ల ఎద్దకు· వినయవినమిత మస్తకులై వస్తున్నారు. సరే. పరస్పరం విమర్శ— ఎదిరి పక్షం అధికారానికి వస్తే ప్రజాస్వామ్యానికి ముప్పని ఒక పక్షమంటే, దేశస్వాతంత్ర్యానికే ముప్పని మరొక పక్షం, మేము మీకు మేచిమేకలోలు కప్పుతామని కొందరం, రత్నఖచిత కిరీటమే తలపై పెడుతామని మరొకరు ఇలా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని 21 జిల్లాలలో 2,83,56,992 మంది వోటర్లున్నారు. దీంతో స్త్రీలు పురుషులకన్నా 2,75,524 మంది హెచ్చు. జంటనగరాలలో వోటర్లు 17,36,336 మంది ఏ పార్టీకీ పెద్ద మెజారిటీ రాదని అంటున్నారు. అయినా పార్టీల బలాబలాలను బట్టి జనతా పార్టీ పెద్ద వర్గంగా రావచ్చునని ఇతర పార్టీల సహకారంతో ప్రభుత్వాన్ని స్థాపించవచ్చునని రాజకీయ పండితుల అంచనా.

ఉపశ్రుతి :

ఇప్పుడు ఏ పార్టీ సాలో, తమరు అనడిగాను. స్నేహాభిరామం ఆవిష్కరణోత్సవంలో ఒక ఎం. ఎల్. ఎ. మిత్రుణ్ని. ఏముంది, పొద్దు పొడిచే వేళ కాంగ్రెస్, పైటాళ ఇందిరా కాంగ్రెస్ పొద్దు గూకే వేళకు జనతా అన్నారు. ఆ సంభాషణ వింటున్న శ్రీ హష్మతలిఖాన్ (రిటైరయిన ఐ. ఏ. ఎస్. ఆఫీసరు.)



రెసిడెన్షియల్‌స్కూలులో చదివేందుకు కేంద్ర ప్రభుత్వం మెరిట్ స్కాలర్‌షిప్పు లభించిన బందరుకు చెందిన రావినూతుల వెంకటరవి సుధీర్ (11) దేశం మొత్తం మీద 449 మందిలో కృష్ణాజిల్లాలో యిప్పటికి ఒకే ఒంగా విద్యార్థికి లభించింది.

20వ శతాబ్దపు అమోఘ టానిక్

TRADE MARK AYURVEDIC

Regd. No. 218726
Manufacturing licence A.U.S. 59/75



జీవన్‌టోన్

సోల్ డిస్ట్రిబ్యూటర్ :
ఎం. లక్ష్మి ట్రేడ్ ఏజన్సీస్,
116, పులిపాటివారి వీధి,
విజయవాడ—1

అలసట, రక్తహీనస్థితి, నిరుత్సాహం, నిద్రలేమి, బరువుతగ్గుట, ఆకలి లేకపోవుట, కృశించుచున్నట్లని పించుట, నివారించుటకు ఆదర్శ టానిక్ ఈ టానిక్ పిన్నలకు, పెద్దలకు, వయస్సు మీరినవారికి, స్త్రీలకు, పురుషులకు చాల ఉపయోగకరమైనది. 3, లేక 4 కిలో గ్రాముల జీవన్‌టోన్ మాత్రమే మీకు తగినంత బరువును, ఆరోగ్యాన్ని ఉత్సాహాన్ని ఇవ్వగలదు. ఎదిగే పిల్లలకు ఇది అతి శ్రేష్ఠమైనది.

దీనిలో జంతుసంబంధమైన క్రొవ్వు కలిపిందని, అందు చేతనే ఇంత త్వరితముగా బరువు, ఆకారము ఎక్కువ అవటాన్కి తోడ్పడు తుందని కొందరికి అనుమానం కలగవచ్చు. అట్టివారికి ఈ టానిక్‌లో కాయగూరల క్రొవ్వు, అరుదైన మూలికలు తప్ప వేరేమి చేరియుండలేదని హామీ ఇస్తున్నాం. కావలసినంత బరువు వచ్చిన తర్వాత జీవన్‌టోన్ వాడకం మాని వేయవచ్చు.

కంపెనీ. సంత చెరువు దగ్గర & జగన్నాథపురం. 2. కమర్షియల్స్ - సూర్యనివాస్, సూర్యారావుపేట. పాలకొండ : సూర్యాడ్రగ్ హౌస్. • ఇచ్ఛాపురం : జనతా మెడికల్ స్టోర్స్, మెయినురోడ్డు • రాజమండ్రి : ఈశ్వరదాసు & కం. జైహింద్ బిల్డింగ్ వద్ద. తెనాలి : గుడివాడ హనుమంతరావు&సన్స్, మెయినురోడ్డు. • గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, ఛాంబర్ ఆఫ్ కామర్సు బిల్డింగువద్ద, • రేపల్లె : రామకృష్ణా మెడికల్ & జనరల్స్ • విజయవాడ : 1. సూర్య మెడికల్ స్టోర్స్, పార్కురోడ్డు. 2. ధనలక్ష్మి మెడికల్ స్టోర్స్, సత్యనారాయణపురం. లక్ష్మి మెడికల్ స్టోర్స్, వీసెంటురోడ్డు. • మచిలీపట్నం : ఉమామహేశ్వరి ఆయుర్వేద ఏజన్సీస్, ఆజాద్‌రోడ్డు • నెల్లూరు : కె. యస్. రావు&సన్స్, ట్రంకురోడ్డు. • మదనపల్లి : హయగ్రీవషాపు 6/77 నెహ్రూవీధి. • గుంతకల్లు : గోపాల్ మెడికల్ హాల్ మెయిన్‌రోడ్డు. • జంగారెడ్డిగూడెం: బోడా వెంకట్రావు మెయినురోడ్డు. • పార్వతీపురం : పద్మిని మెడికల్ స్టోర్స్, మెయిన్‌రోడ్డు • సికింద్రాబాదు : శారదాస్టోర్సు 8106, రాష్ట్రపతిరోడ్డు, సూర్యామెడికల్‌హాలు జామ్మా మసీదుదగ్గర డి. జె. పరేఖ్ & కం, సుభాష్‌రోడ్డు. జ్యోతి మెడికల్ హాల్, మహాత్మాగాంధీరోడ్డు. • హైదరాబాదు : ఆయుర్వాం మెడికల్‌హాల్ కోఠి. బస్టాండు వద్ద, జయరాం మెడికల్ హాల్, సుల్తానుబజారు. వసంత మెడికల్ స్టోర్సు, బ్యాంకురోడ్డు కోఠి. • సంపత్ & కంపెనీ, పంజాగుట్ట. మహేశ్ మెడికల్‌హాలు సుల్తానుబజారు. విష్ణు మెడికలు హాలు, గుల్జార్ హౌస్. • అనంతపురం : అనంతపురం ఆయుర్వేదిక్ మెడికల్సు, మోలివీధి. • విశాఖపట్నం : డా॥ జె. ఎ. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షను. • గుంటూరు : శ్రీసత్యనారాయణ ఏజన్సీస్. • హైదరాబాదు : సాయిరాం మెడికలు హాలు, కోఠి. • వరంగల్లు : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు.

జీవన్‌టోన్ ఈ దిగువ కేంద్రములలో
మా స్టాకిస్టుల వద్ద దొరుకును

• శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ & సన్స్, పాలచెట్టువీధి. • టెక్కలి : టి.యస్.ఎస్. మూర్తి, మెయిన్ రోడ్డు. • కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి, మెయినురోడ్డు • విజయనగరం : బత్తుల లింగప్రసాదరావు, మెయినురోడ్డు • విశాఖపట్నం : సీలం & కో, ఎ.వి.ఎన్. కాలేజిరోడ్డు. • అనకాపల్లి : కుసుమంచి అప్పలరాజు, మెయినురోడ్డు, • కాకినాడ : 1. లక్ష్మినారాయణ

450 గ్రాములు రు. 15-50
(పన్నులు అదనం)

సెల్ఫో ఆయిలు-పౌడరు (పురుషులకు మాత్రమే)
రెండూచేరి రూ. 24 -

స్కిన్‌లీమ్సు. మొటిమలనుమాన్పి మీ ముఖానికి అధిక కాంతిని, అందాన్ని ఇస్తుంది.
రెండు ఔన్సులు- రూ .15/-

లెడాసిన్ : స్త్రీల రోగములకు దివ్యౌషధము.
నెలసరి మాత్రలు- రూ. 20/- (పన్నులు అదనం.)

తయారు చేయువారు
జీవన్‌టోన్ ప్రొడక్ట్సు
పోస్టుబాక్సు నెం. 880. 17/1 కేంబ్రిడ్జి రోడ్డు.
అల్సూరు – బెంగుళూరు – 560008
లైసెన్సు నెం. ఎ. వి. ఎస్. 59/75 రిజిష్టర్డు నెం. 218726

సినిమా



ఆర్.డి. రమేష్ చందర్

సుకుమార్ ఆరోజు న్యూస్ పేపర్ చూస్తున్నాడు. ఆదివారం, సెలవు రోజు. ఆనంద్ నగర్ కాలనీలో రూమ్ తీసుకుని ఒంటరిగా వుంటున్నాడు. రేడియో సిలోన్ నుండి సన్నగా హిందీపాట వినవస్తోంది. అంతలోనే సుకుమార్ వుండే ఇంటిలోనే ప్రక్కపోర్షన్‌లో అద్దెకుంటున్న సుబ్బారావ్ గారబ్బాయి మోహన్ వచ్చాడు.

"మాస్టారు! కాస్త పేపరిస్తారూ, సినిమా లేవున్నాయో చూసి చ్చేస్తాను" అంటూ చక్కా పట్టుకు పోయాడు.

"హాతోస్మి!— ఏం చొరవ పిల్లాడికి" అనుకున్నాడు.

పేపర్ కూడా లేకపోయేసరికి, రేడియోలో పాట వినిపించనట్టు అనిపించి కాస్త వాల్యూమ్ పెంచాడు. సుబ్బారావ్ గారు ఏజీస్ ఆఫీసులో యు. డి. సి. గా పని జేస్తున్నారు. యాభై పడిలో వున్నారు. ఆయనకు సంతానం రెండు ప్లస్‌లు, రెండు మైనస్‌లు.

"డామిట్! ఈ కాలంలో కూడా ప్లస్, మైనస్‌లు ఏవిటీ? అంతా ఒకటే!" అని వాదించే అభ్యుదయ రచయితులున్నారు.

'కట్నం' బ్రతికున్నంత కాలమూ— ఈ ప్లస్, మైనస్ నామాంతరాలూ చల్లగా వుంటాయి. నిజానికి కట్నం చిరంజీవి! ఆ మధ్య దేశంలోని యువత కట్నాలు తీసుకోమని శపథాలు, సంతకాలు చేసేసారు. ఈ శపథాలు, సంతకాలు ఎన్నికల ముందు నాయకుల వాగ్దానాల వంటివి.

ప్రక్కింటి వాటాలో వాగ్వివాదం జరగడం వినిపించి రేడియో గొంతు పిసికాడు సుకుమార్. అది చచ్చి వూరుకుంది.

"బుద్ధి లేకపోతే సరి— ఆ చెత్త సినిమా కెళ్తావా? హవ్వ, ఎంత ధైర్యంరా! ఇంట్లో చెప్పే అలాంటి సినిమాలకి వెళ్లేంత మొనగాడి వయ్యావన్నమాట. నేనైతే ఛస్తే అలాంటివాటికి పోను!" సుబ్బారావ్‌గారి పెద్దమ్మాయి స్క్రుమంటోంది.

"అవును— ఏం దొంగతనం చేస్తున్నానా? నేను చేసేది నిర్భయంగాచెప్తాను" మోహన్ కంఠంలో నిజాయితీ, నిశ్చలత ధ్వనించింది సుకుమార్‌కి.

"వయస్సు వచ్చినవాళ్లం. నేనూ, మీ నాన్నే అలాంటి చిత్రాలకి వెళ్లం. నీకున్న తెగింపు నా బిడ్డల్లో ఎవరికీ లేదు నాయనా!" తల్లి అనసూయమ్మ మాటలు.

పెద్ద కొడుకు సూర్యం అరుస్తున్నాడు.

"ఇదంతా నాన్నగారి గారాబమే అలాంటి బూతు సినిమా కెళ్తానంటుంటే, కట్టేసి తన్నక యింకా మాటలంటున్నారా? మొన్నే సినిమా రిలీజైంది. ఇవాళే తయారౌతున్నాడు, నా ఫ్రెండొకడు చెప్పాడు. ఆ సినిమా అంతా సెక్సీ సీన్లూ, బూతు పాటలూ. మాటలూనట!" రాళ్ల వర్షం కురిసి వెలిసినట్టయింది.

రెండో కూతురు తన వంతు అందుకుంది.

"ఎనిమిదో క్లాసు చదవడమే పెద్ద ఘనకార్యం చేసేశా డనుకుంటున్నాడు. క్లాసులో ఫస్టు వస్తాడని నాన్నేమీ అనరు. ఛీఛీ! అలాంటి సినిమా పోస్టర్లు కేసైనా చూడను నేను!"

మోహన్ మౌనంగా వున్నట్టున్నాడు. అతని మాటలేవీ వినపడలేదు.

అంతలోనే న్యూస్ పేపర్ని పట్టుకొచ్చి యిచ్చేస్తూ—

"థాంక్స్ మాష్టారూ! వస్తామరి!" అని వెళ్లబోతున్న మోహన్ని పిలిచాడు సుకుమార్.

"అది సరేగాని, మీ అన్నయ్య..అలా..."

"ఆఁ ఆయనలా అనడం మామూలే మాస్టారు!" అంటూ తన మాటలైనా వినిపించుకోకుండా వెళ్లిపోయాడు.

సుకుమార్‌కి ఆశ్చర్యంగా వుంది — మోహన్ అన్నయ్య సూర్యం అంత పచ్చిగా అబద్ధం ఆడడం! తాను ఆ సినిమా చూడనట్టూ, ఎవరో స్నేహితుడు కథ చెప్తే విన్నాట్టూను. భలే తమాషాగా వుంది. సుకుమార్ తన కళ్లారా చూశాడు. మొన్న శుక్రవారం నాడే చిత్రం రిలీజైంది. ఆ సినిమా థియేటర్ ఎదురుగానే తాను పని జేస్తున్న ఆఫీసు. ఇంటర్వెల్‌లో సూర్యం హాలు నుండి బయటికి రావడం సిగరెట్టు త్రాగడం అంతా గమనిస్తూనే వున్నాడు! కాలేజీ ఎగ్గొట్టి సినిమా చూడటమేమిటబ్బా' అని వింత పడ్డాడు. సాయంత్రం ఇంటికొచ్చాక సూర్యంతో ఆ విషయం కదుపుదామనుకున్నాడు. కాని మళ్లీ తన కెందుకని వూరుకున్నాడు.

ఇంత చర్చకు కారణభూతమైన ఆ సినిమాను చూశాడు మోహన్. ఆ రోజే సుకుమార్ కూడా అదే సినిమాకి వెళ్లాడు ఆట పూర్తయ్యాక ఇద్దరూ కలిసే

సి ని మా

వచ్చారు ఇంటికి. చిత్రం పరమ బూతుగా వుంది. సకుటుంబంగా వెళ్తే సిగ్గుతో చచ్చిపోవాలి. అందుకేనేమో ఇలాంటి చిత్రాలకు కలిసి వెళ్ళరు. ఒంటరిగా చూసి రసాస్వాదన చేసి వస్తారు.

మర్నాడు మ్యాట్నీ షోకి "ఛస్తే అలాంటి సిన్మా చూడనన్న" సుబ్బారావ్ గారి పెద్దమ్మాయి ఆ సినిమాకే వచ్చింది. రావడం ఒంటరిగా రాలేదు. ఎవరో బోయ్ ఫ్రెండ్‌తో సహా వచ్చింది. సుకుమార్ ఇది చూసి విస్తుబోయాడు.

ఇంకో సాయంత్రం.

"నేనూ, మంగాయమ్మగారు ప్రొద్దుట వెళిన ఆ పౌరాణిక చిత్రం ఎన్నిసార్లు చూసినా తనివితీరదురా!" అని అనసూయమ్మగారు చెపుతుండడం విన్న సుకుమార్‌కి అసహ్యం వేసింది– ఆవిడ మాటలు. వాళ్ళిద్దరూ ఆ సిన్మాహాల్లో దూరడం తాను సాక్షిత్తూ గమనించాడు.

కథ సాగదీయడం యిక వృథాయే అవుతుంది.

పోస్టర్సకేస్నైనా చూపులు పోనివ్వనన్న రెండో కూతురూ ఆ సినిమా చూసింది. ఏ కామెంట్ చెయ్యని సుబ్బారావ్‌గారూ ఆఖరిరోజున చూసారు. కాకపోతే ఎవరికీ తెలియదు– ఒకళ్ళు చూసింది మరొకరికి కాని సుకుమార్‌కి తెలుసు అసలు పరిస్థితి.

ఆ వారం పదిరోజులూ అందరికీ చెప్పి సినిమాకి వెళ్ళిన మోహన్ని ఇంట్లో వాళ్ళందరూ తిట్టిపోస్తూంటే, అసలు రహస్యమెరిగిన సుకుమార్ అతనిపై జాలిపడ్డం తప్ప ఏమీ చెయ్యలేకపోయాడు.

Statement about ownership and other particulars about newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

FORM IV (See Rule 8)

1. Place of Publication: VIJAYAWADA
2. Periodicity of its Publication: WEEKLY
3. Printer's Name: Sri S. Nageswara Rao
   Whether citizen of India: Yes
   Address: 16, Luz Avenue, Mylapore, Madras–600 004.
4. Publisher's Name: Sri S. Nageswara Rao
   Whether citizen of India: Yes
   Address: 16, Luz Avenue, Mylapore, Madras–600 004.
5. Editor's Name: Sri S. Radhakrishna
   Whether citizen of India: Yes
   Address: 8–2–322, Banjara Hills, Hyderabad–500 034.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share holders – holding more than one percent of the total capital:
   1. Name: S. Radhakrishna,
      Address: 8–2–322, Banjara Hills, Hyderabad–500 034
   2. Name: S. Kamakshmma
      Address: 16, Luz Avenue, Mylapore, Madras–600 004
   3. Name: S. Nageswara Rao
      Address: 16, Luz Avenue, Mylapore, Madras-600 004
   4. Name: S. Rajeswari
      Address: 8–2–322, Banjara Hills, Hyderabad–500 034
   5. Name: S. Seshamma
      Address: 16, Luz Avenue, Mylapore, Madras–600 004
   6. Name: S. Sreeramamurty,
      Address: 14/15, Luz Church Road, Mylapore, Madras–600 004
   7. Name: Dr. P. S. N. Murthi,
      Address P. O. Yellamanchili, Vizag District.
   8. Name: S. Ramayamma,
      Address: 16, Luz Aveune, Mylapore, Madras–600 004
   9. Name: P. Satyanarayana,
      Address: C/o Allied Sales,
      183/184, Rashtrapathi Road, Secunderabad.
   10. Name: D. Subba Rao
       Address: 8–2–322, Banjara Hills, Hyderabad-500 034

I, S. Nageswara Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

1–3–1978.

S. NAGESWARA RAO,
Signature of Publisher.

అపూర్వమైన వ్రాతప్రతి


ప్రాచీన తజిక్ నగరం ఉరా – ట్యూబే పురావస్తు భాండాగారంలో సోవియట్ పండితులు 13 వ శతాబ్ధికి సంబంధించిన అపూర్వ వ్రాతప్రతిని కనుగొన్నారు. ఇది మధ్యయుగాలకు చెందిన ప్రముఖ ప్రాచ్య శాస్త్రవేత్త ఉబైదుల్లా అష్ – షారియా రాసినది. ఖగోళ రంగాన్ని నిర్దుష్టంగా నిశ్చయించడం అన్నది యీ గ్రంథం పేరు.

నక్షత్ర మండల పటాన్ని కూర్చడానికీ, సౌరగ్రహ వ్యవస్థలో భూమిస్థానాన్ని నిర్ధారించడానికి యీ శాస్త్రవేత్త యీ గ్రంథంలో తొలి ప్రయత్నం చేశారు. ప్రముఖ ప్రాచ్య భావుకుడూ, ఖగోళ శాస్త్రవేత్త అయిన సమర్కండ్ పాలకుడు ఉలూగ్ బేగ్ కృషికి పూర్వమే ప్రాచ్యంలో ఖగోళ శాస్త్రాభివృద్ధిని గురించి యీ గ్రంథం కూలంకషంగా వర్ణిస్తుంది. ఈ గ్రంథం అంచులలో వ్రాసివున్న నోట్సును బట్టి యీ గ్రంథం 1447లో ఉలూగ్ బేగ్ గ్రంథాలయంలో వుంచబడిందనీ, యీ గ్రంథంలోని జటిలమైన ఖగోళ పట్టికలను చక్కదిద్ది, కాపీ చేసిన తొలివ్యక్తి ఆయనేనని తెలుస్తూ వుంది. (సో.వా.సం.)

కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం.

హరికి భోజనం చేసే తీరిక లేదు...
కాంప్లాన్ అతనికి తక్షణమైన ఆహారం.
తొందరగా వెళ్లాల్సిన వారందరికీ
ఆదర్శవంతమైనది—అధికారులైనా,
ప్రయాణీకులైనా, ఆఫీసుకు వెళ్లేవారైనా.

రవి భోజనం సరిగా చెయ్యడు...
కాంప్లాన్‌లో ఉండే 23 అతిముఖ్యమైన
ఆహారాలు ఇచ్చే 'సంపూర్ణ' పోషణ
అతనికి ఏ ఇతర ఆరోగ్య పానీయం ఇవ్వలేదు.
అతని పోషణలో లోపం ఎలాంటిదైనా
కాంప్లాన్‌తో అతను ఆరోగ్యంగా ఉంటాడు.



అమ్మకి సుస్తీగా ఉంది
భోజనం చెయ్యడం లేదు...
కాంప్లాన్‌తో ఆమె త్వరగా
కోలుకొంటుంది. 'సంపూర్ణ'
పోషణకు డాక్టర్లు దీనినే ఎక్కువగా
సిఫార్సు చేస్తున్నారు

అలసటవల్ల నేను భోజన
చెయ్యలేక పోతున్నాను...
ప్రతిరోజూ ఒక కప్పు కాంప్లాన్ నన్ను
ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంచడమేకాక
పైకి కనబడని ఆహార లోపాలనుంచి కాపాడుతుంది.

ఒక్క కాంప్లాన్® మాత్రమే బలానికి, శక్తికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగిఉంది.

ఒక్క కాంప్లాన్‌లోనే, ప్రతి రోజూ మీ శరీరానికి కావలసిన ప్రొటీనులు, విటమినులు, ఖనిజ లవణాలు, కార్బొహైడ్రేట్‌లు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

కమ్మని చాకలెట్,
ఏలకికాయ-కుంకుమ
పువ్వు రుచులలో
కూడా లభిస్తుంది!





ప్రొటీన్	నికోటినమైడ్
కార్బొహైడ్రేట్	కోలిన్
కేల్షియమ్	కాల్షియమ్ పాంటోథెనేట్
లిపిడ్స్	పైరిడాక్సిన్ (బి6)
ఫాస్ఫరస్	విటమిన్ బి12
సోడియమ్ క్లోరైడ్ (ఎన్.ఎ.ఎల్. రూపంలో)	ఫోలిక్ యాసిడ్
	విటమిన్ సి
పొటాషియమ్	విటమిన్ డి
ఐరన్	విటమిన్ ఇ
అయొడిన్	విటమిన్ కె
విటమిన్ ఎ	విటమిన్లతోపాటు ట్రేస్
విటమిన్ బి1	ఎలిమెంట్స్ (ఆరోగ్యకరమైన
రిబోఫ్లావిన్	జీవ ప్రక్రియల కోసం)

పాలు కలపనవసరం లేదు.

కాంప్లాన్®

(ప్రపంచ వ్యాప్తంగా విశ్వసనీయమైనది.)

గ్లాక్సో

CASGC-27-234 TEL

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor S. Radhakrishna

అవీ...ఇవీ...అన్నీ


శ్రీ కలువ కొలను సదానంద అభినందన సంచిక

శ్రీ పాలేటి కృష్ణ సంపాదకత్వంలో సదానంద సన్మాన సంఘంవారు వెలువరించిన అభినందన సంచిక మా కార్యాలయం చేరింది. రచయితగా, కవిగా చిత్రకారునిగా శ్రీ సదానంద బహుముఖ ప్రజ్ఞని ప్రశంసిస్తూ పలువురు ప్రముఖులు వ్రాసిన రచనలతో బాటు శ్రీ సదానంద రచించిన కొన్ని కథలు, కవితలు, చిత్రాలని కూడా ఈ పుస్తకంలో పొందుపరచారు. 56 పేజీల ఈ పుస్తకం వెల తెలియదు. కావలసినవారు సదానంద సన్మాన సంఘం, పాకాల, చిత్తూరు జిల్లా అన్న చిరునామాకు వ్రాయగాలి.

రణ భేరి

కవితా పద్య సంకలనం. రచన : శ్రీ ఎ. బి. వసంతరాయ్. 32 పేజీలు, వెల : 2 రూపాయలు. ప్రచురణ : వసంత్ పబ్లిషింగ్‌హౌస్, చర్చిరోడ్, మిర్యాలగూడ—508 207. ●







"ముగ్గురూ ముగ్గురే"లో
జయమాలిని